జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | సోమవారం 31 ఆగస్టు 2026 | సంపుటి: 19 | సంచిక: 177 | పేజీలు: 12 | వెల: రూ.3 | RNI No : TELTEL/2008/24799

పరాభవ నామ సంవత్సరం , శ్రావణ మాసము , తిథి: తృతీయ - 08:53:17 వరకు నక్షత్రంరేవతి - 27:24:42 వరకు కరణంవిష్టి - 08:53:17 వరకు, బవ - 20:21:24 వరకు పక్షంకృష్ణ యోగంగణ్డ - 25:50:48 వరకు

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## హర్మూజ్ జలసంధి మా పూర్తి నియంత్రణలోనే

వాణిజ్య నౌకల రాకపోకలకు మార్గాన్ని సురక్షితం చేశాం

గణాంకాలను వెల్లడించిన అమెరికా వైట్‌హౌస్ సభ్యులు

కీలకమైన హర్మూజ్ జలసంధి తమ పూర్తి నియంత్రణలోకి వచ్చిందని, అంతర్జాతీయ వాణిజ్య మిగతా 2లో..

## ఢిల్లీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి

47.7 లక్షల మంది పేర్ల తొలగింపు

భారీగా తగ్గనున్న ఓటర్ల సంఖ్య

దేశ రాజధాని ఢిల్లీలో ఓటర్ల జాబితా నుంచి ఏకంగా 47.7 లక్షల మంది పేర్లను తొలగించనున్నారు. కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' ప్రక్రియలో భాగంగా అధికారులు అందించిన మిగతా 2లో..



## 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డు

- ప్రధాని నరేంద్ర మోదీకి అత్యున్నత పౌర పురస్కారం
- రెండు రోజుల ప్రధాని మోదీ ఉజ్బెకిస్థాన్ పర్యటన
- తాష్కెంట్‌లో యోగా కార్యక్రమంలో పాల్గొన్న మోదీ
- మిర్జియోయేవ్‌తో ద్వైపాక్షిక సంబంధాలపై చర్చలు
- ఎస్‌సీవో సదస్సులో పాల్గొననున్న ప్రధాని మోదీ
- భారత్- ఉజ్బెకిస్థాన్ కుదిరిన ట్రేడ్ డీల్
- యురేనియం సరఫరాపై కీలక్ ఒప్పందం
- యూపీఐ చెల్లింపులకు ఒప్పందాలు
- 5 బిలియన్ డాలర్ల వాణిజ్యమే లక్ష్యం!

జ్బెకిస్థాన్ అధ్యక్షుడు ప్రధానంప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన ఖాతాలో మరో అరుదైన అంతర్జాతీయ గౌరవాన్ని చేర్చుకున్నారు. మధ్య ఆసియా దేశమైన ఉజ్బెకిస్థాన్ తమ దేశ అత్యున్నత పురస్కారమైన 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' ఆర్డర్‌తో ఆయన్ను సత్కరించింది. ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్ ఈ పురస్కారాన్ని మోదీకి ప్రదానం చేశారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ చేసిన విశేష కృషికి గుర్తింపుగా మిగతా 12లో..

# నేపాల్‌కు మరో ముప్పు!?

## ఆకస్మికంగా పెరిగిన నది ప్రవాహం

- ఆకస్మిక వరద హెచ్చరికలు జారీ
- వరదలపై అప్రమత్తమైన అధికారులు
- భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరిక!
- మరో సంక్షోభంపై నేపాల్ ఆందోళన
- ఇప్పటికే అతలాకుతలమైన నేపాల్
- 788కి పెరిగిన మృతుల సంఖ్య
- మొత్తం 2,500 మందికి పైగా గల్లంతు
- కొనసాగుతున్న సహాయక చర్యలు





ఇటీవలే హిమానీనదం విస్ఫోటనం కారణంగా తీవ్ర సంక్షోభంలో చిక్కుకున్న నేపాల్‌ను మరో ముప్పు భయపెడుతోంది. భోటే కోశి నదిలో నీటి ప్రవాహం ఆకస్మికంగా పెరగడంతో జాతీయ విపత్తు అవాయ తగ్గింపు, నిర్వహణ అథారిటీ (ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ) తీవ్ర వరద హెచ్చరికలు జారీ చేసింది. నదీ పరివాహక ప్రాంతాల్లోని ప్రజలు, స్థానిక అధికారులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించింది. టిబెట్ సరిహద్దు సమీపంలో హిమాలయాల్లో హిమానీనదం కూలిపోవడంతో అనేక గ్రామాలు ధ్వంసమై, భారీ వరదలు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పెను విషాదం నుంచి కోలుకోకముందే ఇప్పుడు భోటే కోశి నది నుంచి మరో ప్రమాదం పొంచి ఉంది. "భోటే కోశి నదిలో వరద ప్రవాహం పెరిగిన శబ్దాలు వినిపించినట్టు రసువా జిల్లా పరిపాలన కార్యాలయానికి సమాచారం అందింది" అని ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ ద్వారా వెల్లడించింది. ఈ సమాచారం మేరకు రసువా, నువాకోట్, ధాదింగ్ జిల్లాల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మిగతా 2లో..



## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష

2.65 లక్షల మందికి పైగా హాజరైన అభ్యర్థులు

జైపూర్‌లో విద్యుత్ అంతరాయంతో నిలిపివేత

సెప్టెంబర్ 5న జైపూర్‌లో తిరిగి పరీక్ష నిర్వహణ

దేశవ్యాప్తంగా మెడికల్ పీజీ కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే నీట్-పీజీ 2026 పరీక్ష ఆదివారం ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 2.65 లక్షల మందికి పైగా అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. అయితే, జైపూర్‌లోని ఒక పరీక్షా కేంద్రంలో సాంకేతిక సమస్య తలెత్తడంతో అక్కడి అభ్యర్థులకు మళ్లీ పరీక్ష నిర్వహించనున్నట్లు నేషనల్ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ ప్రకటించింది. దేశంలోని 36 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 339 నగరాల్లో ఏర్పాటు చేసిన 1,111 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షను నిర్వహించారు. మొత్తం 2.73 లక్షల మంది దరఖాస్తు చేసుకోగా, వీరిలో 2,65,980 మంది పరీక్షకు హాజరయ్యారని అధికారిక లెక్కలు మిగతా 2లో..

## 183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్

వ్యాపారి ఖాతా హ్యాక్ చేసి దుండగుల దందా

హైదరాబాద్‌లో భారీ మోసం వెలుగులోకి..


సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు



హైదరాబాద్‌లో భారీ సైబర్ మోసం ఒకటి వెలుగులోకి వచ్చింది. ఓ వ్యాపార సంస్థకు చెందిన జీఎస్టీ ఖాతాను హ్యాక్ చేసిన సైబర్ నేరగాళ్లు, ఏకంగా రూ.183.61 కోట్ల విలువైన నకిలీ ఇన్వాయిస్‌లు సృష్టించి ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనపై బాధితుల ఫిర్యాదుతో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కేసు నమోదు చేసి దర్యాప్తు ముమ్మరం చేసింది. మిగతా 2లో..

## మహారాష్ట్ర అంగీకారమే ప్రభుత్వ లక్ష్యం

- తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీకి సిద్ధంగా ఉన్నాం
- గ్రావిటీ ద్వారా 80 టీఎంసీల నీరు తరలింపు
- స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- సెప్టెంబర్ 1న ఇరు రాష్ట్రాల మధ్య చర్చలు



ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు పునరుద్ధరణ దిశగా తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. ప్రాణహిత నదిపై తుమ్మిడిహట్టి వద్ద నిర్దేశిత ఎత్తుతో బ్యారేజీ నిర్మాణానికి సంబంధించి మహారాష్ట్ర ప్రభుత్వ అంగీకారం పొందడమే తమ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుపై సెప్టెంబర్ 1న కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్రాష్ట్ర చర్చల నేపథ్యంలో, ఆయన సచివాలయంలో ఉన్నత స్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. తుమ్మిడిహట్టి వద్ద 152 మీటర్ల ఎత్తులో బ్యారేజీని నిర్మిస్తే, ఎలాంటి భారీ లిఫ్టుల మిగతా 2లో..

## వ్యక్తిగతంగా నోటీసులు అందించాలి

ఎన్నికల రాష్ట్ర సీఈవో సుదర్శన్ రెడ్డి

'సర్' నోటీసుల జారీపై సీఈవో సమీక్ష

జిల్లాల కలెక్టర్లకు పలు కీలక సూచనలు

రాష్ట్రంలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా నోటీసుల జారీని అత్యంత నిక్కచ్చిగా, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) సి. సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్ల జాబితా సవరణపై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. బూత్ స్థాయి మిగతా 2లో..



## తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

- అధునాతన సదుపాయాల కల్పన
- ఏకకాలంలో ఆధునికీకరణ పనులు
- ఆధునికీకరణతో మెరుగైన సేవలు
- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెల్లడి
- వికారాబాద్ స్టేషన్ పనులు పరిశీలన

రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణ పనులను చేపట్టారు. ఈ అభివృద్ధి పనులను చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో కలిసి కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేలా నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత మిగతా 12లో..



## మూసారాంబాగ్ వద్ద హైలెవల్ బ్రిడ్జి

నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్

హైదరాబాద్ వాహనదారులకు గుడ్‌న్యూస్. ట్రాఫిక్ కష్టాలు, రాకపోకల ఇబ్బందులు తొలిగిపోనున్నాయి. ఇప్పటికే నగరంలో చాలా ఏరియాల్లో అండర్‌పాసులు, ఫ్లైఓవర్లు, బ్రిడ్జిలు మిగతా 2లో..




## అర్జెంటీనా షూటౌట్

హాకీ ప్రపంచకప్ అర్జెంటీనా కైవసం..

ఫైనల్లో నెదర్లాండ్స్‌పై ఉత్కంఠ విజయం

ఉత్కంఠభరితంగా జరిగిన ఫైనల్ పోరు

3-1 తేడాతో ఆతిథ్య నెదర్లాండ్స్‌పై విన్

మహిళల హాకీ ప్రపంచకప్‌ను అర్జెంటీనా కైవసం చేసుకుంది. నిన్న ఆమ్‌స్టెల్‌వీన్‌లో జరిగిన ఉత్కంఠభరిత ఫైనల్ పోరులో, షూటౌట్‌లో 3-1 తేడాతో ఆతిథ్య నెదర్లాండ్స్‌ను ఓడించి ఛాంపియన్‌గా అవతరించింది. నిర్ణీత సమయం ముగిసేసరికి ఇరు జట్లు 1-1తో సమంగా నిలవడంతో విజేతను నిర్ణయించేందుకు షూటౌట్ నిర్వహించాల్సి వచ్చింది. ఆట 30వ మిగతా 12లో..

# సంపాదకీయం

## ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం!

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యాయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు.యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణశైలి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరించ చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హోర్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

# నేపాల్‌కు మరో ముప్పు!?

మొదటిపేజీ తరువాయి..

కోరింది. నది చుట్టుపక్కల ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తదుపరి సమాచారం అందిన వెంటనే మరిన్ని వివరాలు అందిస్తామని తెలిపింది. కొద్దిసేపటికే ఎన్‌డీఆర్‌ఆర్‌ఎంఏ మరో పోస్ట్ చేసింది. భోటే కోశిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు నివేదికలు అందుతున్నాయని, అందువల్ల సహాయక చర్యల్లో పాల్గొంటున్న సిబ్బంది అత్యంత జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించింది. "రసువాలోని భోటే కోశి నదిలో వరద ప్రవాహం మరింత పెరిగినట్లు తెలుస్తోంది. కాబట్టి రసువా, నువాకోట్, ధాదింగ్, చిత్వాన్ సహా ప్రభావిత ప్రాంతాలలో సహాయ, పునరావాస కార్యక్రమాలలో నిమగ్నమైన సిబ్బంది, నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి" అని విజ్ఞప్తి చేసింది. ఈ ఆకస్మిక పరిణామంతో నేపాల్ అధికార యంత్రాంగం ఉలిక్కిపడింది. సహాయక బృందాలను అప్రమత్తం చేస్తూ, నష్టం జరగకుండా చర్యలు ముమ్మరం చేసింది.

కాగా నేపాల్ ఆకస్మిక వరదల ధాటికి మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. నేపాల్‌లో మృతుల సంఖ్య 788కు చేరిందని నేపాల్ పోలీసులు ఆదివారం తెలిపారు. తాజా గణాంకాల ప్రకారం, చిత్వాన్ జిల్లాలో అత్యధికంగా 264 మంది మరణించారు. ఆ తర్వాత నవల్పరాసి ఈస్ట్‌లో 194, నవల్పరాసి వెస్ట్‌లో 120, గూర్ఖాలో 58, నువాకోట్‌లో 52, ధాడింగ్‌లో 50, తునహున్‌లో 37, రుసువాలో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, నేపాల్ వరదల్లో ఇప్పటి వరకు 2502 మంది గల్లంతు అయ్యారని నేపాల్ పౌరులు ఉన్నారని పేర్కొంది. గుర్తుతెలియని మృతదేహాలను గుర్తించే ప్రక్రియ కోసం, వాటిని దేశవ్యాప్తంగా 21 ఆసుపత్రులలో భద్రపరిచినట్లు పేర్కొంది. గల్లంతైన వారిలో 933 మంది హైడ్రోపవర్ (జలవిద్యుత్) ప్రాజెక్టు కార్మికులు కాగా, 592 మంది విదేశీయులు, 127 మంది విదేశీ గ్రూపులతో కలిసి ప్రయాణిస్తున్న ప్రయాణిస్తున్న నేపాల్ పౌరులు ఉన్నారని వెల్లడించింది. అలాగే నేపాల్ పోలీస్, నేపాల్ ఆర్మీ, ఆర్మ్‌డ్ పోలీస్ ఫోర్స్, కస్టమ్స్ ఆఫీస్, ఇమ్మిగ్రేషన్ ఆఫీస్‌కు చెందిన సిబ్బంది కూడా గల్లంతైన వారి జాబితాలో ఉన్నారని పేర్కొంది. ప్రస్తుతం 239 మంది క్షతగాత్రులు ఆసుపత్రులలో చికిత్స పొందుతున్నారని లేదా డిశ్చార్జ్ అయ్యారని పేర్కొంది. వీరికి సేవలు అందించడానికి విపత్తు ప్రాంతంలో 6 ప్రత్యేక శస్త్రచికిత్స వైద్య బృందాలను మోహరించినట్లు తెలిపింది. మరోవైపు 20వేల మంది భద్రతా సిబ్బంది భూమార్గం ద్వారా ఇప్పటివరకు మొత్తం 8,730 మందిని సురక్షిత ప్రాంతాలకు చేర్చారు. వైమానిక సిబ్బంది 363 హెలికాప్టర్ ట్రిప్పుల ద్వారా 236 మంది విదేశీయులతో సహా 3,081 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. వరదల్లో చిక్కుకున్న ఒక హైడ్రోపవర్ టన్నెల్ నుంచి 279 మందిని రక్షించారు. మరోవైపు శిథిలాల కింద ఉన్నవారిని రక్షించేందుకు భారత్, చైనా స్పెషల్ రెస్క్యూ బృందాలు ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. కాగా, గుర్తుపట్టలేనంతగా ఛిద్రమైన మృతదేహాలకు డీఎన్ఏ పరీక్షలు, సామూహిక అంత్యక్రియలతో నేపాల్‌లో హృదయవిదారక పరిస్థితులు నెలకొన్నాయి. బాధిత ప్రాంతాల కోసం నేపాల్ ప్రభుత్వం అత్యవసర నగదు సహాయాన్ని విడుదల చేసింది. ఇందులో భాగంగా రసువా, నువాకోట్ జిల్లాలకు చెరో 10 మిలియన్ల నేపాలీ రూపాయలు, ధాడింగ్‌కు రూ.5 మిలియన్లు, 15 స్థానిక ప్రభుత్వాలకు కలిపి రూ.67.5 మిలియన్ల చొప్పున కేటాయించింది. ఆగస్టు 26న నేపాల్-చైనా సరిహద్దుల్లో విరుచుకుపడిన ఆకస్మిక వరద పెను విషాదాన్ని మిగిల్చింది. మరోవైపు టిబెట్‌లోని క్యిరాంగ్ కౌంటీలో 16 మంది మరణించగా 546మంది జాడ గల్లంతైంది. లాంగ్‌టాంగ్ నేషనల్ పార్క్‌లోని హిమానీనదం విరిగి లోయలో పడడం వల్ల 5.2 తీవ్రతతో సంభవించే భూకంపానికి సమానమైన శక్తి ఉత్పన్నమైందని అమెరికా జియోలాజికల్ సర్వే తెలిపింది. ఇదే ఆకస్మిక వరదలకు కారణమైందని పేర్కొంది. దాదాపు 100 కిలోమీటర్ల మేర రాళ్లు, బురదతో కూడిన వరద ముంచెత్తిందని పేర్కొంది. ఆకస్మిక వరదల ధాటికి రసువాలోని అప్పర్ త్రిశూలీ హైడ్రోపవర్ ప్రాజెక్ట్ టన్నెల్ బురదతో నిండిపోవడంతో, 100 మందికి పైగా కార్మికులు చిక్కుకున్నట్లు అధికారులు భావిస్తున్నారు. టన్నెల్ రెస్క్యూ ఆపరేషన్, సర్వైవర్ డిటెక్షన్, డీఎన్ఏ పరీక్షల కోసం నేపాల్ చేసిన విజ్ఞప్తి మేరకు భారత్ ప్రత్యేక నిపుణుల బృందాన్ని పంపించింది. అంతేకాదు ఆహారం, మందులు, దుప్పట్లు, రహదారుల పునరుద్ధరణకు ప్రీ-ఫ్యాబ్రికేటెడ్ బ్రిడ్జిలను అందజేసింది. వాతావరణం కాస్త అనుకూలించడంతో నేపాల్ సైన్యం, భారత రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలను ముమ్మరం చేశాయి. చైనా కూడా నిపుణులను రెస్క్యూ ఆపరేషన్‌కు పంపింది. శిథిలాల కింద లభ్యమవుతున్న మృతదేహాలు గుర్తుపట్టలేనంతగా పాడవడంతో, అంటువ్యాధులు ప్రబలకుండా అధికారులు డీఎన్ఏ నమూనాలు సేకరించి, ఆరుబయట సామూహికంగా ఖననం చేస్తున్నారు. కాగా టిబెట్‌లో వరద కారణంగా ఏర్పడిన బారియర్ సరస్సు ముప్పు తగ్గినట్లు చైనా నిపుణులు చెప్పడం పెద్ద ఉపశమనం కలిగించింది. ఆ సరస్సులోని నీటిమట్టం క్రమంగా తగ్గుతోందని స్పష్టమైనప్పటికీ, ఆ నీరు పూర్తిగా దిగువకు చేరేవరకు ప్రమాదం పొంచే ఉంటుందని అధికారులు హెచ్చరిస్తున్నారు. దేశాన్ని మళ్లీ గాడిలో పెట్టేందుకు దాదాపు 5 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో సుమారు రూ.40 వేల కోట్లు అవసరమవుతాయని నేపాల్ ప్రభుత్వం అంచనా వేసింది.



## హార్మూజ్ జలసంధి మా పూర్తి నియంత్రణలోనే

మొదటిపేజీ తరువాయి..

నౌకల రాకపోకలకు మార్గాన్ని సురక్షితం చేశామని అమెరికా ప్రకటించింది. ఇరాన్ నుంచి చమురు ఎగుమతులను సంపూర్ణంగా నిలువరించినట్లు శ్వేతసౌధం ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. గతంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన వ్యాఖ్యలను ధ్రువీకరిస్తూ ఈ వివరాలను వెల్లడించింది. అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) నివేదికను ఉటంకిస్తూ వైట్‌హౌస్ ఈ గణాంకాలను వెల్లడించింది. అంతర్జాతీయ నౌకాయాన మార్గాల్లో ఇరాన్ ఏర్పాటు చేసిన మైన్‌లను తొలగించి, ఇప్పటివరకు సుమారు 1,500 వాణిజ్య నౌకలకు పటిష్ఠమైన రక్షణ కల్పించినట్లు పేర్కొంది. ఈ నౌకల ద్వారా దాదాపు 75 కోట్ల బ్యారెళ్ల ముడి చమురు ప్రపంచ మార్కెట్లకు సురక్షితంగా చేరిందని వివరించింది. జూలైలో దిగ్బంధనం పునఃప్రారంభమైనప్పటి నుంచి ఇరాన్ నుంచి ఎలాంటి చమురు ఎగుమతులు జరగలేదని, నిబంధనలు ఉల్లంఘించేందుకు ప్రయత్నించిన 75 నౌకలను వెనక్కి పంపినట్లు స్పష్టం చేసింది. "హార్మూజ్ జలసంధిని ప్రస్తుతం యునైటెడ్ స్టేట్స్ నేవీ మాత్రమే నియంత్రిస్తోంది. మా దిగ్బంధనం ఉక్కు గోడలాంటిది. 100 శాతం జలసంధి మా ఆధీనంలో ఉంది" అని ట్రంప్ గతంలో చేసిన వ్యాఖ్యలను వైట్‌హౌస్ ఈ సందర్భంగా గుర్తుచేసింది. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్'లో భాగంగా ఇరాన్ ఆదాయ మార్గాలను దెబ్బతీయడానికే ఈ దిగ్బంధనాన్ని కొనసాగిస్తున్నట్లు పేర్కొంది. పర్షియన్ గల్ఫ్‌ను అరేబియా సముద్రంతో కలిపే హార్మూజ్ జలసంధి వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైంది. భారత్‌తో సహా అనేక దేశాల ఇంధన భద్రతకు ఈ మార్గం ఎంతో ప్రధానం. అంతర్జాతీయ సమాజానికి ఇరాన్ నుంచి ముప్పు తొలగిపోయే వరకు ఒత్తిడి కొనసాగుతుందని అమెరికా స్పష్టం చేసింది. అయితే, ఈ పరిణామాలపై ఇరాన్ నుంచి తక్షణమే ఎలాంటి స్పందన రాలేదు.

## ఢిల్లీలో ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పూర్తి

మొదటిపేజీ తరువాయి..

ఎన్యూమరేషన్ పత్రాలను వీరు తిరిగి ఇవ్వలేదు. దీంతో వీరి పేర్లను ముసాయిదా జాబితా నుంచి తొలగిస్తున్నట్లు ఢిల్లీ ఎన్నికల ప్రధాన అధికారి (సీఈవో) వెల్లడించారు. ఈ నెల 17న ప్రారంభమైన మొదటి దశ రివిజన్‌లో భాగంగా.. అధికారులు 1.45 కోట్ల మంది ఓటర్ల ఇళ్లకు వెళ్లి ఫారాలు అందించారు. వీరిలో 67.18 శాతం మంది, అంటే సుమారు 97.5 లక్షల మంది మాత్రమే ఫారాలను తిరిగి అందజేశారు. మిగిలిన 47.7 లక్షల మందిని వలస వెళ్లినవారు, మరణించినవారు లేదా డూప్లికేట్ ఓటర్లుగా పరిగణిస్తున్నారు. ఈ మేరకు 97.5 లక్షల మందితో కూడిన ముసాయిదా ఓటర్ల జాబితాను సోమవారం ప్రచురించనున్నట్లు సీఈవో తెలిపారు. ముసాయిదా జాబితాలో పేర్లు లేనివారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు. సోమవారం నుంచే అభ్యంతరాలు, క్లెయిములను స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 30 వరకు దీనికి గడువు ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తయ్యాక, నవంబర్ 4న తుది ఓటర్ల జాబితాను విడుదల చేస్తారు. జాబితాలో పేరు గల్లంతైన వారు సంబంధిత సిబ్బందిని సంప్రదించి తమ ఓటును పునరుద్ధరించుకోవచ్చు. ఈ సవరణ ప్రక్రియలో కొన్ని నియోజకవర్గాల్లో ఓటర్ల సంఖ్య భారీగా తగ్గనుంది. ముఖ్యంగా మైనారిటీలు ఎక్కువగా ఉండే ఓఖ్లా, చాందినీ చౌక్, బల్లిమారన్, ముస్తఫాబాద్ వంటి ప్రాంతాల్లో ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. మరోవైపు, రోహిణి నియోజకవర్గంలో అత్యధికంగా 83.43% ఫారాలు డిజిటలైజ్ కాగా, తుగ్లకాబాద్‌లో అత్యల్పంగా 52.15% నమోదైంది.

## దేశవ్యాప్తంగా ముగిసిన నీట్ పీజీ-2026 పరీక్ష

మొదటిపేజీ తరువాయి..

చెబుతున్నాయి. పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత భద్రత నడుమ, సజావుగా సాగిందని ఎన్‌బీఈఎంఎస్ ఒక ప్రకటనలో సంతృప్తి వ్యక్తం చేసింది. పరీక్షల నిర్వహణ దేశవ్యాప్తంగా సజావుగా సాగినప్పటికీ, జైపూర్‌లోని ఒక కేంద్రంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కారణంగా సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో అక్కడ పరీక్ష రాస్తున్న 2,445 మంది అభ్యర్థులు ఇబ్బందులు పడ్డారు. ఈ ప్రభావిత విద్యార్థుల కోసం సెప్టెంబర్ 5వ తేదీ మధ్యాహ్నం తిరిగి పరీక్ష నిర్వహించనున్నట్లు ఎన్‌బీఈఎంఎస్ స్పష్టం చేసింది. అభ్యర్థులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నామని, విద్యార్థులందరికీ సమాన అవకాశం కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని బోర్డు తెలిపింది. వారికి పరీక్షా కేంద్రం వివరాలు త్వరలోనే తెలియజేస్తామని హామీ ఇచ్చింది. పరీక్షల నిర్వహణను పకడ్బందీగా చేపట్టేందుకు ఎన్‌బీఈఎంఎస్ భారీ ఏర్పాట్లు చేసింది. దేశవ్యాప్తంగా 16 ప్రాంతీయ కమాండ్ సెంటర్లు ఏర్పాటు చేశారు. పరీక్షల తీరును పర్యవేక్షించేందుకు 2,527 మంది ఫ్యాకల్టీ సభ్యులను ఇండిపెండెంట్ అబ్జర్వర్లుగా నియమించారు. అదనంగా, 700 మందికి పైగా డీన్లు, డైరెక్టర్లు, సీనియర్ ప్రొఫెసర్లతో ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను రంగంలోకి దించారు. అన్ని పరీక్షా కేంద్రాలను లైవ్ సీసీటీవీ నిఘాలో ఉంచారు. వీటిని ఢిల్లీ ద్వారకలోని ఎన్‌బీఈఎంఎస్ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ సెంటర్ నుంచి నిరంతరం పర్యవేక్షించారు. ఈ రియల్-టైమ్ నిఘా కోసం ఎన్‌బీఈఎంఎస్, టీసీఎస్‌కు చెందిన 190 మంది సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందం పనిచేసింది. పరీక్షల నిర్వహణ విజయవంతం కావడం వెనుక భాగస్వాములైన వైద్య సంస్థలు, ఫ్యాకల్టీ, భద్రతా ఏజెన్సీలు, టెక్నాలజీ బృందాల సమన్వయం ఉందని ఎన్‌బీఈఎంఎస్ పేర్కొంది. అభ్యర్థులు చూపిన సహనానికి, విశ్వాసానికి ధన్యవాదాలు తెలుపుతూ, పరీక్షల నిర్వహణలో పాలుపంచుకున్న ప్రతి ఒక్కరి కృషిని అభినందించింది.

## మూసారాంబాగ్ వద్ద హైలెవల్ బ్రిడ్జి

మొదటిపేజీ తరువాయి..

అందుబాటులోకి రాగా.. మరో కీలకమైన బ్రిడ్జి అందుబాటులోకి రానుంది. మూసారాంబాగ్ వద్ద మూసీ నదిపై నిర్మించిన హైలెవల్ బ్రిడ్జిని ప్రారంభించేందుకు జీహెచ్ఎంసీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. రేపు (సోమవారం) సీఎం రేవంత్ రెడ్డి ఈ బ్రిడ్జిని ప్రారంభించనున్నారు. అనంతరం ఇక్కడే 5 వేల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. రూ.52 కోట్ల అంచనా వ్యయంతో అంబర్‌పేట, మూసారాంబాగ్ ప్రాంతాలను అనుసంధానం చేస్తూ ఈ బ్రిడ్జిని నిర్మించారు. 400 మీటర్ల పొడవు, 14.5 మీటర్ల వెడల్పుతో నిర్మాణం పూర్తి చేశారు. వాహనదారులతోపాటు పాదచారుల సౌకర్యార్థం 3.5 మీటర్ల వెడల్పుతో ఫుట్‌పాత్ ఏర్పాటు చేశారు. మూసీ వరదల సమయంలో రాకపోకలకు అంతరాయం కలగకుండా ఈ బ్రిడ్జి నిర్మాణం చేపట్టారు. ముఖ్యంగా వర్షాకాలంలో మూసీ నది ఉధృతంగా



ప్రవహించినప్పుడు ఈ మార్గంలో రాకపోకలకు చాలా ఇబ్బందులు ఎదురయ్యేవి. బ్రిడ్జి అందుబాటులోకి వస్తుండడంతో 365 రోజులూ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని వాతావరణ పరిస్థితుల్లోనూ అంబర్‌పేట--మూసారాంబాగ్ మధ్య రాకపోకలు కొనసాగించే అవకాశం వాహనదారులకు ఉంటుంది. జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మూసారంబాగ్ బ్రిడ్జిని శనివారం పరిశీలించారు. బ్రిడ్జి అప్రోచ్‌లు, భద్రతా చర్యలు, లైటింగ్, పాదచారుల సౌకర్యాలపై అధికారులను ఆరా తీశారు. భారీ వర్షాలు, వరదలు వచ్చినా ప్రతీసారి ఇక్కడ ఈ ఏరియాలో ఇబ్బందులు ఏర్పడేవి. ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జలాశయాల గేట్లు ఎత్తిన సమయంలో మూసీకి వరద పెరిగి పాత బ్రిడ్జి పూర్తిగా మునిగిపోయేది. ఆ సమయంలో కొత్త బ్రిడ్జి ప్రస్తావన వచ్చేది. ఆ తర్వాత నిర్మాణం విషయాన్ని ఎవరూ పట్టించుకోలేదు. 2023 జూలైలో జంట జలాశయాల గేట్లు ఎత్తిన సమయంలో మూసారాంబాగ్ బ్రిడ్జి పూర్తిగా బంద్ చేశారు. మరోసారి ఇబ్బందులు రాకుండా కొత్త బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని, అందుకు సంబంధించిన పనులను 10 రోజుల్లో ప్రారంభిస్తామని అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది.

## మహారాష్ట్ర అంగీకారమే ప్రభుత్వ లక్ష్యం

మొదటిపేజీ తరువాయి..

అవసరం లేకుండానే సుమారు 80 టీఎంసీల ప్రాణహిత జలాలను గ్రావిటీ ద్వారా సహజ సిద్ధంగా సుందిళ్ల బ్యారేజీకి తరలించవచ్చని మంత్రి వివరించారు. ఈ సమావేశంలో అధికారులు ప్రాజెక్టుకు సంబంధించిన సాంకేతిక, చట్టపరమైన అంశాలపై సమగ్రంగా చర్చించారు. బ్యారేజీ నిర్మాణం వల్ల చేకూరే ప్రయోజనాలు, మహారాష్ట్రలో ముంపు ప్రభావం, గ్రావిటీ ద్వారా నీటి తరలింపునకు ఉన్న సాధ్యాసాధ్యాలపై విస్తృతంగా సమీక్షించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నిరంతరం జరిపిన సంప్రదింపుల ఫలితంగానే, కేంద్రం చొరవతో ఇరు రాష్ట్రాల మధ్య అధికారిక చర్చలు ప్రారంభం కావడం ఒక సానుకూల పరిణామమని మంత్రి పేర్కొన్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## 183 కోట్ల భారీ జీఎస్టీ స్కామ్

మొదటిపేజీ తరువాయి..

ఈ మోసం వెనుక వ్యవస్థీకృత ముఠా హస్తం ఉండవచ్చని అధికారులు అనుమానిస్తున్నారు. నల్లగొండ జిల్లా చిట్యాలకు చెందిన నిఖిల్ రెడ్డి, అనంతరెడ్డి అనే సోదరులు హయత్‌నగర్‌లో 'యుక్తా ప్లైవుడ్ అండ్ హార్డ్‌వేర్' పేరుతో వ్యాపారం చేస్తున్నారు. ఆగస్టు 3న ఆ సంస్థ అకౌంటెంట్, జీఎస్టీ పోర్టల్‌లో లాగిన్ అయ్యేందుకు ప్రయత్నించగా సాధ్యపడలేదు. లాగిన్ వివరాలు (క్రెడెన్షియల్స్) తప్పుగా ఉన్నాయని సందేశం వచ్చింది. అనుమానంతో పరిశీలించగా, జులై 23వ తేదీనే గుర్తుతెలియని వ్యక్తులు తమ కంపెనీ జీఎస్టీ ఖాతాకు లింక్ అయిన మొబైల్ నంబర్, ఈ-మెయిల్ ఐడీని మార్చేసినట్లు గుర్తించారు. వెంటనే ఈ విషయాన్ని యజమానులకు తెలియజేశారు. చార్టర్డ్ అకౌంటెంట్ సలహా మేరకు వారు జీఎస్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. అధికారులు జోక్యం చేసుకుని ఖాతాలోకి లాగిన్ అయిన తర్వాత అసలు మోసం బయటపడింది. ఖాతాను హ్యాక్ చేసిన దుండగులు, దాని ద్వారా రూ.183.61 కోట్ల విలువైన 730 నకిలీ ఇన్వాయిస్‌లు, ఈ-వే బిల్లులు సృష్టించినట్లు తేలింది. ధన్‌శ్రీ ఎంటర్‌ప్రైజెస్, ట్రస్ట్ ట్రేడర్స్, హిందుస్థాన్ ట్రేడర్స్ వంటి పలు సంస్థల పేర్లతో ఈ నకిలీ బిల్లులను తయారు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. అక్రమంగా ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ (ఐటీసీ) పొంది, ప్రభుత్వ ఖజానాకు నష్టం కలిగించడమే ఈ మోసం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశమని తెలుస్తోంది. ఈ కేసులో నేరగాళ్లు అనుసరించిన విధానం అధికారులను సైతం ఆశ్చర్యపరిచింది. సాధారణంగా జరిగే మోసాల్లా నకిలీ జీఎస్టీ నంబర్‌ను సృష్టించకుండా, ఇప్పటికే వ్యాపారం చేస్తున్న అసలైన సంస్థ ఖాతానే లక్ష్యంగా చేసుకున్నారు. ఖాతాను పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకుని, దాని ద్వారా భారీగా నకిలీ లావాదేవీలు జరిపారు. ఈ మొత్తం వ్యవహారం వెనుక ఎవరున్నారు? ఈ ఫేక్ బిల్లుల ద్వారా ఎంత మొత్తం క్లెయిమ్ చేశారు? వాస్తవంగా ప్రభుత్వానికి ఎంత నష్టం వాటిల్లింది? అనే కోణాల్లో సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ కేసులో ఓ వ్యవస్థీకృత సైబర్ ముఠా ప్రమేయం ఉన్నట్లు బలంగా అనుమానిస్తున్నారు.




## వ్యక్తిగతంగా నోటీసులు అందించాలి

మొదటిపేజీ తరువాయి..

అధికారులు (బీఎల్‌ఓలు) ఓటర్లకు వ్యక్తిగతంగా నోటీసులు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. విచారణ జరిగే ప్రదేశం, తేదీ, సమయానికి సంబంధించిన వివరాలను కనీసం రెండు రోజుల ముందే ఓటరుకు తెలియజేయాలని నిర్దేశించారు. నోటీసు అందిన ఏడు రోజుల్లోగా వివరణ సమర్పించాలనే నిబంధనను పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. నోటీసుల జారీ, విచారణ, వివరణల నమోదు ప్రక్రియను ఆయన ఈ సందర్భంగా సమీక్షించారు. అలాగే, మ్యాపింగ్ కానీ లేదా ఇతర సాంకేతిక లోపాలు ఉన్న కేసుల జాబితాను రాజకీయ పార్టీలకు అందజేయాలని సీఈవో సూచించారు. నోటీసులకు స్పందనగా సమర్పించాల్సిన పత్రాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. అభ్యంతరాలు, ఫిర్యాదుల స్థితిగతులపై ప్రతి వారం రాజకీయ పార్టీలకు నివేదికలు అందించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో అదనపు సీఈవో వాసం వెంకటేశ్వర్ రెడ్డి, డిప్యూటీ సీఈవో జి.ఎస్. చారి తదితరులు పాల్గొన్నారు.



# నార్లపూర్‌లో పోలీసుల నిఘా.. ప్రజలతో ముఖాముఖి

- కమ్యూనిటీ కాంటాక్ట్‌లో గ్రామ సమస్యలపై ఆరా..
40 ద్విచక్ర వాహనాల తనిఖీ
- సైబర్ మోసాలు, గుడుంబా, మద్యం, రోడ్డు భద్రతపై అవగాహన





**ఆసిఫాబాద్ ఆర్సీ, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ ప్రాంతాల్లో నేరాల నియంత్రణతో పాటు ప్రజల్లో పోలీసులపై నమ్మకాన్ని మరింత పెంపొందించేందుకు పోలీసు శాఖ చేపడుతున్న కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ నార్లపూర్ గ్రామంలో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు వాంకిడి పోలీస్ స్టేషన్ సిబ్బంది గ్రామాన్ని సందర్శించి ప్రజలతో నేరుగా మాట్లాడారు. కేవలం నేరాలు జరిగిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తుగా ప్రజలతో మమేకమై సమస్యలను తెలుసుకోవడం, నేరాల నివారణకు ప్రజలను భాగస్వాములను చేయడం కమ్యూనిటీ పోలీసింగ్ ప్రధాన ఉద్దేశమని పోలీసులు వివరించారు. గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే పరిస్థితులు, అనుమానాస్పద వ్యక్తుల సంచారం, అక్రమ కార్యకలాపాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజల సమస్యలపై ఆరా :** గ్రామస్థులతో పోలీసులు ముఖాముఖిగా మాట్లాడి స్థానిక పరిస్థితులపై ఆరా తీశారు. గ్రామంలో ఏవైనా సమస్యలు ఉన్నా, అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. సమాచారం అందించే విషయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు గురికావాల్సిన అవసరం లేదని, నేరాల నియంత్రణలో ప్రజల సహకారం అత్యంత కీలకమని తెలిపారు. గ్రామంలో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని, చిన్న సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సంబంధిత పోలీసు అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు.

**ఒక్క ఫోన్ కాల్‌తో సైబర్ మోసాలకు చెక్ :** ప్రస్తుత కాలంలో సైబర్ నేరాలు కొత్త రూపాల్లో జరుగుతున్న నేపథ్యంలో గ్రామస్థులను పోలీసులు అప్రమత్తం చేశారు. గుర్తుతెలియని నంబర్ల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా ఫోన్ చేసి బ్యాంకు ఖాతా వివరాలు, ఏటీఎం సమాచారం, పిన్, పాస్‌వర్డ్ లేదా ఓటీపీ అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ వెల్లడించకూడదని స్పష్టం చేశారు. అత్యవసరమని చెప్పి ఒత్తిడి చేసినా తొందరపడి నిర్ణయం తీసుకోవద్దని, అనుమానం ఉంటే సంబంధిత బ్యాంకు లేదా పోలీసులను సంప్రదించాలని సూచించారు.

**యువతపై ప్రత్యేక దృష్టి :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పోలీసులు పిలుపునిచ్చారు. గుడుంబా, అక్రమ మద్యం తదితర అసాంఘిక కార్యకలాపాల వల్ల కుటుంబాలు, సమాజంపై ప్రతికూల ప్రభావం పడుతుందని వివరించారు. యువత తమ భవిష్యత్తుపై దృష్టి సారించి విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి వంటి సానుకూల అంశాల వైపు పయనించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదాలకు కారణమవుతుందని, మద్యం మత్తులో వాహనం నడపడం ద్వారా తమతో పాటు ఇతరుల భద్రతను కూడా ప్రమాదంలోకి నెట్టినట్లవుతుందని పోలీసులు హెచ్చరించారు.

**హెల్మెట్.. లైసెన్స్ తప్పనిసరి :** రోడ్డు భద్రతపై కూడా గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనం నడిపేటప్పుడు డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు వాహనానికి సంబంధించిన పత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించడం కేవలం జరిమానాల నుంచి తప్పించుకోవడానికి కాదని, ప్రమాదాల నివారణకు అవసరమని వివరించారు. వేగంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా రహదారిపై ఇతర వాహనదారులు, పాదచారుల భద్రతను కూడా దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు.

**40 వాహనాలకు తనిఖీ.. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు :** కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు. గ్రామంలో 40 ద్విచక్ర వాహనాలను తనిఖీ చేసి డ్రైవింగ్ లైసెన్స్, వాహన సంబంధిత పత్రాలు తదితర అంశాలను పరిశీలించారు. అవసరమైన పత్రాలు లేని వాహనదారులపై నిబంధనల ప్రకారం జరిమానాలు విధించారు. వాహన తనిఖీల ఉద్దేశం ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం కాదని, రోడ్డు భద్రతను పెంపొందించడం, నిబంధనలపై వాహనదారుల్లో అవగాహన కల్పించడమేనని పోలీసులు తెలిపారు.

**అనుమానాస్పద కదలికలపై వెంటనే సమాచారం :** గ్రామంలో అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, అక్రమ కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసినా ఆలస్యం చేయకుండా పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 112 ఎమర్జెన్సీ సేవలను వినియోగించుకోవచ్చని గ్రామస్థులకు వివరించారు. ప్రజలు ఇచ్చే సమాచారం ఆధారంగా అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు పోలీసులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలకు చేరువగా పోలీసింగ్ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం ద్వారా పోలీసులు గ్రామస్థులతో నేరుగా మమేకం కావడంతో పాటు, ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసింగ్ వ్యవస్థపై భరోసా కల్పించారు. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే నేరాలను మరింత సమర్థవంతంగా నియంత్రించగలమని పేర్కొన్నారు. నార్లపూర్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమం ద్వారా ఒకవైపు గ్రామస్థుల సమస్యలను తెలుసుకోవడంతో పాటు మరోవైపు సైబర్ నేరాలు, మాదక/చెడు వ్యసనాలు, అక్రమ కార్యకలాపాలు, రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీసులకు సహకరించాలని పోలీసులు కోరారు.

## ఆధ్యాత్మికతోనే క్రమశిక్షణ

పూలాజీ బాబా 102వ జయంతి పాల్గొన్న ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఆగస్టు 30(ప్రజా జ్యోతి) :** ఆధ్యాత్మికత భక్తి భావనలతోనే మానవాళిలో క్రమశిక్షణ కలుగుతుందని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ అన్నారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలం పట్నాపూర్ గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ పరమహంస సద్గురు పూలాజీ బాబా 102వ జన్మదిన మహోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. పూలాజీ బాబా సమాధిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, బాబా ఆశీస్సులు పొందారు. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాతో పాటు ఇతర రాష్ట్రాల భక్తులు కలిగిన ఆధ్యాత్మికవేత్త పులాజి బాబా అన్నారు. ఆశ్రమ అభివృద్ధికి ప్రత్యేక నిధులు మంజూరు చేయించేలా జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు తో తో చర్చించి, ఆశ్రమాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ అన్నారు ఈ కార్యక్రమంలో పులాజి బాబా భక్తులు శ్రేయోభిలాషులు పలువురు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితా ఎస్ఐఆర్ సవరణ ప్రోగ్రాం గడువు పెంచాలి



**ఖానాపూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** జాతీయ ఎలక్షన్ కమిషన్ నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రోగ్రాంలో భాగంగా నెలవారీగా పాములను నింపి ఓటు సవరణకు జాబితాలను రెడీ చేశారు అయితే తిరిగి తప్పులు ఇతరత్ర సవరణల కోసం ఈనెల 31 నేటికీ వాయిదా ముగియడంతో ఓటర్లు అయోమయంలో పడిపోతున్నారని మండల మైనార్టీ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ఇర్ఫాన్ అన్నారు నోటీసు ఇప్పటి వరకు ఓటర్లకు చేరకపోగా సవరణ ఎలా జరుగుతుందని ఒకవేళ ఓటు హక్కు కోల్పోతే బాధ్యులు ఎవరని దీనికోసం ఉన్నతాధికారులు సమీక్షించి నోటీసు జారీలతో పాటు ఓటర్ తప్పొప్పుల సవరణ తేదీని పెంచాలని కోరుతున్నారు మండలంలోని సంపాదిత బిఎల్ఏ బిఎల్వోలు హోటల్ కు నష్టం కలక్కుండా ఇంటింటా తిరిగి సవరించాల్సిన బాధ్యత ఉందని ఇర్ఫాన్ కోరుతున్నారు.

## 7 లక్షల 50 వేలతో పెంబి మండల నిరుపేదవాసికి వైద్య చికిత్స

ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే వెడమ బొజ్జు పటేల్



**ఖానాపూర్(పెంబి) ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ నియోజకవర్గంలోని పెంబి గిరిజన మండల పేద నివాసికి ఆరోగ్య చికిత్స నిమిత్తం 7 లక్షల 50 వేల ఎల్ఓసిని ఖానాపూర్ శాసనసభ్యులు వెడమ బొజ్జు పటేల్ ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో అందజేశారు మండలంలోని మందపల్లి గ్రామానికి చెందిన మర్రి ఆశన్న డివిడి సమస్యతో గత కొంతకాలంగా బాధపడుతూ అవసరమైన ఆపరేషన్ నిమిత్తం హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరారు.

అయితే ఆపరేషన్ వైద్య ఖర్చులు లక్షల్లో కావడం వల్ల పేదస్థితి కలిగిన ఆయన పరిస్థితి తెలుసుకొని పెంబి మండల పార్టీ అధ్యక్షులు గుడిసె రమేష్ ఎమ్మెల్యేను సంప్రదించగా వెంటనే ఎల్ఓసిని అందజేసినట్లు తెలిపారు.

దీనికి బాధిత కుటుంబం ఎమ్మెల్యేతో పాటు కాంగ్రెస్ పార్టీ మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల ఆరోపణలు అవాస్తవం

- కమిషనర్‌ను అధికారులను వేధిస్తుంది అధికార కాంగ్రెస్ కౌన్సిలర్లే
- మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక



**ఖానాపూర్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** ఖానాపూర్ పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో శనివారంజరిగిన మున్సిపాలిటీ సాధారణ సర్వసభ సమావేశ కార్యక్రమంలో కావాలని అధికార ప్రతిపక్ష కౌన్సిలర్లు మాట్లాడినటువంటి మాటలు పూర్తి అవాస్తవమని మున్సిపల్ చైర్ పర్సన్ అంకం మౌనిక మహేందర్ ఖండించారు సర్వసభ సమావేశం ఏజెండాలలో మున్సిపల్ కమిషనర్ బదిలి పెట్టడానికి ముఖ్య కారణం అధికార ప్రతిపక్ష కాంగ్రెస్ కౌన్సిలర్ లేనని అన్నారు కొన్ని రోజుల క్రితం మున్సిపల్ కమిషనర్ ఆయనే స్వయంగా మా కౌన్సిలర్లతో అధికార కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ల అరాచకాలు వేధింపుల వల్లనా మున్సిపాలిటీ కార్యాలయంలో సమస్యలు ఒత్తిళ్లకు గురవుతున్నానని తనను బదిలీ చేయించండని కోరడంతో ఏజెండాలో బదిలీ విషయం ప్రవేశపెట్టడం జరిగిందని చైర్మన్ బిజెపి కౌన్సిలర్లు స్పష్టం చేశారు శనివారం జరిగిన మున్సిపాలిటీ సర్వసభ సమావేశం చైర్మన్ కి చెప్పకుండానే మొదటగా వచ్చిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు కమిషనర్ను అధికార పార్టీ నాయకులతో ఒత్తిడి తెప్పించి భయభ్రాంతులకు గురిచేసి బలవంతంగా ఏజెండా రిజిస్టర్లలో సంతకాలు చేసి వాయిదా వేయించి తిరిగి దాన్నే మాపై రుద్దడం దురదృష్టకరమని,వాయిదా పడిందని చెప్పడం సరికాదని అన్నారు అనంతరం సమావేశానికి హాజరైన మున్సిపల్ చైర్మన్ కౌన్సిలర్లు అధికారులతో రిజిస్టర్ ఏజెండా కాపీలు తీసుకురావాలని అడగగా చైర్మన్ తో మీటింగ్ వాయిదా పడిందని అధికారులు చెప్పడంతో సమావేశం ప్రారంభం కాకుండానే ఎలా వాయిదా పడుతుందని మందలించాం తప్ప అధికారులను దూషించలేదని దీనికే మున్సిపాలిటీ అధికారులు సమాధానం చెప్పకుండా విధులకు ఆటంకాలు కల్పించారాని అందువల్లనే అధికారులను క్రమశిక్షణ సమయపాలన పాటించాలని ఉద్ఘాటించామని దీన్ని అనవసరగా ఆసరా చేసుకొని మున్సిపాలిటీ పరువు తీయడానికి అధికారులు దాన్ని వేరే విధంగా కావాలని అధికార పార్టీ కౌన్సిలర్లతో కలసి వాళ్ళు చెప్పి నట్లు మమ్మల్ని దూషించారంటూ కమిషనర్ కు వినతి పత్రం అందించారు కానీ వాళ్లు ఇష్ట రీతిలో మున్సిపాలిటీ కార్యాలయంలో వ్యవహరిస్తున్నారని ప్రజల కోసం పనిచేయాలని సర్వ సమావేశ కార్యక్రమంలో అడిగామని దానికి కూడా సమాధానం ఇవ్వకుండా వెళ్లిపోయారని వివరించారు మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన పూర్తి విషయ వాస్తవాలు ఇవి అని అన్నారు గతంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీ ఎమ్మెల్యే గెలిచినప్పటికీ ఖానాపూర్ అభివృద్ధి శూన్యమని దాన్ని దృష్టిలో ఉంచుకొని ఖానాపూర్ పట్టణ ప్రజల తీర్పుతో మొన్న జరిగినటువంటి మున్సిపాలిటీ ఎన్నికల్లో చైర్మన్ పదవి దక్కాలని నానా ప్రయత్నాలు చేసినా దక్కకపోవడంతో చైర్మన్ పదవి చేయి జారడంతో జీర్ణించుకోలేక ఖానాపూర్ పట్టణ అభివృద్ధికి ఆటంకాలు వేస్తూ ఖానాపూర్ పట్టణం వెనుక పడడంలో మొదటి పాత్ర పోషిస్తున్నది అధికార పార్టీకి చెందిన కౌన్సిలర్లే కారణమని ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ మౌనిక మహేందర్ అన్నారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ గుమ్ముల ఆనంద్ కుమార్ బొప్పారాపు సత్యవతి బండిపెల్లి సింధుజ ప్రకాష్ గౌడ్ బిజెపి నాయకులు ఆకుల శ్రీనివాస్ అంక మహేందర్ మధిర శ్రీనివాస్ కీర్తి మనోజ్ ఎనిగందుల నారాయణ ఎస్ భీమయ్య తదితరులు ప్రకటనలో ఆరోపించారు

## యువత చెడు వ్యసనాలు గంజాయి దారి మల్లకుండా తల్లిదండ్రులే బాధ్యత వహించాలి





- ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానం
- ప్రజలు సైబర్ నేరగాళ్లతో జాగ్రత్త వహించాలి
- పాత ఎల్లాపూర్ గ్రామంలో కార్డన్ అండ్ సెర్చ్
- 60 ద్విచక్ర వాహనాలు,8 ఆటోలు స్వాధీనం జరిమానాలు
- నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్ వెల్లడి

**ఖానాపూర్ ఆగస్టు 30(ప్రజా జ్యోతి) :** యువత చెడు వ్యసనాల వైపు గంజాయి బారిన పడకుండా చూసుకోవలసిన బాధ్యత తల్లిదండ్రులదె నని, సైబర్ ఆన్లైన్ నేరగాళ్లతో అప్రమత్తగా ఉండాలని డిఎస్పి శ్రీనివాస్ అన్నారు

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఆదేశాల మేరకు,నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆదివారం ఖానాపూర్ మండలం పాత ఎల్లాపూర్ గ్రామంలో ఉదయం 6 గంటలకు కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమం నిర్వహించడం ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ఖానాపూర్ కడం పెంబి,దస్తురాబాద్ ఎస్ ఐ లతో పాటు పలువురు పోలీస్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టి, అనుమతులు,పత్రాలు లేని 60 ద్విచక్ర వాహనాలు, 8 ఆటోలను స్వాధీనం చేసుకొని, నిబంధనల మేరకు జరిమానాలు విధించినట్లు డి.ఎస్.పి శ్రీనివాస్ తెలిపారు. అలాగె గ్రామంలోని ప్రజలకు ట్రాఫిక్ నియమాలు పట్ల, గంజాయి పట్ల యువత అప్రమత్తంగా ఉండాలని,మైనర్ డ్రైవింగ్ వల్ల కలిగే ప్రమాదాలు, చట్టపరమైన పరిణామాలు, సైబర్ నేరాల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు అవగాహన కల్పించారు. ముఖ్యంగా మైనర్లు వాహనాలు నడపకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని,సైబర్ నేరాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని అన్నారు

పాత వాహనాల కొనుగోలులో జాగ్రత్త పడాలి, సిఐ సత్యనారాయణ

పాత వాహనాలు ద్విచక్ర తో పాటు ఆటోలు ఇతర సెకండ్ హ్యాండ్ కొనేటప్పుడు జాగ్రత్త వహించాలని ఖానాపూర్ సత్యనారాయణ అన్నారు అవి దొంగలిచ్చ పడ్డ వాహనాలే కావచ్చు కనుక సక్రమమైన వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలు ఉంటేనే కొనుగోలు చేసుకోవాలన్నారు లేనట్లయితే దొంగలించిన వాహనం ఎక్కడో ఓచోట దొరకడంతో పాటు దానిపై పడ్డ వాహనాల బిల్లును సైతం వసూల్ కి తెలియకుండా కొనుగోలు చేసిన యజమాని బాధ్యత అవుతారని అన్నారు.

ప్రజల భద్రత, నేరాల నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఇటువంటి తనిఖీలు, అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని పోలీసులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నిర్మల్ డీఎస్పీ శ్రీనివాస్, ఖానాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కటకం సత్యనారాయణ, ఎస్ఐలు రాహుల్, సాయి కుమార్, హనుమాండ్లు, సర్పంచ్ ఏలేటి ప్రశాంత్ రెడ్డి ఉప సర్పంచ్,పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు కూలీ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**ఆసిఫాబాద్, ఆగస్టు 30 ప్రజా జ్యోతి :** సెప్టెంబర్ 8, 9 తేదీల్లో మంచిర్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) తెలంగాణ రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని ఏఐకేఎంఎస్ జిల్లా కన్వీనర్ రత్నం పోషన్న పిలుపునిచ్చారు. ఆదివారం కొమురంభీం జిల్లా కేంద్రంలోని జానకపూర్‌లో ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా రత్నం పోషన్న మాట్లాడుతూ..

దేశ వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని అన్నారు. పాలకులు అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలు, సరళీకరణ ఆర్థిక విధానాలే ఇందుకు ప్రధాన కారణమని ఆరోపించారు. ఢిల్లీ రైతాంగ ఉద్యమ సమయంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు.

సామ్రాజ్యవాద దేశాలతో చేసుకుంటున్న అసమాన ఒప్పందాల కారణంగా వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించడం లేదని అన్నారు. ముఖ్యంగా అమెరికాతో సహా పలు దేశాలతో చేసుకున్న ఒప్పందాలు రైతాంగానికి భారంగా మారే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఇటువంటి అసమాన ఒప్పందాలను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. బహుళజాతి కంపెనీల విత్తనాల కారణంగా రైతులు నష్టపోతున్నారని, నకిలీ విత్తనాల విక్రయాలను అరికట్టడంలో ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

అనుమతులు లేకుండా జరుగుతున్న విత్తనాల వ్యాపారాన్ని నియంత్రించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.

మంచిర్యాలలో జరిగే రాష్ట్ర మహాసభల్లో రైతులు, వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై విస్తృతంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. బలమైన రైతు కూలీ ఉద్యమాన్ని నిర్మించి ప్రభుత్వాల రైతు వ్యతిరేక విధానాలపై పోరాటాలు చేపడతామని పేర్కొన్నారు. జిల్లా నుంచి రైతులు అధిక సంఖ్యలో తరలివచ్చి మహాసభలను విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ మండల నాయకులు కానజీ వీరన్న, బాబా, అబ్దుల్లా, ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు బండారి తిరుపతి, పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జగజంపుల తిరుపతి, మండల అధ్యక్షుడు సమీర్, నాయకులు అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతపై గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు షీ-టీమ్ అవగాహన



**మంచిర్యాల, 30, ఆగస్టు (ప్రజాజ్యోతి) :** మంచిర్యాల లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు మహిళల భద్రత, రక్షణపై అవగాహన కల్పించేందుకు షీ-టీమ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించారు. వేధింపులు లేదా ప్రమాదకర పరిస్థితులు ఎదురైనప్పుడు భయపడకుండా సకాలంలో సహాయం పొందడం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థినులకు వివరించారు. మంచిర్యాల జిల్లా షీ-టీమ్ విభాగానికి చెందిన ఎం.సతీష్, ఎం.వనిత ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహిళలు, బాలికల భద్రత, రక్షణలో షీ-టీమ్‌లు పోషిస్తున్న కీలక పాత్రను వారు విద్యార్థినులకు వివరించారు. ఈ సందర్భంగా ఈవ్ టీజింగ్, స్టాకింగ్, సైబర్ వేధింపులు, మహిళలపై జరిగే వివిధ రకాల హింస, వేధింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఎలాంటి ఇబ్బందికర పరిస్థితులు ఎదురైనా భయపడకుండా సంబంధిత అధికారులను సంప్రదించి సకాలంలో సహాయం పొందాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై కూడా విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు కె. సరిత, కె. రవళి, ఎం. ప్రణయతో పాటు విద్యార్థినులు పాల్గొన్నారు. విద్యార్థినుల్లో మహిళల భద్రత, స్వీయ రక్షణపై అవగాహన పెంపొందించడంలో ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరంగా నిలిచింది.

## చదువుల వెలుగుకు సర్పంచ్ చేయూత!

- పేద విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా సొంత ఖర్చులతో ఉచిత ట్యూషన్
- జంబుల్ధారిలో ఆదర్శంగా నిలుస్తున్న యువ సర్పంచ్ కుమ్రం పవన్




**వాంకిడి ఆగస్టు 30 ప్రజా జ్యోతి :** వాంకిడి మండల కేంద్రంలోని జంబుల్దరి గ్రామపంచాయతీ సర్పంచ్ ప్రజాసేవలో కొమ్రం పవన్ గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు డ్రైనేజీలు మౌలిక వసతుల కల్పన మాత్రమే కాదని విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేయడమే అసలైన అభివృద్ధి అని నిరూపిస్తున్నారు జంబుల్ధారి గ్రామపంచాయతీ సర్పంచ్ కుమ్రం పవన్ గ్రామంలోని పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల చదువుకు అండగా నిలుస్తూ తన సొంత ఖర్చులతో ఉచిత ట్యూషన్ తరగతులను నిర్వహిస్తున్నారు

విద్యార్థులు ప్రైవేట్ ట్యూషన్ల కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సర్పంచ్ కుమ్రం పవన్ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు ప్రతిరోజూ విద్యార్థులకు పాఠ్యాంశాలను బోధిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తూ చదువులో మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం :** గ్రామంలోని ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందాలన్నదే తన లక్ష్యమని సర్పంచ్ పవన్ తెలిపారు విద్యార్థులు చదువులో ముందంజలో ఉండేందుకు అవసరమైన సహకారం అందిస్తామని చెప్పారు విద్యతోనే గ్రామీణ ప్రాంతాల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు సాధ్యమవుతుందని పేర్కొన్నారు

గ్రామ అభివృద్ధి అంటే కేవలం రోడ్లు డ్రైనేజీలు నిర్మించడం మాత్రమే కాదు మన గ్రామ పిల్లల భవిష్యత్తును నిర్మించడం విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగడమే నా లక్ష్యం అని సర్పంచ్ కుమ్రం పవన్ అన్నారు

**అభినందిస్తున్న గ్రామస్థులు :** సర్పంచ్ తన సొంత ఖర్చులతో ఉచితంగా ట్యూషన్ నిర్వహిస్తూ విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడటంపై తల్లిదండ్రులు గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## నేటి ప్రజావాణి కార్యక్రమం తాత్కాలికంగా రద్దు

గద్వాల ఆగస్టు 30(ప్రజా జ్యోతి ప్రతినిధి): జిల్లాలో సోమవారం నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కేంద్ర



బొగ్గు,గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సోమవారం జోగులాంబ గద్వాల జిల్లా పర్యటనలొ భగంగా జిల్లా అధికారులు మంత్రి పర్యటన ఏర్పాట్లతో పాటు ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్–2026) నోటీసుల జారీ ప్రక్రియకు సంబంధించిన విధుల్లో నిమగ్నమై ఉన్నందున సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.కావున ప్రజలు ముందస్తు సమాచారాన్ని గమనించి సోమవారం ప్రజావాణి కోసం జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని సూచించారు.ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ముందుగానే ఈ సమాచారాన్ని తెలియజేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

## 322 బూత్‌లపై బీజేపీ నిఘా!

### – డబుల్ ఓట్లు, తప్పుడు నమోదులపై నిఘా
### – ఎస్ఐఆర్ రెండో దశకు కార్యకర్తలు అప్రమత్తం: బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ

వనపర్తి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): ఎస్ఐఆర్ రెండో దశ ప్రక్రియపై బీజేపీ కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నారాయణ పిలుపునిచ్చారు. వనపర్తి జిల్లా బీజేపీ కార్యాలయంలో ఎస్ఐఆర్ జిల్లా కన్వీనర్ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి





శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ఎస్ఐఆర్ ప్రత్యేక కార్యశాలలో ఆయన మాట్లాడారు. వనపర్తి నియోజకవర్గంలోని 322 బూత్‌లలో ఓటర్ల జాబితాను కార్యకర్తలు క్షుణ్ణంగా పరిశీలించాలని నారాయణ సూచించారు. ఈఆర్ఓల నుంచి నోటీసులు అందుకున్న ఓటర్లు అవసరమైన ధ్రువపత్రాలను సమర్పించి, తమ పేర్లు తుది ఓటర్ల జాబితాలో ఉండేలా చూడాలని కోరారు. ఓటర్ల జాబితాలో డబుల్ ఓట్లు, తప్పుడు వివరాలతో నమోదైన ఎంట్రీలను గుర్తించాలని, అర్హత కలిగిన నూతన ఓటర్లను ఫారం–6 ద్వారా నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించడంతో పాటు, అనర్హులు లేదా తప్పుడు నమోదులను గుర్తించడంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు సబి రెడ్డి, వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కేతూరి బుడ్డన్న, కేంద్ర ప్రభుత్వ న్యాయవాది విజయభాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, ఉపాధ్యక్షులు శివారెడ్డి, బాబురావు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు గంధం ప్రవీణ్, బీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కొమ్ము శ్రీనివాస్, కౌన్సిలర్ విజయ్ సాగర్, చిత్తారి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి మణి వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలకు ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి హాజరైన జిఎంఆర్ భార్య కవిత

అడ్డాకుల అగస్ట్ 30( సాక్ష్యం ) దేవరకద్ర నియోజకవర్గం అడ్డాకుల మండల పరిధిలోని పొన్నకల్ గ్రామంలో ఆదివారం రోజు పోనకల్ గ్రామానికి చెందిన వరలక్ష్మి మన్నెంకొండ మరియు దుబ్బ పల్లి గ్రామానికి





చెందిన మహేశ్వరి సురేందర్ అనంతరం తిమ్మాయిపల్లి తండా గ్రామానికి చెందిన మేఘావత్ శాంత శాంతమ్మ దేవా గారి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమానికీ ముఖ్య అతిథులుగా దేవరకద్ర నియోజకవర్గ శాసనసభ్యులు ఐన జి మధుసూదన్ రెడ్డి గారి భార్య కవిత నూతన గృహప్రవేశానికి హాజరై రిబ్బన్ కటింగ్ నిర్వహించారు ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇంటిని మంజూరు చేసి సొంతింటి కల నెరవేర్చిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి గారికి వారి కుటుంబం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అనంతరం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు వారి కుటుంబం తరపున కొత్త బట్టలు పెట్టి నూతన వస్త్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తోట శ్రీహరి నాయకులు విజయ మోహన్ రెడ్డి ప్రశాంత్ రెడ్డి జిల్లా కాంగ్రెస్ మండల కాంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# పదేళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో బిఆర్ఎస్ మోసం

### నేడు 284 బూత్‌లలో ఇందిరమ్మ ఇళ్లు .. పదవులు శాశ్వతం కాదు..అభివృద్ధే శాశ్వతం
### మఖ్తల్ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి: మంత్రి వాకిటి శ్రీహరి

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి): మఖ్తల్ నియోజకవర్గంలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలంటే అందరి భాగస్వామ్యంతోనే సాధ్యమవుతుందని రాష్ట్ర పశుసంవర్ధక మత్స్య క్రీడల యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. ఆదివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని జౌలాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ సర్పంచ్ మహాదేవమ్మ బాలకిష్టయ్య,ఉప సర్పంచ్ చిన్న హన్మంతు,వార్డు నెంబర్లు మహేశ్వరి, కావాలి లలిత,సంజమ్మ,పద్మమ్మ,కావాలి పద్మమ్మ,ఎలాప్ప,రామకృష్ణ తోపాటు గుడిగండ్ల గ్రామ బీజేపీ పార్టీ అధ్యక్షులు రాజు మంత్రి వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి మాట్లాడుతూ రాజకీయాలకు తావులేకుండా ప్రజా సంక్షేమం, గ్రామాల అభివృద్ధ్యే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు.







మనలో మనం గొడవపడితే గ్రామాల అభివృద్ధి కుంటుపడుతుందని, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. నేడు ప్రతి గ్రామానికి సంక్షేమ ఫలాలు అందుతున్నాయి అంటే నికర్స్ అయిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలే కారణమన్నారు. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి బూత్‌లో, ప్రతి గ్రామంలో కనిపిస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేదలకు ఆశ చూపించారే తప్ప, ఒక్క పేదవాడికి కూడా ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. ప్రస్తుతం ప్రజల్లో అవగాహన పెరిగిందని, తమ గ్రామాలను తామే అభివృద్ధి చేసుకోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో వస్తోందని అన్నారు. మఖ్తల్ నియోజకవర్గంలోని 284 బూత్‌లలో ప్రతి బూత్‌కు 10 నుంచి 12 ఇందిరమ్మ ఇళ్లు ఎలాంటి అవినీతికి తావులేకుండా మంజూరు చేస్తున్నామని మంత్రి తెలిపారు. సుమారు 276 కోట్లతో 5,500 ఇందిరమ్మ ఇళ్లు మక్తల్ నియోజకవర్గానికి రావడం శుభపరిణామమన్నారు. అలాగే నియోజకవర్గంలో 68 వేల రేషన్ కార్డులు మంజూరు చేసి, ప్రతి పేద కుటుంబానికి నెలకు 6 కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. మఖ్తల్ నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని మంత్రి శ్రీహరి కోరారు. పదవులు ఎవరికీ శాశ్వతం కాదని.. తాము చేసిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సేవలు మాత్రమే శాశ్వతంగా నిలిచిపోతాయని అన్నారు. నమ్మకంతో తనను గెలిపించిన మక్తల్ నియోజక వర్గ ప్రజలకు న్యాయం చేసే బాధ్యత తనపై ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధి, సంక్షేమ ఫలాలు ప్రతి పేదవాడికి చేరేలా పనిచేస్తామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, నారాయణపేట జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు రాజేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ డ్రోన్‌తో పంటలకు మందుల పిచికారీ చేస్తూ ఉపాధి పొందుతున్న యువకుడు

### తల్లి బంగారాన్ని కుదువ పెట్టి రూ.4 లక్షలతో వ్యవసాయ డ్రోన్ కొనుగోలు

నారాయణపేట, ఆగస్టు 30 (సాక్ష్యం ప్రతినిధి): ఆధునిక వ్యవసాయ సాంకేతికతను స్వయం ఉపాధి మార్గంగా మలుచుకుని కొల్లంపల్లి గ్రామానికి చెందిన గామిలి రాజు (24) యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. డిగ్రీ పూర్తి చేసిన రాజు, డ్రోన్ నిర్వహణపై మూడు రోజుల ప్రత్యేక శిక్షణ పొందిన అనంతరం వ్యవసాయ డ్రోన్‌తో పంటలకు పురుగు మందులు పిచికారీ చేస్తూ ఉపాధి పొందుతున్నాడు. డ్రోన్ కొనుగోలు, అవసరమైన పరికరాల కోసం సుమారు రూ.4 లక్షలు ఖర్చు అయినట్లు రాజు తెలిపారు. బ్యాంకుల నుంచి ఆశించిన స్థాయిలో రుణ సౌకర్యం లభించకపోవడంతో, తన తల్లి వద్ద ఉన్న బంగారాన్ని కుదువ పెట్టి డబ్బు సమకూర్చుకుని వ్యవసాయ డ్రోన్‌ను కొనుగోలు చేసినట్లు చెప్పారు. మూడు రోజుల ప్రత్యేక శిక్షణ అనంతరం డ్రోన్ సేవలను ప్రారంభించిన రాజు ప్రస్తుతం చుట్టుపక్కల గ్రామాల్లోని రైతుల పొలాల్లో పంటలకు మందుల పిచికారీ చేస్తున్నాడు. తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో పిచికారీ చేయడం సాధ్యమవుతుండటంతో రైతుల నుంచి మంచి స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. డ్రోన్ నిర్వహణకు మూడు బ్యాటరీలను ఉపయోగిస్తున్నట్లు రాజు పేర్కొన్నారు. ఒక్కో బ్యాటరీతో పత్తి పంటలో సుమారు ఐదు ఎకరాలు, వరి పంటలో సుమారు నాలుగు ఎకరాల వరకు మందులు పిచికారీ చేయవచ్చని వివరించారు. పంట రకం, పొలాల పరిస్థితులు, మందు మోతాదును బట్టి ఈ విస్తీర్ణంలో కొంత తేడా ఉండవచ్చని తెలిపారు. డ్రోన్ ఒక్కసారి 12 లీటర్ల సామర్థ్యంతో మందును పైకి తీసుకెళ్లి పంటలపై






పిచికారీ చేస్తుందని చెప్పారు. సాంప్రదాయ పద్ధతిలో కూలీల ద్వారా మందులు పిచికారీ చేయడంతో పోలిస్తే డ్రోన్ స్ప్రేయింగ్ ద్వారా సమయం, శ్రమ ఆదా అవుతుందని తెలిపారు. అలాగే రైతులు నేరుగా రసాయన మందుల మధ్య పనిచేయాల్సిన అవసరం తగ్గి ఆరోగ్య పరిరక్షణకు కూడా దోహదపడుతుందని రాజు పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుని యువత స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించుకోవచ్చని గామిలి రాజు నిరూపిస్తూ, వ్యవసాయ రంగంలో డ్రోన్ సేవలను విస్తరిస్తూ ముందుకు సాగుతున్నాడు.

## 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ పూర్తి చేసిన నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్

నారాయణపేట, ఆగస్టు 30 (సాక్ష్యం ప్రతినిధి): హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా నుండి గచ్చిబౌలి స్టేడియం వరకు నిర్వహించిన 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్ రన్నింగ్





పోటీలో నారాయణపేట జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఐపీఎస్, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్ పాల్గొని మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ఈ హాఫ్ మారథాన్‌లో పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు, యువత, క్రీడాకారులు, ఫిట్‌నెస్ ప్రియులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆరోగ్యం, ఫిట్‌నెస్, క్రమశిక్షణ, క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఉత్సాహంగా పాల్గొని 21 కిలోమీటర్ల పరుగును పూర్తి చేశారు. పోలీస్ శాఖలో విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటం ఎంతో అవసరమనే ఉద్దేశంతో నారాయణపేట జిల్లాలో పోలీస్ సిబ్బంది ఫిట్‌నెస్‌పై ఎస్పీ ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఇందులో భాగంగా జిల్లాలోని సీఐలు, ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందికి లాంగ్ రన్నింగ్, సైక్లింగ్ తదితర ఫిట్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతూ, పోలీసు విధుల్లో శారీరక దృఢత్వం, మానసిక ఆరోగ్యం ఎంతో కీలకమని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ రోజువారీ జీవితంలో కొంత సమయం వ్యాయామం, రన్నింగ్, సైక్లింగ్, యోగా, ధ్యానం వంటి ఆరోగ్యకరమైన కార్యకలాపాలకు కేటాయించాలని సూచించారు. ఫిట్‌నెస్ అనేది కేవలం పోలీసులకు మాత్రమే పరిమితం కాకుండా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని పేర్కొన్నారు. నారాయణపేట జిల్లా ప్రజలు, యువత, విద్యార్థులు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ప్రతిరోజూ వాకింగ్ లేదా రన్నింగ్ చేయడంతో పాటు యోగా, ధ్యానం వంటి వాటిని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. యువత క్రీడలు, ఫిట్‌నెస్‌పై దృష్టి సారించడంతో పాటు శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ప్రశాంతతకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఆరోగ్యకరమైన జీవనశైలిని పాటిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. 21 కిలోమీటర్ల హాఫ్ మారథాన్‌ను విజయవంతంగా పూర్తి చేయడం ద్వారా ఫిట్‌నెస్‌పై తనకున్న నిబద్ధతను జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మరోసారి చాటిచెప్పారు. ఆయనతో పాటు డీసీఆర్‌బీ డీఎస్పీ మహేష్ కూడా మారథాన్‌ను పూర్తి చేయడం పోలీస్ అధికారులు, సిబ్బందితో పాటు జిల్లా యువత, విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది.

## అనుమతులున్నా కూల్చేశారు..!

- •ఏసీబీకి పట్టించినందుకే నాపై కక్ష్య సాధింపు?
- •జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లై అధికారులపై సాంభశివ ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని తీవ్ర ఆరోపణలు
- •జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసినందుకే టార్గెట్ చేశారంటూ ఆవేదన
- •వనపర్తి జిల్లా అధికారులపై న్యాయపోరాటం చేస్తానని హెచ్చరిక

వనపర్తి ప్రతినిధి , ఆగస్టు 30(సాక్ష్యం): వనపర్తి జిల్లాలో రైస్ మిల్లుల కూల్చివేత వ్యవహారం ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో మరో సంచలన ఆరోపణ వెలుగులోకి వచ్చింది. కొత్తకోట మండలం విలియంకొండ గ్రామ శివారులోని సాంభశివ ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్



మిల్లును అన్ని అనుమతులు ఉన్నప్పటికీ కక్ష్యపూరితంగా కూల్చివేశారని ఆ సంస్థ యజమాని రమావత్ సమన్ నాయక్ ఆరోపించారు.సివిల్ సప్లై అధికారుల అవినీతి, వేధింపులపై తాను ఏసీబీని ఆశ్రయించడం, అనంతరం జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేయడమే తనపై అధికారుల కక్ష్యకు కారణమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.రమావత్ సమన్ నాయక్, ఆయన భార్య ఓ మీడియా ఛానల్ లో జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల తీరుపై తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు.

### అన్ని అనుమతులున్నా కూల్చివేతేనా?

తన రైస్ మిల్లుకు అవసరమైన అన్ని ప్రభుత్వ అనుమతులు ఉన్నాయని సమన్ నాయక్ తెలిపారు.నాలా కన్వర్షన్ ఆర్డర్, డీటీసీపీ అనుమతి, ఫ్యాక్టరీస్ శాఖ అనుమతి, కాలుష్య నియంత్రణ మండలి అనుమతి, జీఎస్టీ రిజిస్ట్రేషన్, విద్యుత్ ఒప్పందం, ఎఫ్ఎస్ఎస్ఏఐ అనుమతి, సివిల్ సప్లైస్ శాఖ ఎన్ఓసీ తదితర పత్రాలు తన వద్ద ఉన్నాయని పేర్కొన్నారు.ఇన్ని అనుమతులు ఉన్నప్పటికీ ఏ ప్రాతిపదికన జేసీబీలతో రైస్ మిల్లును కూల్చివేశారో అధికారులు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇతర మిల్లుల పరిస్థితిపై ఒకలా, తన మిల్లుపై మరోలా వ్యవహరించడం వెనుక ఉద్దేశం ఏమిటని ప్రశ్నించారు.

### ఏసీబీకి పట్టించినందుకే టార్గెట్ చేశారా?

2025–26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించిన సీఎంఆర్ వడ్ల కేటాయింపు విషయంలో అప్పటి సివిల్ సప్లై డీఎం తనను తీవ్రంగా వేధించారని సమన్ నాయక్ ఆరోపించారు. రూ.లక్ష ఇస్తేనే వడ్లు కేటాయిస్తానంటూ డిమాండ్ చేశారని, దీంతో తాను ఏసీబీని ఆశ్రయించడంతో అధికారులు వలపన్ని సదరు అధికారిని పట్టుకున్నారని తెలిపారు.అప్పటి నుంచి తనపై అధికారుల్లో వ్యతిరేకత మొదలైందని ఆరోపించారు.ఇదే సమయంలో సివిల్ సప్లై అధికారుల వేధింపులపై జూన్ 17, 2026న జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేశానని, దీనిపై కమిషన్ స్పందించి రాష్ట్ర సివిల్ సప్లై అధికారులకు నోటీసులు జారీ చేసిందని తెలిపారు.

### కమిషన్ ఫిర్యాదే కక్ష్యకు కారణమా?

జాతీయ ఎస్టీ కమిషన్‌కు ఫిర్యాదు చేసిన తర్వాతే తనపై ఒత్తిడి, వేధింపులు మరింత పెరిగాయని సమన్ నాయక్ ఆరోపించారు.జిల్లా ఉన్నతాధికారులతో పాటు కొందరు రాజకీయ నాయకులు కూడా తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన ఆరోపించారు.సివిల్ సప్లై అధికారులు వడ్లు కేటాయించినప్పటికీ అనంతరం చిన్నచిన్న కారణాలను చూపుతూ తన రైస్ మిల్లుపై చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు.చివరకు అన్ని అనుమతులు ఉన్న సంస్థను జేసీబీలతో కూల్చివేయడం తనకు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు.

### సీఎంఆర్ బకాయిలున్న మిల్లులపై చర్యలేవి?

జిల్లాలో సీఎంఆర్ బకాయిలు ఇతర రైస్ మిల్లుల వద్ద కూడా ఉన్నాయని, అయితే అందరిపై ఒకే విధంగా చర్యలు తీసుకున్నారా?అని సమన్ నాయక్ ప్రశ్నించారు. కొందరిపై ఉత్తుత్తి చర్యలు తీసుకుంటూ తనపై మాత్రం కఠినంగా వ్యవహరించారని ఆరోపించారు.రైస్ మిల్లుల వ్యవహారంలో అధికారులు, మిల్లర్ల మధ్య జరిగిన లావాదేవీలు, సీఎంఆర్ ధాన్యం కేటాయింపులు, బకాయిల అంశాలపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని ఆయన డిమాండ్ చేశారు.

### న్యాయపోరాటం చేస్తా..

తన రైస్ మిల్లు కూల్చివేత వెనుక ఉన్న పరిణామాలపై పూర్తి స్థాయిలో న్యాయపోరాటం చేస్తానని రమావత్ సమన్ నాయక్ స్పష్టం చేశారు. తన వద్ద ఉన్న అన్ని అనుమతి పత్రాలు, అధికారుల చర్యలకు సంబంధించిన వివరాలను న్యాయస్థానాల ముందు ఉంచుతానని తెలిపారు.అధికారులు చట్ట ప్రకారం వ్యవహరించారా? లేక కక్ష్యపూరితంగా చర్యలు తీసుకున్నారా? అన్నది బయటకు రావాలి" అని ఆయన మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు.అయితే సమన్ నాయక్ చేసిన ఆరోపణలపై సంబంధిత జిల్లా రెవెన్యూ, సివిల్ సప్లై అధికారుల వివరణ ఇంకా అందాల్సి ఉంది. అధికారుల స్పందన వచ్చిన తర్వాతే ఈ ఆరోపణలపై పూర్తి స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కుచన రవీందర్‌కు ఘన సన్మానం



**నర్సంపేట, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన కుచన రవీందర్ ని 5వ వార్డు కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ పొన్నాల మనీషా ప్రకాష్ మాట్లాడుతూ,పద్మశాలి సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కుచన రవీందర్ కి అభినందనలు తెలియజేస్తూ, సంఘ అభివృద్ధికి,పద్మశాలి సమాజ సంక్షేమానికి ఆయన తన సేవలను మరింత విస్తృతంగా అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో 5వ వార్డు కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరంగంటి కుమార్,ప్రధాన కార్యదర్శి శివరాత్రి నాగరాజు,గౌరవ అధ్యక్షులు దారంగుల కొమురయ్య, ఆకులపల్లి రమేష్, యూత్ ప్రెసిడెంట్ జన్ను శ్రవణ్, మైనారిటీ ప్రెసిడెంట్ ఎస్.డి. జావీద్ ఉపాధ్యక్షులు,మాసు స్వామి,వల్లెపు విష్ణు యూత్ వైస్,ప్రెసిడెంట్ ధరంగుల సాయి కుమార్ కోరుపోజు దామోదర్ , నల్ల శ్రీను,మహేష్ తదితరులు పాల్గొని కుచన రవీందర్ కి శుభాకాంక్షలు తెలిపారు.


## గోదావరి నదిలో పెద్ది సుదర్శన్ రెడ్డి అస్థికలు నిమజ్జనం




**నర్సంపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట ఓరుగల్లు మలిదశ,ఉద్యమ నేత, నర్సంపేట అభివృద్ధి ప్రదాత నర్సంపేట మాజీ శాసనసభ్యులు దిగవంత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి ఆస్థికలను సతీమణి పెద్ది స్వప్న,కుమారుడు పెద్ది నిదర్శన్ రెడ్డి, కుమార్తె ధర్మిస్ట,పెద్ది వారి సకుటుంబ పరివారంతో కలిసి నిమజ్జనం చేశారు. ఆదివారం భద్రాచలం క్షేత్రంలోని గోదావరి నదిలో పెద్ది కుమారుడు నిదర్శన్ రెడ్డి, కూతురు ధర్మిస్టతో పాటు కుటుంబ సభ్యులు అర్చకుల వేదమంత్రోచ్ఛరణల నడుమ శాస్రోక్తంగా గోదావరి నదిలో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ది కుటుంబ సభ్యులు,నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరు పాల్గొన్నారు.

## రహదారిపై వీధి కుక్కల స్వైర విహారం

### వాహనాల వెంట పరిగెత్తడంతో వాహనదారుల్లో భయాందోళన





**కాటారం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి:** మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో రోడ్లపై, పురవీధుల్లో వీధి కుక్కలు గుంపులుగా సంచరిస్తూ స్వైర విహారం చేస్తున్నాయి. ప్రధాన రహదారులపై వాహనదారులు వెళ్లే సమయంలో కుక్కలు వాహనాల వెంట పరిగెత్తుకుంటూ వస్తుండటంతో ప్రమాదాల భయంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

కుక్కలు ఒక్కసారిగా వాహనాల వెంట పరుగెత్తడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కిందపడే ప్రమాదం ఉందని స్థానికులు చెబుతున్నారు. మరోవైపు వృద్ధులు, చిన్నారులు, మహిళలపై వీధి కుక్కలు మూకుమ్మడిగా దాడులకు పాల్పడుతున్నాయని, ఇప్పటికే పలువురు గాయాలపాలయ్యారని పేర్కొంటున్నారు. వీధుల్లో కుక్కల బెడద పెరగడంతో మహిళలు, చిన్నారులు బయటకు రావాలంటేనే బిక్కుబిక్కుమంటున్నారు. ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనన్న భయంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. రాత్రి వేళల్లో పరిస్థితి మరింత ఇబ్బందికరంగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కల బెడదను అరికట్టేందుకు తగిన చర్యలు చేపట్టాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని స్థానికులు కోరుతున్నారు.

## పలు గ్రామాల్లో కాంగ్రెస్ గ్రామ కమిటీల ఎన్నిక



**కాటారం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి :** మండలంలోని విలాసాగర్, కొత్తపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం గ్రామ శాఖ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. విలాసాగర్ గ్రామ అధ్యక్షుడిగా పూసల శశికాంత్, ఉపాధ్యక్షులుగా మురుకుంట్ల స్వామి, వీరబోయిన రాజసాగర్, మద్దులపెల్లి గ్రామ గౌరవ అధ్యక్షుడిగా డోలి రామకృష్ణ, అధ్యక్షుడిగా మల్లారం మహేష్, ఉపాధ్యక్షులుగా టంగుటూరి శ్రావణ్, డోలి సతీష్ లను నియమించారు. అలాగే కొత్తపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా అజ్మీరా నాగరాజు, ఉపాధ్యక్షుడిగా తుమ్మ అజయ్ లను ఎన్నుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి పంతకాని సమ్మయ్యలు మాట్లాడుతూ నూతన కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయడంతోపాటు గ్రామాల్లోని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ముందుండాలని కోరారు.

కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి అంగజాల అశోక్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు వంశి వర్ధన్ రావు, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటూరి మహేష్ గౌడ్, ప్రచార కమిటీ చైర్మన్ కుంభం రమేష్ రెడ్డి, గడవేన దేవేందర్, బందం రాంరెడ్డి, పాగే సురేష్, అజ్మీరా రఘురాం, బిసం నర్సయ్య, తెప్పల ప్రభాకర్, అందె సత్తయ్య, గోనె మహేష్, కోడి రవికుమార్, మదారి రాజు, మేడిపల్లి కిరణ్, సుందిళ్ల ప్రభు, కొట్టే శ్రీహరి, సంతోషం దేవేందర్, మంత్రి ప్రభాకర్, తిపిరి సారయ్య, వీరబోయిన రాజసాగర్, పప్పుల రాజయ్య, తోడే మాధవరెడ్డి, కందుల కోటేశ్వరరావు, చిట్యాల చంద్రయ్య, బుర్ర చలం గౌడ్, జాడి వినోద్ కుమార్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ రహీం తదితరులు పాల్గొన్నారు.

## రాఖీకి ముందు నుండే అంకన్నగూడెం

# బస్సు నిలిపేసిన ఆర్టీసీ అధికారులు

- ప్రైవేట్ వాహనాల్లో.. భయం గుప్పిట్లో ప్రయాణం చేస్తున్న ఏజెన్సీ గ్రామాల ప్రజలు
- పరకాల డిపో బస్సు రద్దు చేసి వరంగల్ - 2 డిపో నుండి అంకన్నగూడెం సర్వీస్ నడిపించాలి
- సిపిఎం,ప్రజాసంఘాల ఆధ్వర్యంలో రాయినిగూడెంలో ధర్నా చేసిన ప్రజలు



**ములుగు ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** ములుగు మండలంలోని ఏజెన్సీ గ్రామమైన అంకన్నగూడెం(సర్వాపూర్)గ్రామా నికి గత 40 సంవత్సరాల నుండి వరంగల్ -2 డిపో బస్సులు రావడం జరుగుతుందని,గత సంవత్సరం నుండి పరకాల డిపో నుండి అంకన్నగూడెం బస్సులు వస్తున్నాయి.అవి ఎప్పుడు సక్రమంగా రావడం లేదని, పైగా రాఖీ పౌర్ణమికి ఒక రోజు ముందు నుండే అంకన్నగూడెం బస్సును ప్రయాణికులు లేరనే సాకుతో పరకాల డిపోకు చెందిన ఆర్టీసీ అధికారులు బస్సు సర్వీసును రద్దు చేయడం హేయమైన చర్య అని సిపిఎం నాయకుడు గుండెబోయిన రవి గౌడ్ అన్నారు.ఆదివారం రాయినిగూడెం గ్రామం బస్టాండ్ సెంటర్ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ నాయకుడు గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ..రాఖీ పండుగకు బస్సు రాకపోవడంతో ఏజెన్సీ ఏడు గ్రామ పంచాయతీల ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రైవేటువాహనాలలో ప్రమాదకరపరిస్థితిలో ప్రయాణం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని బస్సు రద్దు చేయకుండా అంకన్నగూడెం బస్సును నడిపించాలని రవి గౌడ్ కోరారు.గతంలో వరంగల్ -2 డిపో నుండి వచ్చే బస్సు ప్రజలకు అనుకూలంగా ఉండేదని ప్రజలు ఉదయం 9 గంటలకు సర్వాపూర్ నుండి హన్మకొండకు హాస్పిటల్ వివిధ పనులకు పోయే వారని,పరకాల డిపోకు ఈ సర్వీస్ మార్చడంతో ములుగులో దిగి వేరే బస్సుకు హన్మకొండకు పోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఏజెన్సీ గ్రామాల ప్రజలు ఇబ్బందులు దృష్టిలో ఉంచుకొని పాత పద్ధతిలోనే వరంగల్ -2 డిపో నుండి అంకన్నగూడెం సర్వీస్ నడిపించాలని రిజనల్ మేనేజర్,వరంగల్ -2 డిపో మేనేజర్ ను కోరారు.ఈ ధర్నాలో మంగక్క,ఆదిలక్ష్మి, రాణి,సారమ్మ,అరుణ,సుధ,గుట్టమీది ముసలయ్య ఆలయ ప్రచార కార్యదర్శి గుండెమీది వెంకటేశ్వర్లు, గొంది రవికుమార్, ఆగబో యిన వెంకన్న,స్వామి, చిన్నన్న,విద్యా సాగర్,బాల రాజు,రియాజ్,ముత్తారావుతో పాటు 30 మంది ప్రజలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వెయ్యి రోజుల దగా పాలనపై బీఆర్ఎస్ నిరసన కార్యక్రమాలు బికార్యాచరణపై సమీక్షా

### మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



**రాయపర్తి ఆగస్టు 30 ప్రజా జ్యోతి :** సెప్టెంబర్ 1 నుండి 8 వరకు వారం రోజుల పాటు కాంగ్రెస్ 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలను పాలకుర్తి నియోజకవర్గంలో గల్లీ గల్లీలో ఎండగడదాం! అని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండల పార్టీ కార్యాలయంలో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో పార్టీ చెపట్ట బోయే కార్యాచరణ పై సమీక్షా సమావేశం ఆదివారం నిర్వహించిన రాష్ట్ర మాజీ మంత్రి, పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జిబిఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలోఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. మండల పార్టీ మాజీ అధ్యక్షులు మునవత్ నర్సింహా నాయక్, మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మాజీ జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల పార్టీ మాజీ కార్యదర్శి పూస మధు, రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్, మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, ఐత రామ్ చందర్, బందెల బాలరాజు, ముద్రబోయినసుధాకర్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల కోసం పోరాడిన వ్యక్తి గ్యానం సారయ్య



**వెంకటాపురం, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) :** కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన వ్యక్తి గ్యానం సారయ్య.తన ఆశయం కోసం కార్మికులు,కర్షకులు,గిరిజన,గిరిజనేతర సమస్యల కోసం పోరాటాలు చేయడమే మనం సారయ్యకు ఇచ్చే ఘనమైన నివాళి అని సీపీఐ(ఎం)రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి నాగయ్య కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో జిల్లా కమిటీ సభ్యులు కుమ్మరి శ్రీను అధ్యక్షతన గ్యానం సారయ్య 5వ వర్ధంతి సభ నిర్వహించారు. తొలుత ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ..భద్రాచలం నియోజకవర్గం వెంకటాపురం మండలంలో సీపీఐ(ఎం)పార్టీ ఎదుగుదల కు దశాబ్దాలుగా పోరాడిన వ్యక్తి సారయ్య అని గుర్తు చేశారు.తన నివాస గృహమే పార్టీ కార్యాలయం అన్నారు.ఎక్కడ పేదల సమస్య వచ్చినా వారి హక్కుల కోసం పోరాడిన గొప్ప వ్యక్తి అని గుర్తు చేశారు.పార్టీ కార్యకర్తగా చేరి సీపీఐ(ఎం)పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ పలు పోరాటాలకు నాయకత్వం వహించారని అన్నారు.పదవుల కోసం ఏనాడు పాటుపడ ఆరాటపడలేదని, భూమికోసం, పేదలగూడు కోసం పలు పోరాటాలకు నాయకత్వం వహించిన సారయ్యకు ఇంటి స్థలం కూడా లేదని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి బి రెడ్డి సాంబశివ,నాయకులు తుమ్మల వెంకటరెడ్డి,మండల కార్యదర్శి గ్యానం వాసు, జిల్లా కమిటీ సభ్యులు వంకా రాములు, చారి, కొప్పుల రఘుపతి,జజ్జరి దామోదర్, దేవయ్య, బచ్చల కృష్ణ బాబు, యశోద, నాయకులు గుర్రం పుల్లారావు, సర్పంచ్ కొరసా నరసింహారావు, పర్షిక రాంబాబు, పండా శీను, కాపుల వెంకటేశ్వర్లు, రౌతు నరసింహారావు, సోలం రంగయ్య, హర్షిక కృష్ణ, తోట నాగేశ్వరరావు, కంరం సత్యం, బోగట సాంబి, కోగిల మాణిక్యం, మేడం నగేష్, కురుసం మల్లయ్య, గుండమల్ల ప్రసాదు, మజ్జ సుహాసిని, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

## గణపురం మండల కేంద్రంలో ఘనంగా చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు





### రోగులకు పండ్లు పంపిణిచేసిన బిజెపి నాయకులు

**ఆగస్టు 30, ప్రజా జ్యోతి :** గణపురం మండల కేంద్రంలో బీజేవైఎం రాష్ట్ర నాయకులు మంద మహేష్ ఆధ్వర్యంలో భూపాలపల్లి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి చందుపట్ల కీర్తి సత్యపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు గణపురం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించడం జరిగింది తరువాత రోగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది,

ఈ కార్యక్రమంకి ముఖ్య అతిథిలుగా బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దుప్పటి భద్రయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఉడత నాగరాజు హాజరై మాట్లాడుతూ 2028 సాధారణ ఎన్నికలలో ప్రజల ఆశీర్వాదంతో భూపాలపల్లి శాసనసభ్యులుగా వారి సేవలు అందిస్తుందన్నారు. వారు ప్రజాక్షేత్రంలో అనాగారిన వార్గాలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా తప్పక పనిచేస్తుందని వారు ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య, బిజెపి మండల నాయకులు మాదాస్ మొగిలి,, డాకురు కృష్ణారెడ్డి, వద్దెం రాజశేఖర్, మామిడిపల్లి మల్లయ్య, పెండ్యాల శ్రీకాంత్, ఆకునూరి రమేష్, భాష బోయిన నరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్ళలో సంగారెడ్డి డిఎంహెచ్ఓ లలితా దేవి దంపతుల పూజలు



**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30 :** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిని (డిఎంహెచ్ ఓ), ఆలయ పోషకులు డాక్టర్ లలితా దేవి, రాజేశ్వర ప్రసాద్ దంపతులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి శాస్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణమాసం ఆదివారం పర్వదినం సందర్భంగా డాక్టర్ దంపతులు శ్రీ భవాని సహిత గణపేశ్వరునికి పట్టు వస్త్రాలు, చీరె, సారె సమర్పించారు. పూజా కార్యక్రమాల అనంతరం కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి అర్చకులు ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న టీఆర్పీ జిల్లా అధ్యక్షులు రవి పటేల్




**గణపురం ప్రజాజ్యోతి ఆగస్టు 30 :** గణపురం మండలం బుద్ధారం గ్రామంలో మల్లవేన ప్రశాంత్ కుమార్తె మనశ్రీ మొదటి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ మండల అధ్యక్షులు గండు కరుణాకర్ పటేల్ జిల్లా నాయకులు జినుకల శ్రీను ముదిరాజ్, అచ్చునూరి సంపత్, మూడో వార్డు మెంబర్ నీరేటి దేవేందర్ తదితరులు హాజరయ్యారుఈ సందర్భంగా చిన్నారి మనశ్రీని ఆశీర్వదించి, నిండు నూరేళ్లు ఆయురా రోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. చిన్నారి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని కోరుతూ తల్లిదండ్రులకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.పలువురు గ్రామస్తులతో కలిసి మాట్లాడారు రాబోయే రోజుల్లో బీసీలు ఐక్యమై పార్టీని గెలిపించాలని కోరారు కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులతో కలిసి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారికి ఆశీస్సులు అందజేశారు.

## శ్రావణ మాసంలో గోదావరిలో పుణ్యస్నానాలు

### గోదావరికి హారతి ఇచ్చి మొక్కుకున్న మహిళలు, భక్తులు





**కాటారం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి :** శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని మండలంలోని దామరకుంట గ్రామ సమీపంలోని గల గోదావరి నదికి ఆదివారం వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. గోదావరిలో పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు నదికి హారతి ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివసత్తుల పూనకాలు భక్తులను ఆకట్టుకు న్నాయి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో 15 రోజులపాటు భక్తి నియమాలు పాటిస్తూ ఉపవాస దీక్షలు చేపట్టి స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందని భక్తులు తెలిపారు. పూజల అనంతరం నైవేద్యాన్ని సమర్పించారు. కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తులు సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించడంతో దామరకుంటలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి భూమిపూజ



**కాటారం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి :** మండలంలోని జాదరావుపేట గ్రామపంచాయతీ పరిధిలోని 5వ వార్డులో ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా లబ్ధిదారుల నూతన గృహ నిర్మాణానికి ఆదివారం భూమిపూజ నిర్వహించారు. ఆచార్యులు సమ్మయ్య చారి, లక్ష్మీ రాజు ఆధ్వర్యంలో వేదమంత్రాల మధ్య ముగ్గు పోసి గృహ నిర్మాణ పనులను ప్రారంభించారు. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించిన రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు, రాష్ట్ర ప్రభుత్వానికి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోట అశోక్, బొద్దుల సతీష్, బద్ది వెంకటేష్, పొరండ్ల రమేష్‌తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మాధవరెడ్డిని కలిసిన నూతన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులు



**నర్సంపేట ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘ ఎన్నికల్లో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన కుచన రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండెం భాస్కర్, కోశాధికారి గాజుల రాములాతో పాటు నర్సంపేట పట్టణ పద్మశాలి సంఘం బాధ్యులు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి త్వరలో జరగబోయే ప్రమాణ స్వీకారానికి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని ఆహ్వానించడం, జరిగింది. అనంతరం నూతనంగా ఎన్నికైన పట్టణ పద్మశాలి సంఘ బాధ్యులను శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పద్మశాలి సంఘ బాధ్యులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని,అదే విధంగా పద్మశాలి సంఘాన్ని కుల బాంధవుల సహాయ సహకారాలతో అభివృద్ధికి కృషిచేయాలని, ఆకాంక్షించడం, జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, కుల బాంధవులు తదితరులు పాల్గొన్నారు.

## విలాసాగర్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పూసల శశికాంత్



**కాటారం, ఆగస్టు 30, ప్రజా జ్యోతి :** మండలంలోని విలాసాగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి తెలిపారు. గ్రామంలో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు నాయకులు, కార్యకర్తల సమన్వయంతో కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పూసల శశికాంత్, ఉపాధ్యక్షులుగా మురుకుంట్ల స్వామి, వీరబోయిన రాజసా గర్, ప్రధాన కార్యదర్శిగా తిపిరి రమేష్ ఎన్నికయ్యారు. కార్యదర్శులుగా అట్టెం సత్తయ్య, మంచినీళ్ల సంపత్, బోగే లక్ష్మీనారాయణ, కోశాధికారిగా ఆరేళ్ల సమ్మయ్య నియమిత ౹లయ్యారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు తెప్పల దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు. పార్టీ అభివృద్ధికి నాయకులు, కార్యకర్తలతో కలిసి సమష్టిగా కృషి చేయాలని కోరారు.

## సలీం మృతి బీఆర్ఎస్ పార్టీకి తీరని లోటు

నాంపల్లి, ఆగస్టు, 30(ప్రజా జ్యోతి ): మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎండి సలీం గుండెపోటుతో ఆకస్మికంగా ఆదివారం మృతి చెందాడు. గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది. విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, ఉపాధ్యాయలు, విద్యార్థులు కుటుంబ సభ్యులను పరామర్శించి, మనో



ధైర్యం కల్పించారు. మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. బిఆర్ఎస్ కార్యకర్తల ద్వారా సేకరించిన రూ.1లక్ష 30వేలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆయన ఒక ఉపాధ్యాయుడిగా, లెక్చరర్ గా, ప్రొఫెసర్ గా సమాజానికి విద్యార్థులకు విద్యను అందించాడు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు పలువురు మాట్లాడుతూ అయన మృతి పార్టీకి తీరని లోటన్నారు. పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు పార్టీ అన్ని ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గుమ్మడపు నరసింహ రావు, బీఆర్ ఎస్ నాయకులు సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, పోగుల వెంకట్ రెడ్డి, కడారి శ్రీశైలం, నక్క చంద్రశేఖర్, ఈటెం వెంకట్ రెడ్డి, పూదరి సైదులు, భాసిపాక రాములు, రామావత్ శంకర నాయక్, మూడవత్ లక్ష్మణ్ నాయక్ తదితరులున్నారు.

## దేవరకొండ నియోజకవర్గంలో వివిధ వివాహ వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్

దేవరకొండ, ఆగస్టు 30, ( ప్రజా జ్యోతి ) : దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ప్రముఖ న్యాయవాది ఎర్ర కృష్ణ జాంభవ్ పాల్గొని సందడి చేశారు.దేవ







రకొండ పట్టణంతో పాటు మల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన పలు వివాహ శుభకార్యక్రమాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి, వారికి వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త దంపతులు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాల్లో ఎర్ర కృష్ణ జాంభవ్ తో పాటు స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

నీట్ పీజీ పరీక్ష సెంటర్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

నల్గొండ ఆగస్టు 30,(ప్రజా జ్యోతి ): జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ పరీక్ష ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంతంగా నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ తెలిపారు.ఆదివారం ఆయన నల్గొండ జిల్లా






కేంద్రంలోని ఎస్పీఆర్ పాఠశా లలో ఏర్పాటు చేసిన నీట్ పీజీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించారు.పరీక్ష కేంద్రంలో సౌకర్యాలను పరిశీలించి, కేంద్ర ఇన్‌చార్జితో పరీక్ష నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.నీట్ పి జి పరీక్షకు మొత్తం 180 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా, 179 మంది హాజరయ్యారని, ఒకరు గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్రం ఇంచార్జ్ కలెక్టర్‌కు వివరించారు.పరీక్ష రాస్తున్న అభ్యర్థులకు తాగునీరు, విద్యుత్, మరుగుదొడ్లు తదితర అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారా అని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, పోలీసు సిబ్బంది ని ఆదేశించారు.అదనపు సూపరింటిండెంట్ రమేష్ ,ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, డిఎస్పి శివరాం-మిరెడ్డి ,సిఐ ఆదిరెడ్డి ,పరీక్షల ఇంచార్జ్ ప్రొఫెసర్ ఉపేందర్ కలెక్టర్ వెంట ఉన్నారు.

# డాక్టర్ రాములు నాయక్ చేసిన సేవలు చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ – పేద ప్రజల డాక్టర్‌గా ఎంతోమందికి అండగా నిలిచారు

దేవరకొండ,ఆగస్టు 30,(ప్రజా జ్యోతి ) : డాక్టర్ నేనావత్ రాములు నాయక్ పేద ప్రజలకు







చేసిన సేవలు చిరస్మరణీయమని, పేద ప్రజల డాక్టర్‌గా ఆయన ఎంతోమందికి వైద్య సేవలు అందించి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ కొనియాడారు.ఆదివారం డాక్టర్ నేనావత్ రాములు నాయక్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, చందంపేట మండలం గన్నేర్లపల్లి గ్రామంలోని ఆయన వ్యవసాయ క్షేత్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన డాక్టర్ రాములు నాయక్ విగ్రహాన్ని రమావత్ రవీంద్ర కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ఆవిష్కరించారు. అనంతరం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.. డాక్టర్ రాములు నాయక్ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. నిరుపేదల పట్ల ప్రత్యేక శ్రద్ధతో వైద్య సేవలు అందిస్తూ, ఆపదలో ఉన్న వారికి అండగా నిలిచి ప్రజల మన్ననలు పొందారని గుర్తుచేశారు. రాములు నాయక్ భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన అందించిన సేవలు, ప్రజలతో ఆయనకు ఉన్న అనుబంధం ఎప్పటికీ పదిలంగా ఉంటాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని రవీంద్ర కుమార్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతావత్ బిల్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు టి.వి.ఎన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, జార్పుల లోక్య నాయక్, వడ్త్య దేవేందర్ నాయక్, కేతావత్ హరిలాల్, వడ్త్య బాలు నాయక్, సర్పంచులు నేనావత్ భరత్, రమావత్ తులసీరాం, కౌన్సిలర్ అజయ్ చంద్ర, మాజీ కౌన్సిలర్ జయప్రకాశ్, నేనావత్ జైపాల్ నాయక్, నేనావత్ నాగార్జున నాయక్, కిషన్ నాయక్, రాంబాబు మరియు కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బోనమెత్తిన భక్తజనం..భక్తి శోభలో పోచంపల్లి

పోచమ్మ తల్లి కృపతో ప్రజలకు సుఖసంతోషాలు – గొరేగావ్ నియోజకవర్గ ఎమ్మెల్యే విద్యా ఠాగూర్

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): పట్టణంలో బోనాల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కటమయ్య దేవాలయం,



శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ దేవి దేవాలయం, శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు, బోనాల కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. మహిళలు సంప్రదాయ వస్త్రధారణలో అలంకరించిన బోనాలను తలపై మోసుకొని డప్పు వాయిద్యాలు, కోలాటాలు, శివసత్తుల సందడితో దేవాలయాలకు చేరుకున్నారు. అమ్మవార్లకు బోనాలు సమర్పించి కుటుంబాల సుఖసంతోషాలు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇదిలా ఉండగా, భూదాన్ పోచంపల్లి శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి బోనాల సందర్భంగా మహారాష్ట్రలోని గొరేగావ్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే విద్యా ఠాగూర్ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యా ఠాగూర్ మాట్లాడుతూ, పోచంపల్లి శ్రీశ్రీశ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమ్మవారి కృపాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో,



ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో బోనాల పండుగను నిర్వహించడం మన సంప్రదాయాలు, సంస్కృతికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. బోనాల వేడుకలతో పట్టణంలోని దేవాలయ పరిసరాలు భక్తి పారవశ్యంతో కళకళలాడాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందడంతో పోచంపల్లి పట్టణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది.

## బస్సుల కోసం గంటల తరబడి ప్రయాణికుల పడిగాపులు

బస్సుల కోసం రోడ్లపై, షాపుల వద్ద ఎదురు చూపులు

సమయానికి బస్సుల రాకపోకలు వచ్చేలా చూడాలి

శాశ్వత బస్టాండ్ నిర్మించాలని ప్రజల విజ్ఞప్తి

నాంపల్లి,ఆగస్టు, 30(ప్రజా జ్యోతి ): బస్సుల కోసం ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.మండలంలోని పలు గ్రామాల నుంచి నిత్యం నాంపల్లి మండల కేంద్రానికి రాకపోకలు సాగించే ప్రయాణికులకు, విద్యార్థులకు, వ్యాపారస్తులకు, ఉద్యోగస్తులకు సరైన సమయానికి బస్సులు లేక బస్సులు ఆలస్యంగా రావడంతో సరైన సమయానికి చేరుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. మోడల్ స్కూల్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు బస్టాండ్ సెంటర్ నుంచి సుమారుగా రెండు కిలోమీటర్ల



దూరం ఉండడంతో కాలినడకన వెళ్లాల్సి వస్తుంది. వెళ్లే దారిలో పలు సమస్యలు ఎదురుకుంటూ వెళ్లాల్సి వస్తుంది. శాశ్వత బస్టాండ్ లేక బస్టాండ్ సెంటర్ లో గంటల తరబడి బస్సులు కోసం ప్రయాణికుల పడిగాపులు కాస్తూ అవస్థలు పడ్డారు. బస్సులో కోసం వేచి ఉందామను కుంటే బస్టాండ్ లేక షాపుల వద్ద, రోడ్లపై ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.బస్సుల సంఖ్యను పెంచడంతో పాటు గ్రామీణ ప్రాంతాలకు క్రమం తప్పకుండా బస్సులు నడిపించాలని ప్రయాణికులు కోరుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ప్రజల ఇబ్బందులను పరిష్కరించేలా సమయానికి బస్సులు వచ్చేలా చూడాలని, మండల కేంద్రంలో శాశ్వత బస్టాండ్ నిర్మించాలని, కనీస వసతులు కల్పించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## మతిస్థిమితం లేని మహిళపై...కామాంధుల అఘాయిత్యం

పాడుపడ్డ ఇంట్లోకి లాక్కెల్లి,బైడింగ్ వైర్ తో కట్టేసి అత్యాచారం

పోలీసుల అదుపులో అనుమానితుడైన ఓ మైనర్..?

దామరచర్ల, ఆగస్టు 30,( ప్రజాజ్యోతి ): కలికాలమో... టెక్నాలజీ పేరుతో అరచేతిలో ఇమిడిపోయే విశ్రుంఖలత్వమో గానీ సమాజంలో.. రోజురోజుకి దారుణ ఘోరాలు వెలుగు చూస్తున్నాయి...కనీసం ఏమి జరుగుతుందో తెలియని... ప్రతిఘటించలేని మానసిక వికలాంగురాలని కూడా చూడకుండా కామాంధులు తమ క్రూరత్వాన్ని ప్రదర్శించారు... ఇంట్లో ఒంటరిగా ఉన్న మతిస్థిమితం లేని మహిళను సమీపంలో ఉన్న పడావుపడిన ఇంట్లోకి లాక్కెల్లి... బైడింగ్ వైర్ తో చేతులు,కాళ్ళు కట్టేసి.. దారుణ అత్యాచారానికి పాల్పడ్డ గోరఖలి నల్లగొండ జిల్లా, దామరచర్ల మండలం, బొత్తలపాలెం గ్రామంలో ఆదివారం వెలుగు చూసింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల మేరకు.గ్రామం లో (54)ఏళ్ల మానసిక వికలాంగురాలు తన తల్లితో కలిసి ఉంటుంది. వృద్ధురాలైన తల్లి కూలి నాలి చేస్తూ, కూతురి అలనా పాలనా చూసుకుంటుంది. ఆదివారం మానసిక వికలాంగురాలైన కూతురుని ఇంటి వద్ద ఉంచి, ఆసుపత్రి కి వెళ్ళింది. ఇదే అదునుగా బావించిన గుర్తుతెలియని వ్యక్తులు బాధితురాలు ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయాన్ని ఆసరాగా చేసుకుని ఆమెను పక్కనే ఉన్న ఒక పాడుబడ్డ ఇంట్లోకి లాక్కెళ్లారు.ఆమె ప్రతిఘటించకుండా ఉండేందుకు కాళ్ళు,చేతులను బైండింగ్ వైర్‌తో కట్టేసి క్రూరంగా అత్యాచారానికి పాల్పడ్డారు.ఆసుపత్రికి వెళ్లిన బాధితురాలి తల్లి తిరిగి ఇంటికివచ్చేసరికి, బిడ్డ ఇంట్లో కనపడకపోవడం తో చుట్టుపక్కల వెతుకుతుండగా,పాడుబడ్డ ఇంట్లో నుంచి అరుపులు, మూలుగులు వినిపించడంతో అనుమానంతో లోపలికి వెళ్లి చూసింది.అక్కడ తన కూతురు కాళ్లు,చేతులు బైండింగ్ వైర్‌తో కట్టేసి ఉన్న స్థితిలో కనిపించింది. దీంతో బోరున విలపించిన మాతృమూర్తి స్థానికుల సహాయంతో పోలీసులకు ఫోన్లో సమాచారం అందించింది. సమాచారం అందుకున్న వాడపల్లి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, బాధితురాలిని వైద్య పరీక్షల కోసం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు రూరల్ సి ఐ పి ఎన్ డి ప్రసాద్ తెలిపారు.నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు.

పోలీసుల అదుపులో మైనర్ :- ఈ దారుణ ఘటనకు బాధ్యుడిగా భావిస్తున్న అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. దారుణ అఘాయిత్యం ఘటనలో ఎంతమంది పాల్గొన్నారు అనే పూర్తి సమాచారం రాబడుతున్నట్లు తెలిసింది. ఈ విషయాన్ని పోలీసులు మాత్రం ధృవీకరించట్లేదు.

## అనియత విద్యా బోధకులు సూపర్వైజర్ల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి..!

–సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మిరెడ్డి

మిర్యాలగూడ,ఆగస్టు 30, ( ప్రజాజ్యోతి ): అనియత విద్యా బోధకుల, సూపర్ వైజర్ల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మిరెడ్డి కోరారు. ఆదివారం జరిగిన బోధకుల, సూపర్ వైజర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ



సమస్యలు పరిశీలించి వెంటనే నిర్ణయం తీసుకుంటుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు . ఉమ్మడి నల్లగొండ జిల్లా కార్యదర్శి ఎండి. మహముద్ మాట్లాడుతూ బోధకులకు తీపి కబురు త్వరలో వస్తుందని ఆశిస్తున్నామన్నారు. సూపర్వైజర్లుగా ఉన్నవారికి అవే పోస్టులు, ఏది లేని వారికి పింఛన్లు, పెండింగ్ బకాయిలు మంజూరు,ఏజ్ బార్ అయిన వాళ్ళకి బోధకుల వారసులకు ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు రామన్న గౌడ్, జిల్లా అధ్యక్షుడు హుస్సేన్, రాష్ట్ర కమిటీ సభ్యుడు ప్రభాకర్, ఖమ్మం జిల్లా ఇన్చార్జి కోటయ్య, పర్వతాలు, జానయ్య పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పట్ల సీఎం నిర్ణయం హర్షనీయం...!

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం

మిర్యాలగూడ, ఆగస్టు 30,(ప్రజాజ్యోతి): ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అసువులు బాసిన ఉద్యమకారుల కుటుంబ సభ్యులకు న్యాయం చేయడంతో పాటు



ఉద్యమంలో పాలొనీ కీలకంగా వ్యవహరించి రాష్ట్ర ఏర్పాటు కోసం కృషి చేసినఉద్యమకారులను గుర్తించి న్యాయం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించడం పట్ల తెలంగాణఉద్యమకారుల ఫోరం హర్ష వ్యక్తం చేసింది. ఆదివారం స్థానిక అమరవీర స్తూపం వద్ద ఏర్పాటు చేసిన తెలంగాణ ఉద్యమకారుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు మాలోతు దశరథ నాయక్, బంటు వెంకటేశ్వర్లుమాట్లాడుతూ ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేకే సారథ్యంలోని కమిటీ సభ్యులు నివేదికను సీఎంకు అందజేసిన సందర్భంగా ముఖ్యమంత్రి ఉద్యమకారులకు అనుకూలంగానిర్ణయాలు తీసుకోవాలని, ఆలస్యం చేయరాదని ఆదేశించడం ఉద్యమకారుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమని తెలిపారు. ఎటువంటి జాప్యం చేయకుండా వెంటనే ఉద్యమకారు లను గుర్తించి న్యాయం చేయాలనిఅధికారులను ప్రభుత్వంఆదేశించిం దని త్వరలోనే ఉద్యమకారులకు న్యాయంజరుగుతుందని తెలిపారు. ఉద్యమ కారుల గుర్తింపు కోసం ప్రభుత్వం ప్రత్యేక వెబ్సైట్ ఏర్పాటు చేయబోతుందని అందులో ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారు లు తగిన ఆధారాలతో దరఖాస్తులు చేసుకుంటే ప్రభుత్వం గుర్తించి ఉద్యమకారులకు న్యాయం చేస్తుందని చెప్పారు. ప్రధానంగా ఉద్యమంలో ప్రాణాలు పోగొట్టుకున్న కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇవ్వాలని ,అంగవైకల్యం చెందిన, జైలు జీవితం గడిపిన వారి కుటుంబాలకు ఉద్యోగంతో పాటు 250 గజాల స్థలం ఇవ్వాలని కోరారు.అదేవిధంగా ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులు, ఉద్యోగ,ఉపాధ్యాయులకు ఉచిత బస్సు సౌకర్యంతోపాటు హెల్త్ కార్డులు,పెన్షన్లు అందజేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.సమావేశంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు యర్రబెల్లి దుర్గయ్య, ఆర్టీసీ ఇక్బాల్, క్రాంతి కుమార్, ఏం డి మహమూద్, కోత్తగూడెం , కుంచం రాజ్ కుమార్, గురునాథం, మక్లా నాయక్, సైదా, శ్రీనివాస్,తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత దంత వైద్య శిబిరం అభినందనీయం

చింతలపాలెం, ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ కళ్యాణి డెంటల్ క్లినిక్, కోదాడ వారి ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ శిబిరంలో ప్రజలకు ఉచితంగా దంత పరీక్షలు, వైద్యుల సలహాలు అందిస్తున్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ సందర్భంగా ఉచిత దంత వైద్య శిబిరాన్ని చింతలపాలెం మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డి సందర్శించి, వైద్య సేవలను పరిశీలించారు. ప్రజలకు అందుబాటులో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్యాంప్ నిర్వాహకులు వంగవీటి అంబరీష్, 2వ వార్డు సభ్యులు చింతిరాల సురేందర్, నాయకులు మల్ రెడ్డి కృష్ణారెడ్డి, దొంగల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



### సిరికొండ మండలం నుండి
## ఏఐయుకెఎస్ జనరల్ కౌన్సిల్‌కు తరలిన నేతలు



**సిరికొండ, ప్రజాజ్యోతి 30** సిరికొండ మండలం కేంద్రం నుండి కమ్మర్ పల్లి మండల కేంద్రం లో జరుగుతున్న ఏఐయుకెఎస్ ఆర్మూర్ డివిజన్ జనరల్ కౌన్సిల్‌కు జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా నాయకులు ఎం నారగౌడ్ ల ఆధ్వర్యంలో తరలి వెళ్తున్న ఏఐయుకె ఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జీ నడ్పి నర్సయ్య సిరికొండ మండల నాయకులు బి కిషోర్, జీ సాయరెడ్డి, ఎం పండరి, ఇస్త్రీ గంగాధర్, జంగల్ రాజు తదితరులు వెళ్లారు, సందర్భంగా ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి ఆర్ దామోదర్, జిల్లా నాయకులు ఎం నారగౌడ్లు, మాట్లాడుతు అనేక రైతంగా పోరాటాలు చేపట్టిన అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకెఎస్) గత ఉద్యమాన్ని సమీక్షమించుకొని,భవిష్యత్ ఉద్యమాలను రూపొందించుకొవడం కోసమే డివిజన్ జనరల్ కౌన్సిల్ ను నిర్వహిస్తున్నాం అన్నారు. రైతంగా పోరాటాలే లక్ష్యం గా ఏఐయుకెఎస్ భవిష్యత్ పోరాటాలను చేపట్టడానికి మరింత కర్తవ్యాలను రూపొందించుకొనున్నాం అన్నారు. డివిజన్ జనరల్ కౌన్సిల్ లో ఏఐయుకెఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి ప్రభాకర్, రైతంగా పోరాటాలు – మన కర్తవ్యం అన్న అంశం పై ప్రసంగిస్తారన్నారు.

## 31న జరిగే పంచ్‌జన్య మహాసభను విజయవంతం చేయాలి: మాజీ జెడ్పీటీసీ నరేష్ నాయక్



**ఇందల్వాయి: ( ప్రజా జ్యోతి ) ఆగస్టు. 30**.ఇందల్వాయి మండలంలోని దేవి తండా, దేవిగాడ్ గ్రామపంచాయతీ పరిధిలో మాజీ జెడ్పీటీసీ నరేష్ నాయక్ ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివరాం మహారాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీటీసీ నరేష్ నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 31న నిర్వహించనున్న పంచ్‌జన్య మహాసభను విజయవంతం చేయాలని ఇందల్వాయి మండల ప్రజలకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా పేదల వైద్య విద్య తదితర సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ఈ సభకు ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. గోరుమాటి బాయి అక్కచెల్లెళ్లతో పాటు మండలంలోని ప్రతి ఒక్కరూ సభకు హాజరై తమ మద్దతు తెలియజేయాలని నరేష్ నాయక్ విజ్ఞప్తి చేశారు. పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు పంచ్‌జన్య మహాసభ వేదికగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శివరాం మహారాజ్‌తో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## అంజయ్య జ్ఞాపకార్థం బాలికల కబడ్డీ పోటీలు




**ముప్కాల్, ప్రజాజోతి, ఆగస్టు 30** ముప్కాల్ కీ.శే. నునుగొండ అంజయ్య జ్ఞాపకార్థం ముప్కాల్ స్పోర్ట్స్‌అకాడమీ ఆధ్వర్యంలో అండర్–17 ఒక్కరోజు బాలికల కబడ్డీ పోటీలు శనివారం సాయంత్రం ముప్కాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినుల కబడ్డీ జట్లు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. హోరాహోరీగా సాగిన పోటీల్లో పోచంపాడ్ తెలంగాణ రెసిడెన్షియల్ పాఠశాల బాలికల జట్టు విజేతగా నిలిచింది. ఈ విషయాన్ని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గంగాధర్ రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కీ.శే. నునుగొండ అంజయ్య కుమారుడు నునుగొండ రామకృష్ణ హాజరై విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు విద్యార్థుల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని తెలిపారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. అనంతరం విజేత జట్టుకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. క్రీడాకారులను నిర్వాహకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ముప్కాల్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# బాబోయ్..కుక్కలు..

★ నిజామాబాద్ నగరంలో కుక్కల సైర విహారం ★ ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుంటున్న ప్రజలు
★ చోద్యం చూస్తున్న మున్సిపల్ అధికారులు

**నిజామాబాద్ ప్రతినిధి, ప్రజాజోతి ఆగస్టు 30 :** నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పలు డివిజన్లో వందలాది కుక్కలు సైర విహారం చేస్తున్నాయి. కుక్కలను చూస్తేనే ప్రజలు జంకుతున్నారు. ఏ డివిజన్ వెళ్లిన గుంపులు గుంపులుగా కుక్కలు ప్రజలపై విరుచుకు పడుతున్నాయి. దీనిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. గతంలో కుక్కలు చిన్నపిల్లలను కరచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయని, అలాగే స్కూల్ పిల్లల్ని, కాలనీ వాసుల్ని కుక్కలు కరవడంతో హాస్పటల్ వైపు పరిగెత్తిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అంతేకాకుండా నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ దావాఖానలో కుక్క కాటుకు గురైన కేసులు ఎక్కువగా నమోదవుతున్నాయి. కొన్ని కాలనీలో కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ వచ్చిన వాళ్లపై ఎగబడుతున్నాయని మున్సిపల్ అధికారు లకు ఫిర్యాదులు చేసిన ఇప్పటివరకు ఎవరు పట్టించుకోకపోవడం విడ్డూ రం. వారిని కరిస్తే తప్ప కుక్కలను పట్టుకపోతారేమోనని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఏ డివిజన్ వెళ్లిన కుక్కల భయంతో నగర ప్రజలు భయపడుతుంటే మున్సిపల్ అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా మొత్తం 19 వేల కుక్కలు ఉన్నట్లు పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ కుక్కలకు ఆంటీ రేబిస్ టీకా ఇవ్వడం ద్వారా కుక్క కరిచిన ఏమీ కాదని అధికారులు తెలుపుతున్నారు. ఈ టీకాను మున్సిపల్ అధికారులకు ఇవ్వడం జరుగుతుందని, వారు పట్టుకునే టీం ద్వారా ఈ టీకాను వేయిస్తారని తెలిపారు. మున్సిపల్ అధికారులు మాత్రం ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామని తెలుపుతున్నారు. జిల్లా వ్యాప్తంగా వేల సంఖ్యలో కుక్కలు అధికారికంగా ఉండగా మరో ఐదు వేల పైగా కుక్కలు ఉన్నట్లు సమాచారం. వీటిని నివారించడంలో మున్సిపల్ అధికారులు విఫలమయ్యారు. ప్రస్తుతం నగరంలో కుక్కలు సైర విహారం చేస్తున్న పట్టించుకొనే నాధుడే కరవయ్యారని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



### కోటగిరి ఉమ్మడి పోతంగల్ మండలాల
## విజ్ఞాన్ ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**కోటగిరి, ఆగస్టు 31, ప్రజా జ్యోతి.** కోటగిరి పోతంగల్ ఉమ్మడి మండలాల విజ్ఞాన్ అసోసియేషన్ సభ్యులందరూ కలిసి నూతన కమిటీని మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆదివారం ఎన్నుకోవడం జరిగింది. విజ్ఞాన్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ నాలుగు సంవత్సరాల క్రితం రిజిస్ట్రేషన్ చేయించుకోబడింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా గైని గజానంద్. ఉపాధ్యక్షులుగా, ఎం ఏ సమీర్. కోశాధికారిగా ,గైని శంకర్. ప్రధాన కార్యదర్శిగా, వడ్డే నర్సింలు. సహాయ కార్యదర్శిగా, సింహాద్రి. గౌరవ అధ్యక్షులుగా, ఎన్ శ్రీనివాసరావు. ఈ సందర్భంగా గైని గజానందు అధ్యక్షుడు మాట్లాడుతూ విజ్ఞాన్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ తరఫునుండి ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇకనుండి అసోసియేషన్కు కట్టుబడి ఉంటూ అభివృద్ధి పాటు పడతానని ఆయన వివరించారు అసోసియేన్ కొరకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి అందరి సమస్యలను పరిష్కరిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జ్ఞాన్ ప్రెస్ క్లబ్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### వెంకన్న కుటుంబానికి
## ప్రభుత్వ సలహాదారు సహాయం



**కోటగిరి ఆగస్టు30 ప్రజా జ్యోతి.** వర్ని మండలంలోని తగిలేపల్లి గ్రామంలో హత్యకు గురైన తగిలేపల్లి మాజీ సర్పంచ్ వెంకన్న కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి హామీ ఇచ్చారు.ఆదివారం వెంకన్న కుటుంబసభ్యులను పరామర్శించారు. వెంకన్న తో తనకు గల అనుబందాన్ని గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.పోచారం వెంట జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మాజీ చైర్మన్ భాస్కర్ రెడ్డి ఉన్నారు.



## నిరుపేద వివాహానికి అండగా నిలిచిన జీఎంఆర్ ఫౌండేషన్



**నారాయణఖేడ్, ఆగస్టు 30:** నాగల్గిద్ద మండలం కిషన్ నాయక్ తండాకు చెందిన రాథోడ్ సక్కుబాయి, రవీందర్ నాయక్ దంపతుల కుమార్తె వివాహానికి అవసరమైన కొంత సహాయాన్ని జీఎంఆర్ ఫౌండేషన్ తరఫున ఆదివారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ.. జీఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ నాయకుడు గుజ్జపు మచ్చేందర్ ఆదేశాల మేరకు వివాహానికి అవసరమైన సహాయాన్ని అందజేశామన్నారు. నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, ఆపదలో ఉన్న వారికి తమ వంతు సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతారామ తండ మాజీ సర్పంచ్ రాజు నాయక్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ప్రహ్లాద్, నాయకులు తుకారాం, మాజీ వార్డు సభ్యుడు సాయిలు, యువ నాయకులు మోహన్, రవీందర్, విఠల్, పెంట్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

### స్వయం సహాయక
## సంఘాలతో మహిళలకు కొత్త అవకాశాలు



**నారాయణఖేడ్, ప్రజాజ్యోతి ఆగస్టు 30:** మహిళలు పొదుపు అలవాటును పెంపొందించుకుని ఆర్థికంగా స్వావలంబన సాధించాలని పాలమూరు జిల్లా సమాఖ్య శిక్షకురాలు స్వప్న సూచించారు. నారాయణఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం అతిమ్యాల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో స్వయం సహాయక సంఘాల సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. స్వయం సహాయక సంఘాల నిర్వహణ, బ్యాంకు రుణాల సద్వినియోగం, రుణాలను ఆదాయం పెంచే ఉపాధి అవకాశాలకు వినియోగించుకునే విధానాలపై మహిళలకు అవగాహన కల్పించారు. మహిళలు ఆర్థికంగా బలపడితే కుటుంబాలతో పాటు గ్రామాలు కూడా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..గ్రామ మహిళల అభివృద్ధికి తన వంతు సహకారం అందించేందుకు సిద్ధంగా ఉన్నానని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు అందుబాటులో ఉన్న ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ సాయిలు, వీఓఏ పిరయ్య, మహిళా సంఘాల సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎల్ఈడీ లైట్లు ఏర్పాటు

**నారాయణఖేడ్, ఆగస్టు 30:** నారాయణఖేడ్ మున్సిపాలిటీలోని 7వ వార్డులో వెలుగని విద్యుత్ దీపాల స్థానంలో నూతన ఎల్ఈడీ లైట్లను ఆదివారం వార్డు కౌన్సిలర్ విజయ్ బుజ్జి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..వార్డులో పాడైన, వెలగని విద్యుత్ దీపాలను గుర్తించి వాటి స్థానంలో కొత్త ఎల్ఈడీ లైట్లను అమర్చామన్నారు. దీంతో రాత్రి వేళల్లో ప్రధాన వీధులు, కాలనీల్లో మెరుగైన వెలుతురు అందడంతో ప్రజలకు ఇబ్బందులు తగ్గనున్నాయి. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వార్డులో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు అవసరమైన సౌకర్యాలను అందించేందుకు నిరంతరం కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు.



# అనుమతులు రాకుండానే భారీ ప్రహరీ గోడ!

★ 115 ఎకరాల వెంచర్ చుట్టూ నిర్మాణ పనులు..
★ అనుమతులు లేని నిర్మాణాలకు అధికారుల అండదండలేనా?
★ అక్రమమని తెలిసినా జిల్లా స్థాయి పంచాయతీ అధికారుల మౌనం..
★ ప్రజా జ్యోతి వరుస కథనాలతోనూ స్పందన కరువు..


ప్రజాజ్యోతి
ఆరు నెలల క్రితమే 'ప్రజా జ్యోతి'లో అక్రమాలపై కథనం..


ప్రజాజ్యోతి
అధికారులారా అక్రమాలు చూడండి

**కొండాపూర్: ప్రజా జ్యోతి** అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నారు.. కానీ అనుమతులు రాకముందే ఏకంగా భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ప్రారంభించారు. అక్రమ నిర్మాణమని తెలిసినా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారుల నిర్లక్ష్యమా.. లేక వారి అండదండలతోనే పనులు కొనసాగుతున్నాయా అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి.కొండాపూర్ మండలం మన్సాన్పల్లి గ్రామ శివారులోని లక్ష్మారెడ్డిగూడెం గేటు సమీపంలో, శంకర్‌పల్లి--వికారాబాద్ ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్లు 36, 37, 42, 43, 44, 47, 48, 49, 50, 51, 52, 53, 54, 80, 81, 82, 83లో కలిపి దాదాపు 115 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నట్లు సమాచారం. ఈ వెంచర్ చుట్టూ భారీ ప్రహరీ గోడ నిర్మాణ పనులు ఇటీవల ప్రారంభమైనట్లు తెలుస్తోంది.

**ఎకరాకు కోట్ల విలువైన భూమి.. నిబంధనలు గాలికి?**

ప్రధాన రహదారి పక్కనే ఉన్న ఈ భూమికి భారీగా మార్కెట్ విలువ ఉందని స్థానికులు చెబుతున్నారు. ఎకరాకు సుమారు రూ.5 కోట్ల వరకు విలువ పలుకుతున్న భూమిలో వెంచర్ చుట్టూ భారీ ప్రహరీ గోడ నిర్మాణం చేపడుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు ఎందుకు అడ్డుకోవడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నప్పటికీ పూర్తి స్థాయి అనుమతులు రాకముందే నిర్మాణ పనులు చేపట్టడం నిబంధనలకు విరుద్ధమైతే చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మౌనం వహించడం చర్చనీయాంశంగా మారింది.

**ప్రజాజ్యోతి కథనాలు వచ్చినా.. అధికారుల్లో చలనం ఏది?**

ఈ వ్యవహారంపై ప్రజా జ్యోతి దినపత్రికలో పలుమార్లు కథనాలు ప్రచురించినప్పటికీ, సంబంధిత జిల్లా స్థాయి పంచాయతీ అధికారులు స్పందించకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయకుండా మౌనం వహించడంపై ప్రజల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.



**వివరణ కోసం ఫోన్ చేసినా.. స్పందించని డీపీఓ, డీఎల్‌పీఓ**

ఈ విషయంపై వివరణ కోరేందుకు డీపీఓ, డీఎల్‌పీఓ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించేందుకు ప్రయత్నించగా ఫోన్‌లు ఎత్తకపోవడం గమనార్హం. ప్రజా సమస్యలపై అధికారులు స్పందించాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వివరణ ఇవ్వకపోవడంపై మరిన్ని ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**పంచాయతీ కార్యదర్శి వివరణ.నోటీసు ఇచ్చాం.. అయినా పనులు కొనసాగుతున్నాయి**

మన్సాన్పల్లి పంచాయతీ కార్యదర్శిని వివరణ కోరగా.. వెంచర్ నిర్వాహకులకు వాట్సాప్ ద్వారా నోటీసు జారీ చేసి, నిర్మాణ పనులు నిలిపివేయాలని సూచించినట్లు తెలిపారు.అయితే, పనులు ఆపాలని చెప్పినప్పుడు వెంచర్ యజమానులు "మా భూమిలో మేము గోడ నిర్మించుకుంటే మీకు ఏమి ఇబ్బంది?" అంటూ సమాధానం ఇచ్చారని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

**నోటీసులకు లెక్కలేదా? అధికారుల ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారా?**

పంచాయతీ అధికారులు పనులు నిలిపివేయాలని సూచించినప్పటికీ నిర్మాణ పనులు కొనసాగితే తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదన్న ప్రశ్న తలెత్తుతోంది. కేవలం వాట్సాప్ నోటీసులతో సరిపెట్టారా? లేక నిర్మాణాన్ని అడ్డుకునే అధికారిక చర్యలు ఎందుకు చేపట్టలేదన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.



అనుమతులు రాకముందే నిర్మాణ పనులు ఎలా ప్రారంభమయ్యాయి?
అక్రమమని తెలిసినా అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు?
ప్రజా జ్యోతి వరుస కథనాలపై జిల్లా స్థాయి అధికారులు ఎందుకు స్పందించడం లేదు?
వెంచర్ నిర్వాహకులకు అధికారుల అండదండలు ఉన్నాయా?

ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాధానం ఇవ్వాల్సిన అవసరం ఉంది. 115 ఎకరాల భారీ వెంచర్ వ్యవహారంపై జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి, అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపట్టినట్లు తేలితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## జాతీయ రహదారిపై కారులో చెలరేగిన మంటలు






మెదక్ (ప్రజా జ్యోతి) 44వ నంబరు జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్నటువంటి కారులో ఒకేసారి మంటలు చెల్లారేగాయి ఈ దృశ్యం చేగుంట మండల్ రెడ్డిపల్లి గ్రామం సమీపంలో రాగా జరిగింది కారులో ఒకేసారి మంటలు చెలరేగడంతో కారులో ప్రయాణించే వ్యక్తులు బ్రాయ్ బ్రాంతులకు గురయ్యారు వెంటనే తేరుకొని సకాలంలో కారు నుండి బయటకు దిగారు ప్రాణం నష్టం ఏమీ జరగలేదు కానీ మంటలకు కారు కాలి బూడిదయింది. కారులో ప్రయాణిస్తున్న వ్యక్తులు కామారెడ్డి జిల్లా బిక్నూర్ గ్రామం నుండి హైదరాబాద్ ప్రయాణిస్తుండగా ఈ సంఘటన జరిగింది సంఘటన స్థలానికి సకాలంలో చేరుకొని పోలీస్ సిబ్బంది మరియు ఫైర్ సిబ్బంది మంటలు ఆర్పడం జరిగింది పోలీస్ అధికారులు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని తెలపడం జరిగింది.

## నందగోకుల్ రోడ్డు.. పాపం ఎవరిది..



మెదక్ (ప్రజాజ్యోతి) బీఆర్ఎస్ పార్టీ నిన్న చేసిన పాదయాత్ర పై అన్ని పార్టీలు నిరసనగలం వ్యక్తం చేస్తున్నాయి గత పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నటువంటి బీ ఆర్ఎస్ పార్టీ ఈ విధంగా మాట్లాడడం సరికాదని సిగ్గుచేటని ఎన్నికల ముందు రోడ్డు శాంక్షన్ చేసి పనులు జరగలేదు అనడం సరైన పద్ధతి కాదని అనడం జరిగింది. నందగోకుల్--చల్మెడ కమాన్ రహదారి నిర్మాణం విషయంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్‌రెడ్డి చేపట్టిన పాదయాత్రపై మెదక్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ హాఫీజ్ ముల్లా స్పందించారు. రహదారి పనులు ప్రారంభించిన ఘనతను బీఆర్ఎస్ చెప్పుకుంటున్నప్పుడు.. పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉ ఒడటానికి సంబంధించిన బాధ్యతను కూడా ఆ పార్టీయే తీసుకోవాలని ఆయన అన్నారు. రహదారి నిర్మాణ పనులు నిలిచిపోవడానికి కారణాలపై ప్రజలకు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.

### త్రిబుల్ ఆర్ భూసేకరణలో
## మెదక్ జిల్లా అధికారుల సమన్వయం భేష్



మెదక్ (ప్రజాజ్యోతి ) రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్ఆర్ఆర్) భూసేకరణ ప్రక్రియలో మెదక్ జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని ఆర్అండ్‌బీ ప్రత్యేక కార్యదర్శి గంగాధర్ ఐఏఎస్ ప్రశంసించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధ్యక్షతన రెవెన్యూ, నేషనల్ హైవే అధికారులతో భూసేకరణ అంశంపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా భూసేకరణ పురోగతిని అధికారులు వివరించారు. ఇప్పటికే పాస్ అయిన భూముల వివరాలను పోర్టల్‌లో నమోదు చేసి, రైతులకు పరిహారం త్వరితగతిన అందేలా చర్యలు తీసుకోవాలని గంగాధర్ సూచించారు. ఇతర జిల్లాలతో పోలిస్తే మెదక్ జిల్లాలో భూసేకరణ ప్రక్రియ వేగంగా కొనసాగుతోందని ప్రశంసించారు. జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ భూసేకరణలో పారదర్శకత పాటిస్తూ, పాస్ అయిన భూములకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరిహారం అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూసేకరణ ప్రక్రియ పూర్తయితే ఆర్ఆర్ఆర్ నిర్మాణ పనులు వేగవంతం అవుతాయని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్, నేషనల్ హైవే అధికారులు, నర్సాపూర్, తూప్రాన్ ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## పాపన్నపేటలో అఖండ శివనామ స్మరణ



మెదక్ (ప్రజా జ్యోతి) పాపన్నపేట మండలం కురివాడ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో అఖండ శివనామ స్మరణ కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. శ్రావణ మాసాన్ని పురస్కరించుకుని గ్రామ పెద్దలు, భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఏడు రోజుల పాటు నిర్విరామంగా "ఓం నమః శివాయ" నామస్మరణ కొనసాగనుంది. ఆదివారం ఉదయం 11 గంటలకు ఆలయ అర్చకులు శ్రీ రమేష్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, దీపారాధన నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రతిరోజు చుట్టుపక్కల గ్రామాల భజన మండళ్ల సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొననున్నారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ.. శ్రావణ మాసంలో శివనామస్మరణ చేయడం వల్ల మనసుకు ప్రశాంతత చేకూరుతుందని, భగవంతుని అనుగ్రహం లభిస్తుందని తెలిపారు. కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

### వినాయక చవితి ఉత్సవాలకు
## రామాయంపేటలో ముందస్తు ఏర్పాట్లు



మెదక్ (ప్రజాజ్యోతి) వినాయక చవితి ఉత్సవాల సందడి రామాయంపేట పట్టణంలో ముందుగానే ప్రారంభమైంది. గణేష్ ఉత్సవాలకు సుమారు 15 రోజుల ముందే భారీ గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించిన ఏర్పాట్లను హిందూ యూత్ ఆధ్వర్యంలో ఉత్సాహంగా నిర్వహిస్తున్నారు. గణనాథుడికి దర్శనానికి పండగ సమయాలలో పెద్ద సంఖ్యలో యువత, భక్తులు తరలిరానున్న నేపథ్యంలో రామాయంపేట--సిద్దిపేట ప్రధాన రహదారి జనసంద్రమయ్యే అవకాశం ఉంది. ఉత్సవాల సందర్భంగా డోలు చప్పుళ్లు, భక్తుల నినాదాలు, యువత కేరింతలతో రామాయంపేట పట్టణం సందడిగా మారనుంది. వినాయక చవితి వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాంగ్రెస్ పాలనపై బీజేపీ ప్రశ్నల వర్షం

★ మెదక్ జిల్లా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు కాంగ్రెస్ పార్టీపై ఈ విధంగా విరుచుకుపడ్డాడు.
★ కాంగ్రెస్ పాలనపై సొంత పార్టీ నేతల కుటుంబాల్లోనే అసంతృప్తి ఉంటే... ప్రజల ముందుకు ఏ ముఖం పెట్టుకుని వెళ్తారు?
★ రేవంత్ రెడ్డి మంత్రులారా.. ఎమ్మెల్యేలారా.. ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోండి!



మెదక్ (ప్రజాజ్యోతి) కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఇన్ని నెలలు గడుస్తున్నా ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంతవరకు అమలయ్యాయి? ఎన్నికల ముందు చెప్పిన మాటలకు, అధికారంలోకి వచ్చిన తర్వాత చేస్తున్న పనులకు మధ్య ఇంత వ్యత్యాసం ఎందుకు వచ్చింది? అనే ప్రశ్నలకు కాంగ్రెస్ నాయకులు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన సమయం వచ్చింది. ఇప్పుడు పరిస్థితి ఏ స్థాయికి చేరిందంటే... కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరుపై సొంత మంత్రి కుటుంబం నుంచే అసంతృప్తి వ్యక్తమవుతున్న పరిస్థితి కనిపిస్తోంది.అలాంటి పరిస్థితుల్లో ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తోందని ప్రజలను నమ్మించడానికి కాంగ్రెస్ నాయకులు ఏ ముఖం పెట్టుకుని గ్రామాల్లోకి, పట్టణాల్లోకి వెళ్లబోతున్నారు?

**ప్రజలకు కావాల్సింది మాటలు కాదు... మార్పు.**
**ప్రజలకు కావాల్సింది ప్రచారం కాదు... పనితీరు.**
**ప్రజలకు కావాల్సింది రాజకీయ డ్రామాలు కాదు... హామీల అమలు.**

రైతులకు ఇచ్చిన హామీలు, యువతకు ఉద్యోగాలు, నిరుద్యోగులకు భరోసా, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్--స్కాలర్‌షిప్‌లు, మహిళలకు ఇచ్చిన హామీలు, పేదలకు సంక్షేమం, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతులు... ఇలా ప్రతి రంగంలోనూ ప్రభుత్వం తన పనితీరును ప్రజల ముందుంచాలి."మేము బాగా పనిచేస్తున్నాం" అని కాంగ్రెస్ నాయకులు చెప్పడం కాదు... ప్రజలు "మీరు బాగా పనిచేశారు" అని చెప్పే పరిస్థితి రావాలి.

**రేవంత్ రెడ్డి మంత్రులారా, ఎమ్మెల్యేలారా...**

ఇప్పటికైనా ప్రజల గొంతును వినండి. పార్టీ అంతర్గతంగా వస్తున్న అసంతృప్తి సంకేతాలను నిర్లక్ష్యం చేయకండి. ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను కేవలం ప్రచారంతో కప్పిపుచ్చాలని చూస్తే, రాబోయే ఎన్నికల్లో దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఎన్నికలు ఇంకా దూరంగా ఉన్నాయని అనుకోవడం కాంగ్రెస్ పార్టీకి ప్రమాదకరం. ప్రజలు ఐదేళ్ల పాలనను ఐదేళ్లు పూర్తయ్యాక మాత్రమే అంచనా వేయరు. ప్రతి హామీని, ప్రతి నిర్ణయాన్ని, ప్రతి సమస్యను ప్రజలు ఇప్పటి నుంచే గమనిస్తున్నారు.

**కాంగ్రెస్ నాయకులు ఒక విషయం గుర్తుంచుకోవాలి అధికారం శాశ్వతం కాదు... ప్రజల తీర్పే అంతిమం. రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని మాటలు చెప్పారు అన్నది కాదు...**

ఎవరు ప్రజల కోసం పనిచేశారు? ఎవరు హామీలు అమలు చేశారు? ఎవరు ప్రజల పక్షాన నిలబడ్డారు? అన్నదే ప్రజలు తీర్పు చెప్పే అంశం. కాబట్టి రేవంత్ రెడ్డి మంత్రులారా... ఎమ్మెల్యేలారా... ఇప్పటికైనా ప్రచారాన్ని పక్కన పెట్టి పాలనపై దృష్టి పెట్టండి. ప్రజల సమస్యలను పరిష్కరించండి. లేకపోతే ప్రజలు ఇచ్చే తీర్పు ఎంత కఠినంగా ఉంటుందో రాబోయే ఎన్నికలు మీకు గుర్తు చేస్తాయి.

# పోచమ్మ ఆలయానికి విరాళం అందజేత

★ అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్లే ★ దుబ్బాక ప్రాంతం అమ్మ దయతో బాగుండాలి ★ విరాళం అందించిన ఎమ్ ఎన్ ఆచార్య






దుబ్బాక ప్రతినిధి, ఆగస్ట్ 30( ప్రజా జ్యోతి) పోచమ్మ తల్లి దయతో దుబ్బాక ప్రాంత ప్రజలు సుఖ సంతోషాలతో ఉ ఒడాలని దుబ్బాక ముద్దుబిడ్డ ప్రముఖ వాస్తు జ్యోతిష్య నిపుణులు డాక్టర్ ఎమ్ ఎన్ ఆచార్య అన్నారు. ఆదివారం రోజున దుబ్బాక పట్టణంలో నూతనంగా నిర్మించబోతున్న పోచమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించి నూతన ఆలయ నిర్మాణానికి తమ వంతుగా 25 వేల116 రూపాయలు వారి వంతుగా ఆలయ కమిటీ చైర్మన్, మరియు సభ్యుల ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... దుబ్బాక గడ్డపై పుట్టినందుకు తన వంతుగా పోచమ్మ ఆలయ నిర్మాణానికి తోచినంత సహాయం అందించడం ఎంతో సంతోషకరంగా ఉ ఒదన్నారు. పోచమ్మ ఆలయం త్వరగా నిర్మాణం జరిగి దుబ్బాక ప్రాంత ప్రజలకు సుఖ సంతోషాలు కలిగించాలని వారు అమ్మవారిని వేడుకున్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి ఆలయ కమిటీ తరఫున శాలువాతో సన్మానించారు. అనంతరం పోచమ్మ తల్లి ఆలయ కమిటీ చైర్మన్ శ్రీరామ్ నరేందర్ మాట్లాడుతూ..... దుబ్బాక ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రముఖ వాస్తు జ్యోతిష నిపుణులు డాక్టర్ ఎమ్ ఎన్ ఆచార్య పట్టణంలోని గ్రామ దేవత అయిన పోచమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి తమ వంతుగా మొత్తం 25వేల116 రూపాయల విరాళం అందజేయడం సంతోషకరంగా ఉందన్నారు. వారిపై వారి కుటుంబ సభ్యులపై తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆకుల భరత్ , పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు గన్నె బుచ్చిరాజి రెడ్డి , కిష్టమ్మ గారి సుధాకర్ రెడ్డి, రేపాక భానుచందర్ రెడ్డి,ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్న ఆలయానికి
## రూ.4 లక్షల విలువైన వెండి బిందె విరాళం




కొమురవెల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):- కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయానికి భక్తులు విలువైన వెండి వస్తువును విరాళంగా అందించారు. కొమురవెల్లి గ్రామానికి చెందిన అంబటిపల్లి యాదలక్ష్మి కుటుంబ సభ్యులు సుమారు రూ. 4 లక్షల విలువైన వెండి బిందెను ఆదివారం ఆలయానికి సమర్పించారు. సుమారు 1 కిలో 876 గ్రాముల బరువున్న వెండి బిందెను ఆలయ పర్యవేక్షకులు చంద్రశేఖర్కు కుటుంబ సభ్యులు అందజేసి, దేవస్థానం నుంచి తగిన రసీదును స్వీకరించారు. మల్లికార్జున స్వామి వారి పట్ల భక్తిశ్రద్ధలతో ఈ విరాళాన్ని సమర్పించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబటిపల్లి మల్లికార్జున్, వెంకట, నరేందర్, రాము తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఆలయానికి విలువైన వెండి బిందెను విరాళంగా అందించిన అంబటిపల్లి కుటుంబ సభ్యులను ఆలయ సిబ్బంది అభినందించారు.

## ప్రిన్సిపాల్ రఘునందన్‌రావుకు ఘన వీడ్కోలు




మిరుదొడ్డి, ఆగస్టు 30, (ప్రజాజ్యోతి): ఉద్యోగ జీవితంలో పదవీ విరమణ సహజమని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య అన్నారు. ఆదివారం మిరుదొడ్డి మండల పరిధిలోని అల్వాల్ పెద్దచెప్యాల కూడలిలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ రఘునందన్‌రావు ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల సెక్రటరీ శారదతో కలిసి ప్రిన్సిపాల్ రఘునందన్‌రావు దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం బక్కి వెంకటయ్య మాట్లాడుతూ గురుకుల విద్యాలయాలు విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థుల్లో గుణాత్మకమైన విద్య, నైపుణ్యాలను పెంపొందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన ప్రిన్సిపాల్ రఘునందన్‌రావు సేవలను పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు తోట కమలాకర్‌రెడ్డి, ఉపాధ్యాయ, అధ్యాపక బృందం, కమిటీ సభ్యులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



### బాధిత కుటుంబాలను
## పరామర్శించిన హరీష్ రావు




చిన్నకోడూరు, ఆగస్టు30,(ప్రజా జ్యోతి):- మండలంలోని ఆయా గ్రామాలలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పరామర్శించి ఓదార్చారు. కస్తూరిపల్లి సర్పంచ్ స్వామి కుటుంబాన్ని పరామర్శించారు. అదేవిధంగా పార్టీ బూత్ కన్వీనర్ కస్తూరి నరేందర్ రెడ్డి తండ్రి హనుమంత రెడ్డి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. గోనపల్లి గ్రామానికి చెందిన బత్తుల సత్తయ్య,రాజులు మృతి చెందగా వారి కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా గ్రామానికి చెందిన శ్రీకాంత్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడగా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట సర్పంచ్ మధుసూదన్ రెడ్డి, సొసైటీ చైర్మన్ ములకల కనకరాజు, మాజీ ఎంపీపీ మాణిక్య రెడ్డి, మాజీ మండలాధ్యక్షుడు కాముని శ్రీనివాస్, నాయకులు బండి మల్లేశం తదితరులున్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో కాంగ్రెస్ నాయకుల సందడి

- చాకల్‌పల్లి,కస్నన్ కాల్వల్లో గృహప్రవేశ వేడుకలు
- నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు
- చౌదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్

చౌదాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) ఆగస్టు 30 : వికారాబాద్ జిల్లా చౌదాపూర్



మండల కేంద్ర పరిధిలోని చాకల్‌పల్లి,కస్నన్ కాల్వ గ్రామాల్లో నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమాల్లో పాల్గొన్న చౌదాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎం.చంద్రశేఖర్,మండల పీఏసీఎస్ వైస్ చైర్మన్ అశోక్ కుమార్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులను కలిసి వారికి హృదయపూర్వక గృహప్రవేశ శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహాలు ఎల్లప్పుడూ ఆనందం, ఐశ్వర్యం, ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో నిండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దామోదర్ రెడ్డి,చౌదాపూర్ సర్పంచ్ నవీన్ కుమార్, కస్నన్ కల్వ సర్పంచ్ కృష్ణవేణి రాజు, చౌదాపూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మొగుల్లపల్లి మొగులయ్య, నర్సిములు, చాకల్‌పల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గొడుగు బాలరాజు,బోకా చెన్నయ్య, బోలా కేశవులు, అంజనేయులు, రాజు మరియు గ్రామస్తులు బంధుమిత్రులు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివ శివాని డిగ్రీ కళాశాలలో ఘనంగా సమవర్తన--2026

- కొంపల్లిలో రెండవ స్నాతకోత్సవం
- దాదాపు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాల ప్రదానం




కొంపల్లి, ఆగస్టు 30(ప్రజా జ్యోతి) : శివ శివాని డిగ్రీ కళాశాల (అటానమస్), కొంపల్లిలో రెండవ సమవర్తన--2026 కార్యక్రమాన్ని ఆదివారం హైదరా గౌరక్ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో కళాశాలలో వివిధ కోర్సులను విజయవంతంగా పూర్తి చేసిన దాదాపు 700 మంది పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ బి. సుభాకర్ రెడ్డి గౌరవ అతిథిగా హాజరై పట్టభద్రులకు డిగ్రీ పట్టాలను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యా జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగిస్తూ, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రస్తుత వేగంగా మారుతున్న ప్రపంచంలో విద్యార్థులు తమ విద్యను కేవలం డిగ్రీకి పరిమితం చేయకుండా, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం మరియు సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా తమను తాము తీర్చిదిద్దుకోవడం ఎంతో అవసరమని సూచించారు. శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. ఆరతి కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. వైస్ ప్రెసిడెంట్ & డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి స్వాగత ప్రసంగం చేశారు. అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి దీపికా సంపతి కార్యక్రమంలో పాల్గొని పట్టభద్రులను అభినందించారు. ఈ సందర్భంగా శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ అధ్యక్షురాలు శ్రీమతి ఎస్. ఆరతి మాట్లాడుతూ, విద్యార్థులు సాధించిన విజయం వారి కృషి, పట్టుదలతో పాటు తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల నిరంతర సహకారానికి ప్రతిఫలమని అన్నారు. డిగ్రీ పట్టా పొందడం విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయి మాత్రమేనని, వారి జీవితంలో కొత్త అవకాశాలకు ఇది ఆరంభమని పేర్కొన్నారు.వైస్ ప్రెసిడెంట్ & డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా. శైలేష్ సంపతి మాట్లాడుతూ విద్యార్థులు తమ వృత్తి జీవితంలో జ్ఞానం, నైపుణ్యాలతో పాటు నిజాయితీ, క్రమశిక్షణ, బాధ్యత మరియు మానవీయ విలువలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె అన్నారు. జీవితంలో ఎదురయ్యే విజయాలు, వైఫల్యాలను సమానంగా స్వీకరించి, ప్రతి అనుభవం నుంచి నేర్చుకుంటూ ముందుకు సాగాలని సూచించారు. యువత దేశ భవిష్యత్తుకు ప్రధాన శక్తి అని పేర్కొన్న అసోసియేట్ వైస్ ప్రెసిడెంట్ , దీపిక సంపతి విద్యార్థులు తమ ప్రతిభను సమాజ అభివృద్ధికి మరియు దేశ ప్రగతికి ఉపయోగించాలని పిలుపునిచ్చారు. వారు ఎంచుకున్న రంగంలో నైపుణ్యంతో పాటు మానవీయ విలువలను పాటిస్తూ బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు.

శివ శివాని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి పి. మమత కళాశాల అకడమిక్ రిపోర్టును సమర్పించారు. కళాశాల విద్యా ప్రమాణాలు, నూతన కోర్సులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి, ప్లేస్‌మెంట్లు, పరిశ్రమలతో అనుసంధానం, సహపాఠ్య మరియు అదనపు కార్యక్రమాల్లో కళాశాల సాధించిన పురోగతిని ఆమె వివరించారు.ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ ర్యాంకులు సాధించిన ప్రతిభావంతులైన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేసి వారి విద్యా ప్రతిభను అభినందించారు. ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.20,000, ద్వితీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.10,000, తృతీయ ర్యాంకు సాధించిన విద్యార్థులకు రూ.5,000 చొప్పున నగదు బహుమతులను అందజేశారు. డిగ్రీ పట్టాలు అందుకున్న విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆనందోత్సాహాలతో కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థుల విద్యా ప్రయాణంలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిన సమవర్తన--2026 కార్యక్రమం అత్యంత ఘనంగా, ఉత్సాహభరిత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా పట్టాలు అందుకున్న విద్యార్థులు అభినందిస్తూ, వారు తమ తల్లిదండ్రులు మరియు అధ్యాపకుల త్యాగాలను ఎల్లప్పుడూ గుర్తుంచుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో శివ శివాని గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్‌కు చెందిన వివిధ సంస్థల అధిపతులు, విభాగాధిపతులు (హెచ్ఓడీఎస్), బోధనా సిబ్బంది, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు మరియు తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పరిగిలో ఘనంగా బీఎంపీ తెలంగాణ రాష్ట్ర మహాసభ

- ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించాలి
- బీఎంపీ జాతీయ అధ్యక్షులు దాస్ రాం నాయక్






పరిగి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి): బహుజన్ ముక్తి పార్టీ (బీఎంపీ) తెలంగాణ రాష్ట్ర మహాసభ ఆదివారం పరిగి పట్టణంలోని కేఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎంపీ జాతీయ అధ్యక్షులు మన్యావర్ దాస్ రాం నాయక్ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును పరిరక్షించాలంటే ఈవీఎంల స్థానంలో బ్యాలెట్ పేపర్ ద్వారా ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈవీఎంల వల్ల ఓటు హక్కు నిర్వీర్యమవుతోందని ఆరోపించారు.

అలాగే బీసీల కులగణన విషయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన వైఖరి ప్రకటించాలని, జనాభా లెక్కల్లో బీసీలకు తగిన ప్రాధాన్యం కల్పించాలని కోరారు. బీసీ కులగణన చేపడతారా లేదా అధికార కుర్చీని ఖాళీ చేస్తారా అని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

వికారాబాద్ జిల్లా అధ్యక్షులు పాత్లావత్ గట్ట్యా నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీలు సాగు చేస్తున్న లావోణి, పోడు భూములకు శాశ్వత పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు గిట్టుబాటు ధరలు లభించేలా కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు చట్టబద్ధ హోదా కల్పించి, ధరలను రైతులే నిర్ణయించే విధంగా చట్టం చేయాలని కోరారు. ముఖ్య అతిథిగా హాజరైన బీఎంపీ జాతీయ ప్రధాన కార్యదర్శి అడ్వకేట్ విద్య త్రివిత్ర మాట్లాడుతూ బహుజన్ ముక్తి పార్టీ అధికారంలోకి వస్తే బీసీల కులగణన నిర్వహించి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఎంపీ జాతీయ ఉపాధ్యక్షులు ముఫ్తీ మహమ్మద్ ఫైజొద్దీన్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు ప్రొఫెసర్ ధర్మయ్య, బీసీ జేఏసీ చైర్మన్ కోళ్ల జనార్దన్, జిల్లా ఉపాధ్యక్షులు హరి నాయక్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్, కొర్ర పాండు నాయక్, రవీందర్ నాయక్, బీసీ మోర్చా నాయకులు చేర్ల సత్తయ్య, లక్ష్మణ్ స్వామి, బీఎంఎం జిల్లా అధ్యక్షులు సూర్య నాయక్, అరుణ్ నాయక్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సేంద్రీయ వ్యవసాయంతోనే రైతులకు అధిక ఆదాయం






- ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ సేవలు అద్భుతం
- కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి

తాండూరు ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : రానున్న కాలంలో రైతులందరూ కూడా సేంద్రియ వ్యవసాయంపై దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి రైతులకు పిలుపునిచ్చారు. వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్ గుర్తి గ్రామ సమీపంలో గల ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన పలు భవనాలను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, నిర్వాహకులు బాగయ్యతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ రైతులు పంటల సాగు చేసే క్రమంలో కొంత మేరకైనా ప్రకృతి వ్యవసాయానికి ప్రాధాన్యత నివ్వాలని సూచించారు. సేంద్రియ వ్యవసాయంతో రైతులకు అధిక ఆదాయం రావడంతో పాటు ఆరోగ్యవంతమైన పంటలు చేతికి వస్తాయని చెప్పారు.

ప్రస్తుతం ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ చేపట్టిన అనేక సేవ కార్యక్రమాలు ఎంతో మందికి ఉపయోగపడుతున్నాయని చెప్పారు. ఇక్కడ కొనసాగుతున్న గురుకుల విద్యాలయంలో ఎంతోమంది విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దే ప్రక్రియలో ఆదర్శం మన్నారు. విద్యార్థులకు భారతీయ సంస్కృతి తో పాటు ఒక మంచి క్రమశిక్షణ కలిగిన విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో నిర్వాహకుల కృషి ఎంతో ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రతినిధులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1న నల్ల బ్యాడ్జీల నిరసన, అక్టోబర్ 2న ఇందిరాపార్క్ వద్ద సత్యాగ్రహ దీక్ష



కొడంగల్ ఆగస్టు 30 (ప్రజా జ్యోతి) : తెలంగాణ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం (సీపీఎస్) పరిధిలో విధులు నిర్వహిస్తున్న సుమారు 2.60 లక్షల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల సామాజిక, ఆర్థిక భద్రత కోసం, సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని (ఓపీఎస్) పునరుద్ధరణ చాలన్న ప్రధాన డిమాండ్‌తో, తెలంగాణ సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టీజీసీపీఎస్ఈయూ) ఆధ్వర్యంలో దశలవారీ ఉద్యమ కార్యాచరణకు పిలుపునిస్తున్నామని టీజీసిపిఎస్ ఈ యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇల్లూరి క్రాంతి కుమార్ విలేకరులతో తమ కార్యాచరణ వివరాలు తెలుపుతూ సెప్టెంబర్ 1-చీకటి దినం 2004 సెప్టెంబర్ 1 నుండి సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చినందున, ఆ రోజును చీకటి దినంగా పరిగణిస్తూ, 2026 సెప్టెంబర్ 1న రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగ, ఉపాధ్యాయులందరూ నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరై నిరసన తెలియజేయాలని పిలుపునిస్తున్నామన్నారు.

**సంతకాల సేకరణ** : సెప్టెంబర్ 1 తదుపరి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సీపీఎస్ రద్దు, ఓపీఎస్ పునరుద్ధరణ కోరుతూ సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టనున్నాము. అక్టోబర్ 2-సత్యాగ్రహ దీక్ష:టి మహాత్మా గాంధీ చూపిన అహింసా, సత్యాగ్రహ మార్గంలో, అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద శాంతియుత సత్యాగ్రహ దీక్ష చేపట్టనున్నాము. ప్రభుత్వం మానవీయ కోణంలో స్పందించి తక్షణమే సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

## రూ.45 లక్షలతో తాగునీటి పైప్‌లైన్ పనులకు శ్రీకారం





- కృష్ణా జలాలకు ప్రత్యామ్నాయంగా గోదావరి నీరు అందించేందుకు ముందస్తు చర్యలు
- కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మదా మల్లికార్జున్

బోయిన్ పల్లి, ఆగస్టు 30.(ప్రజా జ్యోతి) : కంటోన్మెంట్ పరిధిలోని 6వ వార్డు బీహెచ్ఈఎల్ కాలనీలో తాగునీటి పైప్‌లైన్ నిర్మాణ పనులకు కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యురాలు భానుకా నర్మదా మల్లికార్జున్ ఆదివారం శ్రీకారం చుట్టారు. కంటోన్మెంట్ నిధులు రూ.45 లక్షలతో చేపడుతున్న ఈ పనుల కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా భానుకా నర్మదా మల్లికార్జున్ మాట్లాడుతూ.. ప్రజల చిరకాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా మరో ముందడుగు పడిందన్నారు. స్థానికులకు నిరంతరాయంగా మెరుగైన మంచినీటి సరఫరా అందించడమే లక్ష్యంగా పైప్‌లైన్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు.

**గోదావరి నీటికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు** : ప్రస్తుతం అందుతున్న కృష్ణా జలాల సరఫరాలో భవిష్యత్తులో ఎలాంటి అంతరాయం ఏర్పడినా ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలను అందించేందుకు ముందస్తు చర్యల్లో భాగంగానే ఈ పైప్‌లైన్ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు వివరించారు.

కంటోన్మెంట్ ప్రాంత సమగ్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, కాలనీల్లో అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు.

**పలు కాలనీలకు ప్రయోజనం** : ఈ పైప్‌లైన్ నిర్మాణంతో ఇక్రిశాట్ కాలనీ ఫేజ్-1, బీహెచ్ఈఎల్ కాలనీ, మధుపాల కాలనీ, హరిహంత్ కాలనీ, సంజీవయ్య కాలనీ, కిరణ్ ఎన్‌క్లేవ్, కార్తీక్ ఎన్‌క్లేవ్, జవహర్ రైల్వే కాలనీ, జూపిటర్ కాలనీ, రాధాస్వామి కాలనీ, ఎల్ఐసీ కాలనీ, ఆర్ఆండ్‌డీ కాలనీ, వెంకటరెడ్డి కాలనీతో పాటు పరిసర ప్రాంతాలకు తాగునీటి సరఫరా మెరుగుపడనుంది.

కార్యక్రమంలో స్థానిక బీజేపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, వివిధ కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి చొరవ తీసుకుని పైప్‌లైన్ పనులకు కృషి చేసిన భానుకా నర్మదా మల్లికార్జున్‌కు వివిధ కాలనీల వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా శ్రీ నారాయణ గురుదేవ జయంతి, ఓణం వేడుకలు







బోయిన్ పల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) : నారాయణ ఎడ్యుకేషనల్ అండ్ కల్చరల్ సొసైటీ (ఎస్ఎన్ఈసీఎస్) ఆధ్వర్యంలో 172వ శ్రీ నారాయణ గురుదేవ జయంతి, ఓణం వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. గోకులనగర్ కనాజిగూడలోని శ్రీ నారాయణ విద్యాభవన్‌లో ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం గురు మందిరంలో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం ఆధ్యాత్మిక, సాంస్కృతిక సమావేశం జరిగింది.గోకులం గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ గోకులం గోపాలన్ కార్యక్రమానికి హాజరై ఆటల కేంద్రాన్ని ప్రారంభించారు. ముఖ్య అతిథిగా మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రముఖుల ప్రసంగాలు, అతిథుల సన్మానాలు, అవార్డుల ప్రదానం నిర్వహించారు. విద్యతోపాటు అన్ని రం గాల్లో రాణించాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి మాట్లా డుతూ.. విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించి సమాజంలో గౌరవ ప్రదమైన స్థానాన్ని సాధించాలని ఆకాంక్షించారు. కేరళ సంప్రదాయ నృత్యాలు, వివిధ వేషధారణలతో నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం ఓణం విందు ఏర్పాటు చేశారు. అనంతరం తిరువాదిర, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు రసికర్ టీమ్ ఆధ్వర్యంలో సంగీత, వినోద కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భక్తులు, శ్రీ నారాయణ విద్యాభవన్ విద్యార్థులు, సాంస్కృతిక అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

## సామాన్యులకు ఈవీలను అందుబాటులోకి తేవడమే లక్ష్యం



హైదరాబాద్, ఆగస్ట్ 29 (ప్రజా జ్యోతి) : ఈవీలను సామాన్యులకు మరింత చేరువ చేసే లక్ష్యంతో ఏథర్ ఎనర్జీ కొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ 'కోనార్'ను 'ఏథర్ కమ్యూనిటీ-డే 2026' నాలుగో ఎడిషన్‌లో పరిచయం చేసినట్లుఏథర్ ఎనర్జీ సహ వ్యవస్థాపకుడు, సీఈఓ తరుణ్ మెహతా ఆదివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సహ వ్యవస్థాపకుడు, సీటీఓ స్వప్నిల్ జైన్ తోకలసి ఆయన మాట్లాడుతూ రోజువారీ రైడింగ్‌ను సులభతరం చేసేలా కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేశామని తెలిపారు. ఎస్, జెడ్ శ్రేణుల్లో ఆరు వేరియంట్లలో లభించే కోనార్ గరిష్ఠంగా 200 కి.మీ. ఐడీసీ రేంజ్ అందిస్తుందని తెలిపారు. కోనార్‌లో ఎబీఎస్, మ్యాజిక్‌ట్విస్, ఆటోహోల్డ్, ఎయిర్‌వాక్ వంటి అధునాతన ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. సర్వీసింగ్ విరామాన్ని 10 వేల కి.మీకు పెంచగా, ఐదో తరం బెడ్‌రాక్ బ్యాటరీపై 10 ఏళ్లు/1 లక్ష కి.మీ. వారంటీ అందిస్తున్నట్లు తెలిపారు. ఎస్ 125, ఎస్ 161 వేరియంట్ల బుకింగ్‌లు, డెలివరీలు సెప్టెంబర్ మధ్య నుంచి దశలవారీగా ప్రారంభం కానున్నాయని తెలిపారు.

### బల్గావ్ జరిగే హై ర్యాలీకి బయలుదేరిన సిపిఐ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జి గంటి సురేష్ కుమార్



కొడంగల్ ఆగస్టు 30 ప్రజా జ్యోతి : సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలోని రాంలీల మైదానంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బహిరంగ సభ, మహా ర్యాలీకి బయలుదేరినట్లు సిపిఐ కొడంగల్ నియోజకవర్గ ఇన్చార్జ్ గంటి సురేష్ కుమార్ తెలిపారు. ఆదివారం శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి ఫ్లైట్‌లో బయలుదేరుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1న సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో మార్పు అవసరం అనే నినాదంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వ ఆర్థిక విధానాలు, నిరుద్యోగం, పెరుగుతున్న ధరలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రైతు పంటలకు కనీసం మద్దతు ధర చట్టబద్ధమైన గ్యారెంటీ, కార్మిక హక్కుల రక్షణ, ఉపాధి కల్పన, ప్రభుత్వ విద్య, వైద్య రంగాలను బలోపేతం చేయడం, ప్రజాస్వామ్యం రాజ్యాంగ సంస్థల పరిరక్షణ వంటి అంశాలపై సిపిఐ పార్టీ ర్యాలీ నిర్వహిస్తుందని ఈ కార్యక్రమానికి రైతులు, కార్మికులు, రైతులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నట్లు తెలిపారు.

## బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానంటూనే.. కాంగ్రెస్ సభల్లో ఏంటి మీ పని?

- చందానగర్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి
- ఎవరిని మెప్పించడానికి ఎమ్మెల్యే గాంధీ ఈ ద్వంద్వ వైఖరి
- కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఓటరు నమోదు శిక్షణా సభలో పాల్గొనడంపై విమర్శలు
- స్వలాభం కోసం ప్రజలను మోసం చేస్తున్నారని బీఆర్ఎస్ నేత బొబ్బ నవతారెడ్డి మండిపాటు
- రానున్న రోజుల్లో శేరిలింగంపల్లి ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరిక





శేరిలింగంపల్లి, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి) : తాను బీఆర్ఎస్ (టీఆర్ఎస్) పార్టీలోనే ఉన్నానని పైకి చెబుతూ.. ప్రతిపక్ష హోదా పిఎసి చైర్మన్ పదవి అనుభవిస్తూ కాంగ్రెస్ పార్టీ నిర్వహించే అంతర్గత కార్యక్రమాల్లో శేరిలింగంపల్లి కాంగ్రెస్ నాయకులతో కలిసి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొనడం దారుణం అని బీఆర్ఎస్ సీనియర్ నాయకురాలు, మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.స్వలాభం కోసం ఆయన ఆడుతున్న ఈ అవకాశవాద రాజకీయ నాటకాలను ప్రజలు గమనిస్తున్నారని, త్వరలోనే ఆయనకు తగిన బుద్ధి చెబుతారని ఆమె హెచ్చరించారు. ఈ మేరకు ఆదివారం ఆమె ఒక ప్రకటన విడుదల చేస్తూ ఎమ్మెల్యే తీరుపై నిప్పులు చెరిగారు.

**ఎవరిని మెప్పించేందుకు ఈ నాటకాలు...** : శనివారం మియాపూర్ డివిజన్ పరిధిలోని నరేన్ గార్డెన్స్‌లో కాంగ్రెస్ పార్టీ ఆదేశాల మేరకు ఆ పార్టీ శ్రేణుల కోసం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2 కార్యక్రమాన్ని నిర్వహించారు. టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బీఎల్ఏలు, కార్యకర్తలకు ఓటరు నమోదుపై దిశానిర్దేశం చేసేందుకు ఏర్పాటు చేసిన ఈ సభలో రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, మీనాక్షి నటరాజన్,మహేష్ గౌడ్ ఫోటో లతో ఫ్లెక్సీ ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొనడంపై నవతారెడ్డి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. నేను ఇంకా బీఆర్ఎస్ పార్టీలోనే ఉన్నాను.. పార్టీ మారలేదని, పిఎసి పదవి అనుభవిస్తూ కూడా పదేపదే బీరాలు పోయే గాంధీ,కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వేదికను పంచుకోవడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని ఆమె నిలదీశారు. ఎవరిని మెప్పించడం కోసం ఆయన ఈ డ్రామాలు ఆడుతున్నారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

శేరిలింగంపల్లి ప్రజలను ఇంకా ఎన్ని రోజులు మభ్యపెట్టి, మోసం చేస్తారు. ఎమ్మెల్యే గాంధీ తన ద్వంద్వ వైఖరితో శేరిలింగంపల్లి ప్రజలను తీవ్రంగా మభ్యపెడుతూ,మోసం చేస్తున్నారు అని నవతారెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తీసుకునే ప్రతి నిర్ణయాన్ని గుడ్డిగా సమర్థిస్తూ, ఆ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న వ్యక్తి.. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఓటు హక్కు మన హక్కు ఓటు రక్షణ మన బాధ్యత అంటూ కాంగ్రెస్ నాయకులు ఆ వేదికపై ప్రజాస్వామ్యం గురించి ఉపన్యాసాలు ఇవ్వడం, అదే వేదికపై.. ఒక పార్టీ గుర్తుపై గెలిచి మరో పార్టీకి కొమ్ముకాస్తున్న ఎమ్మెల్యే కూర్చోవడం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమేనని ఆమె ఎద్దేవా చేశారు.

**ప్రజలు తగిన బుద్ధి చెబుతారు!** : పదవులు, వ్యక్తిగత ప్రయోజనాల కోసమే అరెకపూడి గాంధీ ఇలాంటి ఊసరవెల్లి రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆమె విమర్శించారు. ఆయన రాజకీయ అవకాశవాదాన్ని, మోసకారి నైజాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని పేర్కొన్నారు.అటు బీఆర్ఎస్ పార్టీని,ఇటు తనను నమ్మి ఓటేసిన నియోజకవర్గ ప్రజలను ఏకకాలంలో మోసం చేస్తున్న ఎమ్మెల్యే గాంధీ ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ లో చేరాను అని ఒప్పుకొని శేరిలింగంపల్లి ప్రజలకు క్షమాపణ చెప్పి,పిఎసి పదవికి రాజీనామా చేయాలని బొబ్బ నవత రెడ్డి డిమాండ్ చేశారు.

## మన్ కీ బాత్ ప్రసంగాన్ని వీక్షించిన కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30( ప్రజాజ్యోతి ): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'మన్ కీ బాత్' 137వ రేడియో కార్యక్రమాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



వీక్షించారు.ఆదివారం ఉదయం కరీంనగర్‌లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో పాటు కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' ప్రసంగాన్ని ఆసక్తిగా వీక్షించారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేములవాడ టౌన్ కాంగ్రెస్ నూతన కమిటీ నియామకం

### కాంగ్రెస్ పథకలను ప్రజల్లోకి తీసికెళ్తాం

వేములవాడ,ఆగస్ట్,30:ప్రజాజ్యోతి. ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో, జిల్లా అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ ఆదేశాల మేరకు వేములవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీని నూతనంగా నియమించారు. పట్టణ అధ్యక్షుడు ఈ కార్యవర్గాన్ని ప్రకటించారు. నూతన కమిటీలో ఉపాధ్యక్షులుగా తోట రాజు, గుమ్మడి రాజేశం గౌడ్, బుట్టి రమేష్, చొప్పరి భాస్కర్, ఎస్ షబీర్, దులం భూమేష్ గౌడ్ ఎంపికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శులుగా పల్లాపు రాజేందర్, సిర్రాం ప్రసాద్ యాదవ్, కోయల్కర్ మస్తాన్, ముప్పిడి శ్రీధర్, తటికొండ వాణి, షేక్ సర్వర్ అలీ నియమితులయ్యారు. వీరితో పాటు కార్యదర్శులుగా పాండిర్ల శారద, కాసరపు తిరుపతి గౌడ్, మూడపల్లి నీలమ్మ, ధాడి మల్లేశం, చేకుర్తి రమేష్, అక్కేనపల్లి నరేష్, బంధీల మహేష్, అడెపు మల్లేశం, మొహమ్మద్ వలీ, చిలువేరి సత్తయ్య ఎంపికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా పాండిర్ల దేవేంద్ర, ఎర్ర శ్రీనివాస్, బైరి సతీష్, పెంట స్వరూన్, నలిగెటి లింగం, ఇబ్రహీం, గుడిసె సంతోష, లింగంపల్లి జ్యోతి, కైరి పరశురాం గౌడ్, సైనీ శంకర్ మరియు ఖజానా సభ్యులుగా ఎడ్ల శ్రీనివాస్, ముంజ ఉమేందర్, షాహిద్ పాషా, మైలారం రాము నియమితులయ్యారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు మధు మాట్లాడుతూ కాంగ్రెస్ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ, క్షేత్ర స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. నూతన కమిటీ సభ్యులంద రికీ శుభాకాంక్షలు తెలియజేస్తూ, పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేస్తామని తెలిపారు.

## బాంబ్ సేఫ్ రాష్ట్ర మహాసభల కరపత్రం ఆవిష్కరణ

జగిత్యాల, ఆగస్టు 30,ప్రజాజ్యోతి: జిల్లా కేంద్రంలోని స్థానిక తహసీల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాంబ్ సేఫ్ రాష్ట్ర మహా సభల కరపత్రం ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా బాంబ్ సేఫ్ రాష్ట్ర



కార్యదర్శి రే వెల్లి రవీందర్ మాట్లాడుతూ 2027 జనగణనలో 60 శాతం ఉన్న బీసీ లను చేర్చాలని డిమాండ్ చేశారు.మేధావులు,విద్యావంతులు ,అన్ని వర్గాల ప్రజలు రాష్ట్ర మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వీర శైవ సమాజం జిల్లా అధ్యక్షుడు కంది కైలాసం,సీనియర్ సిటిజెన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,డిక్కీ జిల్లా కో ఆర్డినేటర్ నల్ల శ్యామ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, మారెల్లి బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పద్మశాలి సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

మేడిపల్లి, ఆగస్టు 30 ప్రజా జ్యోతి:



మేడిపల్లి మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పద్మశాలి సంఘం అధ్యక్షుడుగా పోతు గణేష్, ఉపాధ్యక్షుడుగా గోస్కి మధు, కార్యదర్శిగా చిరుమల వజ్రలింగం, సహాయ కార్యదర్శిగా పోట్టవతిని రవికుమార్, కోశాధికారిగా దాసరి బలరాం ఎన్నికయ్యారు.

ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడు పోతు గణేష్ మాట్లాడుతూ, పద్మశాలి సంఘం అభివృద్ధికి, సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తానని, సంఘాన్ని మరింత బలోపేతం చేస్తూ, పద్మశాలి కులస్తుల ఐక్యతకు తన వంతు కృషి చేస్తానని తెలిపాడు. అనంతరం పద్మశాలి సంఘం సభ్యులు నూతన కార్యవర్గాన్ని అభినందించారు.

## కొనరావుపేట మండల గౌడ యువజన సంఘం నూతన కమిటీ నియామకం

కొనరావుపేట, ఆగస్టు.30(ప్రజాజ్యోతి): తెలంగాణ గౌడ యువజన సంఘం కోనరావుపేట మండల కమిటీని నూతనంగా నియమించారు. ఇందులో అధ్యక్షులుగా వట్టిమల్ల గ్రామానికి



చెందిన గొల్లపల్లి సాయికుమార్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పల్లిమక్త గ్రామానికి చెందిన జాగిరి కిరణ్ గౌడ్, ప్రవీణ్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా సింగం నరేందర్,లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు అబ్బసాని సందీప్ గౌడ్ ,తెలిపారు. మండల కేంద్రంలో నిర్వహించిన యువజన గౌడ సంఘం సమావేశంలో ఎన్నిక జరిగిందని సంఘం అభివృద్ధికి యువత ఐక్యతకు కృషి చేస్తారని నమ్మకంతో ఆయనను ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా నూతన ఉపాధ్యక్షులు కిరణ్ గౌడ్, మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఉపాధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర అధ్యక్షులు నరేష్ గౌడ్, జిల్లా టీం సభ్యులు శ్రీకాంత్ గౌడ్, కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కులస్తుల సమస్యల పరిష్కారానికి యువతను చైతన్యపరిచేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం సభ్యులు ఆయనకు శాలువా కప్పి పూలదండలతో ఘనంగా సన్మానించారు.

# తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద తారు రోడ్డు పనులకు శంకుస్థాపన

### రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మాణం..

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30 (ప్రజాజ్యోతి ): తీగలగుట్టపల్లి రైల్వే స్టేషన్ వద్ద రోడ్డు సౌకర్యం సరిగా లేక స్థానిక ప్రజలు, ప్రయాణికులు, వాహన దారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు పరిష్కారం చూపేందుకు కరీంనగర్ నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. ఇందులో భాగంగా తీగలగుట్టపల్లి రైల్వే గేట్ వద్ద రూ.33 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న తారు రోడ్డు పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. తీగలగుట్టపల్లి రైల్వే గేట్ నుంచి ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తుండగా, సరైన రోడ్డు సౌకర్యం లేక ముఖ్యంగా వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని స్థానికులు మేయర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై స్పందించిన మేయర్ సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులతో మాట్లాడి రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

అయితే రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధులు అందుబాటులో లేవని ఆర్అండ్‌బీ అధికారులు తెలపడంతో, ప్రజలు మరింతకాలం ఇబ్బందులు పడకుండా మున్సిపల్ సాధారణ నిధుల (MGF) నుంచి రూ.33 లక్షలు కేటాయించి తారు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా మేయర్ కొలగాని శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో సేతుబంధన్ పథకం కింద ఆర్ఓబీ నిర్మాణానికి దాదాపు రూ.150 కోట్ల నిధులు మంజూరు చేయించారని తెలిపారు. ఆ నిధులతో చేపట్టిన ఆర్ఓబీ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని



పేర్కొన్నారు.

కరీంనగర్ నగర అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం నుంచి భారీగా నిధులు తీసుకువచ్చి మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు బండి సంజయ్ కుమార్ కృషి చేస్తున్నారని తెలిపారు. నగర ప్రజలకు మెరుగైన మౌలిక వసతులతో పాటు సౌకర్యవంతమైన రవాణా వ్యవస్థను అందించడమే నగరపాలక సంస్థ ప్రధాన లక్ష్యమన్నారు.తీగలగు ట్టపల్లి రైల్వే గేట్ వద్ద తారు రోడ్డు నిర్మాణం పూర్తయితే రైల్వే స్టేషన్‌కు వచ్చే ప్రయాణికులతో పాటు స్థానిక ప్రజలు, ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, ఇతర వాహనదారులకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని మేయర్ పేర్కొన్నారు. నగరంలోని ప్రతి డివిజన్‌లో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపడుతు న్నామని తెలిపారు.రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, అభివృద్ధి పనుల్లో నాణ్యత విషయంలో రాజీపడకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నగరపాలక సంస్థ వద్ద అందుబాటులో ఉన్న నిధులను సమర్థవంతంగా వినియోగిస్తూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని మేయర్ తెలిపారు. ప్రజల నుంచి వచ్చే సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించినందుకు స్థానిక ప్రజలు మేయర్ కొలగాని శ్రీనివాస్‌కు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్య పరిష్కారానికి మేయర్ తీసుకున్న చొరవను అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, కార్పొరేటర్లు సాదినేని లావణ్య మునిందర్, భారీ అపర్ణ జితేందర్, మున్సిపల్ అధికారులు, రైల్వే అధికారులు, స్థానిక ప్రజలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో నీట్ పీజీ పరీక్ష ప్రశాంతం

### పరీక్ష రాసిన 1471 మంది.. 34 మంది గైర్హాజరు

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 30( ప్రజాజ్యోతి ): జిల్లాలో నిర్వహించిన నీట్ పీజీ –2026 పరీక్ష ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసింది.పరీక్ష నిర్వహణను ఆదివారం కలెక్టర్ చిత్రా మిశ్రా, పోలీస్





కమిషనర్ గౌష్ ఆలం సంయుక్తంగా పర్యవేక్షించారు. జిల్లాలోని తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో పరీక్షా కేంద్రాలను సందర్శించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్ ఏర్పాట్లు, భద్రతా చర్యలను పరిశీలిం చారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల ప్రవేశం, భద్రతా తనిఖీలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ, బయోమెట్రిక్ ధృవీకరణ, తాగునీరు, విద్యుత్ సరఫరా, వైద్య సదుపాయాలు, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలను సమీక్షించారు.పరీక్ష సజావుగా జరిగేలా పోలీసు శాఖ ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయగా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా చర్యలు చేపట్టారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో ప్రశాంత వాతావరణం నెలకొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేశాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ నీట్ పిజి పరీక్ష నిర్వహణలో భాగస్వాములైన అన్ని శాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయడం వల్ల నీట్ పరీక్ష విజయవం తంగా పూర్తయిందని తెలిపారు. పరీక్ష సజావుగా సాగేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేపట్టామని చెప్పారు.పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ పరీక్ష పారదర్శక నిర్వహణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలు చేపట్టామని, విద్యార్థులు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పరీక్షలు రాసేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు.జిల్లాలోని మొత్తం 7 పరీక్షా కేంద్రాల్లో 1505 మంది అభ్యర్థులకు గాను 1471 మంది హాజరుకాగా, 34 మంది గైర్హాజరయ్యారు.పరీక్ష నిర్వహణలో జిల్లా విద్యాశాఖ అధికారులు, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లు, పోలీసు అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరై శుభాకాంక్షలు తెలిపిన మాజీమంత్రి ఈశ్వర్

ధర్మారం, ఆగస్టు 30(ప్రజా జ్యోతి): ధర్మారం మండలం పత్తిపాక గ్రామ వాస్తవ్యులు, మాజీ సర్పంచ్ బద్దం సుజాత–రవీం



దర్ రెడ్డి దంపతుల నూతన గృహప్రవేశ మహోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ శుభకార్యానికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథిగా హాజరై,సత్యనారాయణ స్వామి వద్ద టెంకాయ కొట్టి, అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించారు.నూతన గృహాన్ని సందర్శించి దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ నూతన గృహంలో బద్దం సుజాత–రవీం దర్ రెడ్డి దంపతులు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏనుగు రవీందర్ రెడ్డి,నంది మేడారం సింగిల్ విండో చైర్మన్ ముత్యాల బలరాం రెడ్డి,బిఆర్ఎస్ నాయకులు గుర్రం.మోహన్ రెడ్డి,మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ గూడూరి లక్ష్మణ్,నాయకంపల్లితండా సర్పంచ్ శేనేని రవి,మాజీ ఉపసర్పంచ్ బండారి. శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ బద్దం.అజయ్ పాల్ రెడ్డి,బద్దం.నరసింహారెడ్డి,బద్దం. లింగారెడ్డి,నోముల. రాజిరెడ్డి,మేన్నేని రాంబాబు, కోయడ. రవీందర్ గౌడ్,కోల.శ్రవణ్,ఉప్పు. రాజయ్య కుటుంబ సభ్యులు,బంధుమి త్రులు, గ్రామ ప్రముఖులు పాల్గొని నూతన దంపతులకు అభినందనలు తెలియజే శారు.

## తరాల మధ్య పేదరికానికి బాల్యవివాహాలే కారణం

### చిన్న వయసులో పెళ్లితో మహిళలకు తీవ్ర నష్టం

### చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్

పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 30 ప్రజా జ్యోతి: చిన్న వయసులో వివాహం చేసుకున్న వారిలో గృహహింస అధికంగా ఉంటోందని, బాల్యవివాహాల కారణంగా తరత



రాలుగా పేదరికం కొనసాగుతోందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అన్నారు. బాల్యవివా హాలు సమాజంలో మహిళలను అట్టడుగు స్థాయిలో ఉంచేందుకు దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. శనివారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యాసంస్థల్లో అధినేత ఎల్లంకి శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించిన సామాజిక చైతన్య సదస్సులో డాక్టర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల నివారణకు రూపొందించిన ఏడు పోస్టర్లను ఆవిష్కరించారు. డాక్టర్ అశోక్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండని బాలికకు, 21 సంవత్సరాలు నిండని బాలుడికి వివాహం చేయడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. బాల్యవివాహాలకు పాల్పడే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకునే అవకాశం ఉందని హెచ్చరించారు.

బాల్యవివాహాలపై ప్రతి ఒక్కరూ తమ కుటుంబాల్లో, సంబంధిత కుల సంఘాల్లో అవగాహన కల్పించాలని కోరారు. చిన్న వయసులో గర్భధారణ, కుటుంబంలో ప్రధాన బాధ్యతలు చేపట్టాల్సి రావడం వల్ల బాలికలు వ్యక్తిగతంగా, సామాజికంగా తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శిశు మరణాలు, బాల్య మరణాలు, ప్రసవ సమయంలో తల్లులు మృత్యువాత పడటం వంటి సమస్యలకు బాల్యవివాహాలు కూడా కారణమవుతున్నాయని తెలిపారు. గాయత్రి విద్యాసంస్థల అధినేత ఎల్లంకి శ్రీనివాసులు మాట్లాడుతూ తమ పరిశీలనలో బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల్లో బాల్యవివాహాల సంఖ్య అధికంగా ఉన్నట్లు గుర్తించామని తెలిపారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు సామాజిక చైతన్యం అవసరమన్నారు. కార్యక్రమంలో గాయత్రి విద్యాసంస్థల డైరెక్టర్ ఎల్లంకి రజనీదేవి, పులి విజయ్, మహేందర్, సుమన్, స్వరాజ్ టీవీ అధినేత రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా మండల నూతన రెడ్డి సంగ కార్యవర్గం

ఇల్లంతకుంట ఆగస్టు 30(ప్రజా జ్యోతి) రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల రాజాబహుధూర్ వెంకట్ రాంరెడ్డి రెడ్డి సంఘం ఎనికలు ఆదివారం రోజు ప్రైవేట్ ఫంక్షన్ లో రెడ్డి సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు కంకణాల శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యాతిదిగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండరపు కృష్ణారెడ్డి హాజరై సంగ సభ్యుల



ఆమోదంతో నూతన మండల రెడ్డి సంగ కార్యవర్గం ను ఎకగ్రివంగా ఆమోదించారు అధ్యక్షులుగా ఉమ్మంతుల మహిపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గా గడ్డం రవీందర్ రెడ్డి ఉపాధ్యక్షులుగా చిలువేరు సంతోష్ రెడ్డి పారుపల్లి దేవేందర్ రెడ్డి బూంపెల్లి రవీందర్ రెడ్డి జాయింట్ సెక్రటరీ లుగా కంది శ్రీనివాస్ రెడ్డి కేతిరెడ్డి మల్లారెడ్డి సత్యనారాయణ రెడ్డి కోశాధికా రిగా అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి కార్యవర్గ సభ్యులు గా పండుగ ఎల్లారెడ్డి బోద కమలాకర్ రెడ్డి సంజీవ రెడ్డి రవీందర్ రెడ్డి సురేందర్ రెడ్డి శ్రీకాంత్ రెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండరపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంగ అభివృద్ధికి కృషి చేయాలని జిల్లాలోనే ఇల్లంతకుంట మండల రెడ్డి సంఘాన్ని మొదటి స్థానంలో నిలపాలని అన్నారు సెప్టెంబర్ 8న ఇందిరాపార్క్ వద్ద తలపెట్టిన నిరసన ధర్నాను విజయవంతం చేయాలన్నారు నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ సంగభవననికి తనవంతుగా పదిలక్షల రూపాయలు భవనం కోసం విరాళంగా అందజేస్తున్నట్లు. ప్రకటించారు ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు తుంకుంట రాజేందర్ రెడ్డి కట్ట నరసింహ రెడ్డి వివిధ గ్రామాల అధ్యక్షులు పాల్గొన్నారు

# నీట్-పీజీ పరీక్షా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

### పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు.. ట్రాఫిక్ నిర్వహణకు ప్రత్యేక చర్యలు

పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 30 ప్రజా జ్యోతి: పెద్దపల్లి పట్టణంలో ఆదివారం నిర్వహించిన నీట్–పీజీ 2026 పరీక్షల సందర్భంగా రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, పెద్దపల్లి డీసీపీతో కలిసి ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పోలీసు బందోబస్తు, భద్రతా ఏర్పాట్లను పరిశీలిం చారు. పరీక్షకు హాజరైన అభ్యర్థుల సంఖ్య, కేంద్రంలో చేపట్టిన భద్రతా చర్యలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా తరలించేందుకు తీసుకోవా ల్సిన జాగ్రత్తలపై అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పెద్దపల్లి జోన్ పరిధిలో మూడు పరీక్షా కేంద్రాల్లో నీట్–పీజీ పరీక్షలు నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. పెద్దపల్లి మండలం పెద్దకల్వల లోని మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల, పెద్దప ల్లిలోని బండారికుంట సమీపంలోని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని జేఎన్‌టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో



పరీక్షలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. అభ్యర్థులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ట్రాఫిక్ నిర్వహణతో పాటు పటిష్ఠమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ముగిసిన అనంతరం ప్రశ్నపత్రాలు, ఇతర పరీక్షా సామగ్రిని సురక్షితంగా గమ్యస్థానాలకు తరలించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు. ప్రస్తుతం అన్ని పరీక్షా కేంద్రాల్లో ప్రశాంత వాతావరణం నెలకొని ఉందని, అభ్యర్థులు ఎలాంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని పోలీస్ కమిషనర్ కోరారు.

## కొత్తూరులో 11 కెవి
# విద్యుత్ లైన్ సమస్యకు పరిష్కారం

**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి)** ఎన్నో సంవత్సరాలుగా 11 కెవి విద్యుత్ వైర్లు, ఇంటి మీద నుంచి ఉండటంతో సమస్యను కొత్తూరు గ్రామస్తులు స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ వారి దృష్టికి తీసుకెళ్లినారు. ఈ సమస్యకు ఆమె ఆదివారం నూతన స్తంభాలు నిర్మించి, ఇంటి మీద విద్యుత్ వైర్లు లేకుండా,సమస్యలను పరిష్కరించి కొత్తూరు కాలనీవాసులకు అండగా నిలబడ్డారు. ఈ విధంగా చేయడం పట్ల గ్రామ సర్పంచ్ అయినంపూడి శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు ఆమెకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.



# నూతన వధూవరులకు మట్టా ఆశీర్వాదం



**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ పరిధిలోని జవహర్ నగర్ కు చెందిన దేవళ్ళ కృష్ణ,సుజాత వారి కుమార్తె దివ్య,రవితేజ ల వివాహ వేడుకలు,పట్టణ శివారులోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించి, అభినందించారు. ఆశీర్వదించిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్,గాదె చెన్నారావు, పట్టణ కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

# షార్ట్ ఫిలిం దర్శకుడు శివరామకృష్ణకు ఘన సన్మానం

**సత్తుపల్లి ఆగస్టు30(ప్రజా జ్యోతి)** షార్ట్ ఫిలిం దర్శకుడు,నటుడు మండల పరిధిలోని తుంబూరు గ్రామానికి చెందిన శివరామకృష్ణ కు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో షార్ట్ ఫిలిం విభాగంలో బెస్ట్ డైరెక్టర్, బెస్ట్ యాక్టర్ అవార్డు రావడం పట్ల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో,రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ఆయనను ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభ్యర్థికి బెస్ట్ డైరెక్టర్ గా,ఉత్తమ నటుడిగా అవార్డు రావడం సత్తుపల్లికే ఘనత దక్కిందని, భవిష్యత్తులో ఇంకా ఉన్నత స్థానాలకు వెళ్లి,ఎన్నో విజయాలు



సాధించి,సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలను పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రెహానా కమల్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, కాంగ్రెస్ అభిమానులు ఉన్నారు.

## బూడిదంపాడులో ముత్యాలమ్మకు
# భక్తితో బోనాలు సమర్పించిన గ్రామస్తులు

**రఘునాథపాలెం: ప్రజా జ్యోతి** రఘునాథపాలెం మండలం పరిధిలోని బూడిదంపాడు గ్రామంలో ఆదివారం గ్రామస్తులు ముత్యాలమ్మ తల్లికి భక్తిశ్రద్ధలతో బోనాలు సమర్పించారు. గ్రామస్థుల, ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, చీర, గాజులు సమర్పించారు. గ్రామదేవతలకు బోనాలు ఘనంగా నిర్వహించురు. బోనాల పండుగలో అమ్మవారి ఆరాధన, ఊరేగింపులలో కొన్ని ప్రత్యేక అంశాలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటాయి. మహిళలు అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. శ్రావణమాసంలో నిర్వహించి బోనాలు, ఈ సంవత్సరం వర్షాలు బాగా కురిసి పంటలు బాగా పండాలని ఆ తల్లిని గ్రామ పెద్దలువేడుకున్నట్లు తెలిపారు.





# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

★ జిల్లా కలెక్టర్ అంకిత్

**కొత్తగూడెం కలెక్టరేట్ ,ఆగస్టు 30 ,(ప్రజా జ్యోతి)** నేడు సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు ఉదయం 10గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభ మవుతుందన్నారు, అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం భద్రాచలంసబ్ కలెక్టర్ కార్యాలయంలో, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంలో, జిల్లాలోని అన్నీ మండల పరిషత్



కార్యాలయాలలో ప్రజావాణి నిర్వహించ బడుతుందని తెలిపారు. కావున ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# గణనాథుని నవరాత్రి ఉత్సవాలకు శ్రీకారం

**చర్ల, ఆగస్టు 30:(ప్రజా జ్యోతి):** చర్ల మండల కేంద్రంలోని గణేష్‌నగర్‌లో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలకు ఆదివారం వైభవంగా అంకురార్పణ చేశారు. వచ్చే నెల 14న నిర్వహించనున్న వినాయక చవితి నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని ఉదయం 10.55 గంటలకు సుముహూర్తంలో పసుపు



రాట వేసి పందిరి ముహూర్త కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ప్రముఖ పండితులు, మొగళ్లపల్లి రామాలయ అర్చకులు పెనుమర్తి సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలతో గణేష్‌నగర్‌లో భక్తిశ్రద్ధలు వెల్లివిరిశాయి. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గణేష్‌నగర్ ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొని గణనాథుడి ఆశీస్సులు పొందారు.

## సీతారామ ప్రాజెక్టు భూనిర్వాసితులకు
# ఎకరాకు 25 లక్షల పరిహారం అందించాలి

★రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు ★ భూ నిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ

★ కామేపల్లి మండల కేంద్రంలో భూ నిర్వాసితుల సదస్సు ప్రదర్శన

**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 30** కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితులకు ఎకరాకు 25 లక్షల రూపాయలు పరిహారం అందించాలని భూమి కోల్పోయిన ప్రతి రైతుకు రికార్డులతో సంబంధం లేకుండా పరిహారం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు భూనిర్వాసితుల సంఘం నేత దుగ్గి కృష్ణ అన్నారు ఆదివారం కామేపల్లి మండల కేంద్రంలో సీతారామ ప్రాజెక్ట్ భూనిర్వాసితుల సదస్సు అనంతరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన నిర్వహించారు ఈ సందర్భంగా బొంతు రాంబాబు కృష్ణ మాట్లాడుతూ 2017లో పోసేకరణ కోసం నోటికి కేసు ఇచ్చి భూ సర్వే చేసి 2020 లోనూ అవార్డు ప్రకటించి డబ్బులు మాత్రం రైతుల బ్యాంక్ ఎకౌంట్లకు 2026లో జమ చేస్తున్నారని రాష్ట్ర ప్రభుత్వం స్వయంగా ఈ కాలంలో రెండు సార్లు భూమి ధరలు సవరించి పెంపుదల చేసిందని ప్రభుత్వం పెంచిన ధరలు బహిరంగ మార్కెటు విలువ పరిగణలోకి తీసుకొని 2013 భూ సేకరణ చట్టం ప్రకారం రైతులకు న్యాయమైన పరిహారం అందించాలని ఎకరాకు 25 లక్షల తక్కువ కాకుండా పరిహారం అందించడంతో పాటు **సాగు భూములకు ధరలు కల్పించడం సాగునీటి వనరులకు సమకూర్చడం చేయాలని డిమాండ్**





2020 అవార్డు ప్రకారం ఎగరాకు పది లక్షల 50వేల రూపాయలు రైతుల బ్యాంక్ ఎకౌంట్లకు ప్రభుత్వం పరిహారం చేస్తుందని అవార్డు రద్దుచేసి ప్రస్తుతం మార్కెట్ విలువ ప్రకారం పెరిగే అవార్డు ప్రకటించాలని డిమాండ్ చేశారు గత ఆరు సంవత్సరాల నుంచి సాగు భూములు రైతుల యజమాన్య హక్కులు కోల్పోవడంతో రైతుబంధు రైతు భరోసా పంట రుణమాఫీ లాంటి పథకాలు కూడా వర్తించద రైతులు ఆర్థికంగా నష్టపోయారని ఆరు సంవత్సరాల కాలంలో ప్రభుత్వం విడుదల చేసిన రైతుబంధు రైతు భరోసా రుణమాఫీ డబ్బులు కూడా భూనిర్వాసితులకు అందించాలని డిమాండ్ చేశారు వాళ్ళు రైతులు మాట్లాడుతూ తమ సాగు భూముల్లో ఉన్న సర్వే సరిహద్దు రాళ్లకు ప్రస్తుతం కాలువ డిజైన్ చేసి దానికి వ్యత్యాసం ఉందని అవార్డు ప్రకటించిన భూమి కంటే ఎక్కువ భూమి కాలువలను త్రవ్వకం కింద పోయే అవకాశం ఉందన్నారు అనేక గ్రామాల్లో గిరిజన బీదల సాగు చేసుకున్న తోడు భూములకు ఇంకా పరిహారం అందించలేదని సదస్సులో మాట్లాడారు సాగు భూముల్లో బావి బోర్లు మోటర్లు పైపులైన్లకు తోటలకు సరైన పరిహారం అందించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో టేకుల తండా సర్పంచ్ రెడ్డి షరీఫ్ సామరాంరెడ్డి బాదావత్ శ్రీనివాస్ రమేష్ హరిజ సింగం వెంకన్న కళావతి జట్ల వీరయ్య తోపాటు వందలాది మంది రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అర్ధరాత్రి ఇసుక లారీ పట్టివేత

**అశ్వరావుపేట ప్రజా జ్యోతి ఆగస్టు 30** అశ్వరావుపేట, ప్రజా జ్యోతి : ఇసుక అక్రమ రవాణాపై ప్రజా జ్యోతి వరుస కథనాల ప్రభావమా? శనివారం అర్ధరాత్రి గణేష్ పాడ్ సమీపంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్నట్లు అనుమానిస్తున్న ఓ టిప్పర్‌ను స్పెషల్ బ్రాంచ్ పోలీసులు పట్టుకున్న ఘటన ఇప్పుడు స్థానికంగా తీవ్ర చర్చకు దారితీసింది.

అర్ధరాత్రి సమయంలో స్పెషల్ బ్రాంచ్ పోలీసులకు కనిపించిన ఇసుక టిప్పర్... ఇదే మార్గాల్లో నిరంతరం విధులు నిర్వహిస్తున్న స్థానిక పోలీసులకు ఎందుకు కనిపించలేదన్న ప్రశ్న ప్రజల నుంచి వినిపిస్తోంది. ఇసుక అక్రమ రవాణాపై తరచూ ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో ఈ ఘటన మరిన్ని అనుమానాలకు తావిస్తోంది.

**స్పెషల్ బ్రాంచ్‌కు సమాచారం... స్థానిక పోలీసులకు లేదా?**

గణేష్ పాడ్ ప్రాంతంలో అర్ధరాత్రి ఇసుక టిప్పర్‌ను స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది గుర్తించి పట్టుకోవడం సంచలనంగా మారింది. అయితే ఇసుక రవాణా జరిగే మార్గాలపై స్థానిక పోలీసులకు ముందస్తు సమాచారం ఎందుకు అందలేదనే ప్రశ్న తలెత్తుతోంది.

**పట్టుకున్నది ఒక్కటేనా... ఇంకా ఎన్ని వాహనాలు?**

అక్రమ ఇసుక రవాణా ఒక్క టిప్పర్‌కే పరిమితమా? లేక రాత్రి వేళల్లో మరిన్ని వాహనాలు ఇసుకను తరలిస్తున్నాయా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సంబంధిత శాఖలు ఈ అంశంపై సమగ్ర విచారణ జరిపి, పట్టుబడిన వాహనం ఎక్కడి నుంచి ఇసుకను తీసుకొచ్చింది, ఎక్కడికి తరలిస్తోంది, అనుమతులు ఉన్నాయా లేదా అనే వివరాలను ప్రజలకు వెల్లడించాల్సిన అవసరం ఉంది.

**లోకల్ పోలీసులపై ప్రశ్నల వర్షం**

స్పెషల్ బ్రాంచ్ పోలీసులు అర్ధరాత్రి వెళ్లి టిప్పర్‌ను గుర్తించగలిగితే, స్థానికంగా నిత్యం పెట్రోలింగ్ నిర్వహించే పోలీసులకు ఇలాంటి అక్రమ రవాణా ఎందుకు కనిపించడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై స్థానిక పోలీసుల నిఘా వ్యవస్థ ఎంత మేర పనిచేస్తోందన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. "అర్ధరాత్రి స్పెషల్ బ్రాంచ్‌కు కనిపించిన ఇసుక టిప్పర్... లోకల్ పోలీసుల కళ్లకు ఎందుకు కనిపించలేదు?" ఇసుక అక్రమ రవాణా వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. పట్టుబడిన టిప్పర్‌కు సంబంధించిన పూర్తి వివరాలతో పాటు, రవాణాలో నిబంధనల ఉల్లంఘన జరిగి ఉంటే బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

**బాక్స్ ఐటెమ్**

**ప్రజా జ్యోతి ప్రశ్నిస్తోంది..**

అర్ధరాత్రి టిప్పర్ ఎక్కడి నుంచి వచ్చింది?

ఇసుకకు చట్టబద్ధమైన అనుమతులు ఉన్నాయా?



స్పెషల్ బ్రాంచ్‌కు దొరికిన వాహనం లోకల్ పోలీసులకు ఎందుకు దొరకలేదు?

ఇదే మార్గంలో గతంలో కూడా ఇసుక రవాణా జరిగిందా?

పట్టుబడిన ఘటనపై ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు?

ఇసుక దందాపై నిజాలు వెలుగులోకి రావాలంటే సమగ్ర విచారణ తప్పనిసరి. ప్రజా జ్యోతి ఈ వ్యవహారంపై నిఘా కొనసాగిస్తుంది...

## బాసిత్ నగర్ గ్రామంలో
# అద్వానంగా మారిన రోడ్డును వెంటనే నిర్మించాలి

★ గ్రామంలో వెళ్లే ప్రధాన రహదారి అద్వానంగా ఉన్నదని ప్రజల ఆందోళన

**కామేపల్లి ప్రజా జ్యోతి ఆగస్టు 30** కామేపల్లి మండలంలోని బాసిత్ నగర్ గ్రామపంచాయతీ ప్రధాన రహదారి పొలం మాదిరిలా అద్వానంగా తయారైందని వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని సిపిఎం మండల కమిటీ సభ్యులు బాదావత్ శ్రీను డిమాండ్ చేశారు. ప్రధాన రహదారి కావడంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నడవటానికి కూడా బురద మయంగా ఉండటంతో ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో రహదారి మొత్తం బురదమయంగా మారడంతో గ్రామ ప్రజలు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన తెలిపారు గ్రామపంచాయతీ కార్యదర్శి పాలకమండలి స్పందించి తక్షణమే రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు రోడ్డు సమస్యను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తే గ్రామ ప్రజలను



సమీకరించి దీక్షలు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని బాధావత్ శ్రీను హెచ్చరించారు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు.

# కోటమ్మతల్లి సన్నిధిలో మాజీ ఎమ్మెల్యే తాటి



**ములకలపల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** మండలంలోని నరసాపురం గ్రామంలో మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు ఆదివారం పర్యటించారు. ఈ



సందర్భంగా గ్రామంలోని కోటమ్మతల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మరీదు చెన్నారావు--హైమావతి దంపతుల కుమారుడు రాంసురేష్, అశ్విని వివాహ వేడుకలో తాటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, నూతన వస్త్రాలను అందజేశారు. వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మరీదు నాగు, రాజారావు, మోహన్‌రావు, యర్రగొర్ల చెన్నారావు, మరీదు చెన్నారావు, ప్రసాద్, పామర్తి హరిబాబు, కుటుంబ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సమస్యలపై 48 గంటల దీక్ష

**చర్ల, ఆగస్టు 30 :(ప్రజా జ్యోతి):** సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్న 48 గంటల రిలే నిరాహార దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను గొండ్వాన



సంక్షేమ పరిషత్ నాయకులు ఆదివారం పెద్దమిడిసిలేరు గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గొండ్వాన సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు బీరబోయిన శేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గొంది లీల ప్రసాద్ మాట్లాడుతూ సెప్టెంబర్ 1, 2 తేదీల్లో నిర్వహించనున్న 48 గంటల రిలే నిరాహార దీక్షలో ఆదివాసీ యువతీ యువకులు, నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జీవో నంబర్ 3 స్థానంలో కొత్త జీవోను తీసుకువచ్చి రాష్ట్ర అసెంబ్లీలో చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐటీడీఏ పరిధిలో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేసి గిరిజన నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టు కింద దుమ్ముగూడెం, చర్ల మండలాల్లోని ప్రభుత్వ భూములకు ఎల్‌టీఆర్ 1/70 చట్టానికి విరుద్ధంగా గిరిజనేతరులకు లక్షల రూపాయల నష్టపరిహారం అందిన వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.అనంతరం సంఘ నాయకులు, కార్యకర్తలు కలిసి 48 గంటల దీక్షకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఇర్ప అంజిబాబు, మండల ప్రధాన కార్యదర్శి కాయం శ్రీనివాస్, బీరబోయిన జగపతి, బెండబోయిన కౌశిక్, కుర్సం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# శిరీష మృతిపై సమగ్ర దర్యాప్తు చేయాలి

కుటుంబానికి న్యాయం జరిగేలా

ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే తాటి

**ములకలపల్లి ఆగస్టు 30 (ప్రజాజ్యోతి):** మండలంలోని చౌటుగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి శిరీష హైదరాబాద్ తుక్కు గూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా విధులు నిర్వహిస్తూ అనుమానాస్పద స్థితిలో మృతి



చెందడంపై మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. శిరీష మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఘటనకు ముందు, అనంతరం చోటుచేసుకున్న పరిణామాలపై లోతుగా విచారణ చేపట్టి మృతికి అసలు కారణాన్ని నిగ్గు తేల్చాలని అన్నారు. దర్యాప్తులో ఎవరైనా బాధ్యులుగా తేలితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉద్యోగం కోసం స్వగ్రామానికి దూరంగా వెళ్లిన ఆదివాసి యువతి అనుమానాస్పదంగా మృతి చెందడం ఆందోళన కలిగించే విషయమని తాటి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో వారి భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. శిరీష కుటుంబం తీవ్ర విషాదంలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం వారికి అండగా నిలవాలని కోరారు. శిరీష మృతికి సంబంధించిన అనుమానాలను నివృత్తి చేసి కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని తాటి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# పదవుల కోసం హరీష్ రావు నీచ రాజకీయాలు

## కేసీఆర్‌పై సైతం హరీష్ క్షుద్రపూజలు

## మంత్రి పొంగులేటి సంచలన ఆరోపణలు

తెలంగాణలో మంత్రి పొంగులేటి వర్సెస్ బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీష్ రావు అన్నట్లుగా విమర్శలు, ఆరోపణలు కొనసాగుతున్నాయి. తనపై ఆరోపణలు చేయడంతో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు హరీష్ రావుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పదవులు, స్వార్థ ప్రయోజనాల కోసం హరీష్ రావు ఎంత నీచానికైనా దిగజారతారని తెలంగాణ ప్రజలందరికీ స్పష్టంగా తెలుసని అన్నారు. గతంలో యువకులను రెచ్చగొట్టి శవ రాజకీయం చేశారని, ఆ తర్వాత మంత్రి పదవిని అడ్డుపెట్టుకుని అనైతికంగా ఆసుపత్రులతో పాల వ్యాపారాలు నడిపారని ఆరోపించారు. సొంత పార్టీని కబ్జా చేసేందుకు



కేసీఆర్‌పై క్షుద్రపూజలు చేయించారంటూ స్వయంగా ఆయన కుమార్తె కవిత చేసిన వ్యాఖ్యలను గుర్తుచేస్తూ, హరీష్ రావు వ్యక్తిత్వం ఎలాంటిదో ఇది స్పష్టం చేస్తోందన్నారు. తనపై ఉన్న అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు, ప్రతిరోజూ పెయిడ్ సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు చేస్తూ రాజకీయ పబ్బం గడుపుకోవడానికి హరీష్ రావు ప్రయత్నిస్తున్నారని మంత్రి పొంగులేటి మండిపడ్డారు. ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణ ప్రజలు ఆయన మాటలను నమ్మరని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ధరణి పేరుతో జరిగిన దొరల దోపిడిని ఖచ్చితంగా బయటకు తీస్తామని, ఇందిరమ్మ ఇళ్లు నిర్మించి పేదల సొంతింటి కలను నెరవేరుస్తూ గుడిసెలు లేని తెలంగాణను నిర్మించి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు మంచి పరిపాలన అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. బీఆర్ఎస్ నేత హరీష్ రావు చేసే కుట్రలు ఈ సంకల్పాన్ని అడ్డుకోలేవని స్పష్టం చేశారు. ఎన్ని అపవాదులు మోపినా కాంగ్రెస్ ప్రభుత్వం తన సంక్షేమ, అభివృద్ధి లక్ష్యాల నుంచి వెనక్కి తగ్గదని తేల్చి చెప్పారు.

# యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి

### పీఎం స్వనిధి లబ్దిదారుల్లో 46 శాతం మంది మహిళలే

### మిషన్ శక్తిశాట్ ద్వారా వేలాది మందికి అవకాశాలు

### 137వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ

దేశ యువతుల కలలు భూమిని దాటి అంతరిక్షంలోకి దూసుకుపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. మిషన్ శక్తిశాట్ ద్వారా ప్రపంచవ్యాప్తంగా వేలాది మంది ఆశావహ బాలికలను భారత్ ఏకం చేస్తుండటం గర్వంగా ఉందన్నారు. ఈ చారిత్రక కార్యక్రమం 108 దేశాలకు



చెందిన 12,000 మంది విద్యార్థినులకు ఉపగ్రహ సాంకేతికతలో నైపుణ్యం సాధించడానికి, అంతరిక్ష ఆవిష్కరణలలో కొత్త సరిహద్దులను ఆవిష్కరించడానికి అవకాశాన్ని అందిస్తుందని పేర్కొన్నారు. ఆదివారం ప్రసారమైన 137వ 'మన్ కీ బాత్' ఎపిసోడ్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. దేశ ఆర్థిక వ్యవస్థలో మహిళల పాత్ర పెరుగుతోంది. పీఎం స్వనిధి స్కీమ్ లక్షలాది మంది మహిళలకు ఊతమిస్తోంది. ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు లక్షలాది మహిళలు నగరాలు, పట్టణాల వీధుల్లో తమ పనులతో బిజీగా ఉంటారు. కొందరు కూరగాయలు, కొందరు పండ్లు అమ్ముతారు. కొందరు టీ స్టాల్స్ నిర్వహిస్తారు. మరికొందరు పువ్వులు, దీపాలు, పూజా సామగ్రి అమ్ముతారు. చాలాసార్లు కొద్దిపాటి పెట్టుబడి కొరత వారి వ్యాపారాన్ని ముందుకు సాగకుండా అడ్డుకుంటుంది. కానీ ఇప్పుడు లక్షలాది మంది తల్లులు, సోదరీమణులు పీఎం స్వనిధి పథకం ద్వారా కొత్త బలాన్ని పొందుతున్నారు. చిన్న, వీధి వ్యాపారులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు తీసుకొచ్చిన 'పీఎం స్వనిధి' పథకం లబ్ధిదారులలో దాదాపు 46 శాతం మంది మహిళలే ఉన్నారు. అంటే దేశవ్యాప్తంగా సుమారు 35 లక్షల మంది మహిళలు ఈ పథకం ద్వారా తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకుంటున్నారు. అందుకు ఉత్తర్‌ప్రదేశ్‌లోని గాజియాబాద్‌కు చెందిన బబితా శర్మ చక్కని ఉదాహరణ. బబిత గతంలో పూజా సామగ్రిని విక్రయించే ఒక చిన్న స్టాల్‌ను ఏర్పాటు చేశారు. పీఎం స్వనిధి పథకం ద్వారా ఆమెకు ఆర్థిక సహాయం లభించిందని అన్నారు. దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్న దేశభక్తి స్ఫూర్తిని 'మన్ కీ బాత్'లో మోదీ హైలైట్ చేశారు. హర్‌ఘర్ తిరంగా ప్రచారం విజయవంతమవ్వడంతో ఆగస్టు నెల ప్రత్యేకంగా నిలిచిందని తెలిపారు. "జాతీయ చేనేత దినోత్సవం, క్విట్ ఇండియా ఉద్యమ వార్షికోత్సవం కారణంగా ఆగస్టు నెల చాలా ప్రత్యేకంగా మారింది. స్వాతంత్ర్య దినోత్సవం, జాతీయ అంతరిక్ష దినోత్సవం వంటి సందర్భాలు ప్రతి పౌరుడిలో గర్వాన్ని నింపాయి. హర్ ఘర్ తిరంగా ప్రచారం ఈ దేశభక్తి భావనను మరింత బలపరిచింది. అదే సమయంలో వందేమాతరం 150వ వార్షికోత్సవం ఈ సంవత్సరాన్ని మరింత విశేషమైనదిగా చేసింది. ఫిజీలోని సువాలో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఆసియా, ఆఫ్రికా, ఐరోపా ఖండాల్లోని భారత రాయబార కార్యాలయాలు, అమెరికాలో భారత త్రివర్ణ పతాకం రెపరెపలాడింది" అని మోదీ స్పష్టం చేశారు. అలాగే భారత్‌ను డ్రగ్స్ రహితంగా మార్చాలని నరేంద్ర మోదీ దేశ పౌరులకు పిలుపునిచ్చారు. మాదకద్రవ్యాల దుర్వినియోగం ముప్పు నుంచి దేశాన్ని విముక్తి చేయడానికి, యువతకు మంచి భవిష్యత్తును నిర్మించడానికి కలిసి పనిచేయాలని ప్రజలను కోరారు. మాదకద్రవ్యాల వ్యసనం పర్యావసానాలు కేవలం ఒక వ్యక్తిని మాత్రమే కాకుండా మొత్తం కుటుంబం, సమాజంపై పడతాయని చెప్పారు. వికసిత్ భారత్ కోసం నషా ముక్త్ యువ ప్రచారం ప్రస్తుతం దేశవ్యాప్తంగా ఊపందుకుంటోందన్నారు. దేశ యువత ఆరోగ్యం, సంతోషం, ఉజ్వల భవిష్యత్తు కోసం ఇది ప్రజలందరి సమష్టి సంకల్పమని అన్నారు.

# తెలంగాణలో 42 రైల్వే స్టేషన్ల అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి..

సమయంలో పూర్తి చేయాలని సూచనలు చేశారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని 42 రైల్వే స్టేషన్‌లు ఏకకాలంలో అభివృద్ధి చేస్తున్నట్టు చెప్పారు. రూ.27 కోట్లతో వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. ప్రయాణికుల సౌకర్యార్థం క్యాంటీన్, ఎస్కలేటర్, 2 లిఫ్టులు, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని వివరించారు. ఈ సంవత్సరం చివరి నాటికి వికారాబాద్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని వెల్లడించారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని, ఆధునికీకరణ పనులు పూర్తైన తరువాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని స్పష్టం చేశారు. వికారాబాద్ రైల్వే స్టేషన్ ఆధునికీకరణలో భాగంగా.. ప్రయాణికుల సౌకర్యార్థం ఎస్కలేటర్, 2 లిఫ్టులు, క్యాంటీన్, దివ్యాంగులకు ఆధునిక వసతులు కల్పించడం జరుగుతుందని చెప్పారు. ఈ ఏడాది చివరి నాటికి రైల్వేస్టేషన్ అభివృద్ధి పనులు పూర్తి చేయటం జరుగుతుందన్నారు. వికారాబాద్ ప్రాంత అభివృద్ధికి రైల్వే కనెక్టివిటీ ఎంతో కీలకమని అన్నారు. ఆధునికీకరణ పనులు పూర్తయిన తర్వాత ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుతాయని కిషన్ రెడ్డి పేర్కొన్నారు. ఇక వరంగల్ రైల్వే స్టేషన్ సైతం త్వరలోనే అందుబాటులోకి రానుంది. వరంగల్ రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ రెండ్రోజుల క్రితం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా ప్రపంచ స్థాయి వసతులతో ఈ స్టేషన్‌ను ఆధునీకరిస్తున్నారు. ప్రయాణికులకు అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలు కల్పించడమే లక్ష్యంగా చేపడుతున్న ఈ పనుల పురోగతిపై ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా స్టేషన్ ప్రధాన



ప్రవేశ ద్వారం, రీ-డెవలప్‌మెంట్ పనులు, నూతనంగా నిర్మిస్తున్న వెయిటింగ్ హాళ్లు, ప్లాట్‌ఫారమ్‌ల విస్తరణను జీఎం క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఎస్కలేటర్లు, లిఫ్టులు, మెరుగైన లైటింగ్ వర్క్స్, పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడకూడదని స్పష్టం చేశారు. వరంగల్ చారిత్రక నగరమైనందున, స్టేషన్ రూపకల్పనలో స్థానిక కాకతీయ కళా వైభవాన్ని ప్రతిబింబించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నిర్ణీత గడువులోగా పనులన్నీ పూర్తి చేసి, ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్లను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రైల్వే డివిజనల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా, వరంగల్ రైల్వే స్టేషన్‌లో మరికొన్ని ఎక్స్‌ప్రెస్ ట్రైన్లకు హాల్టింగ్ ఇవ్వాలని స్థానిక ప్రజాప్రతినిధులు జీఎంను కోరగా.. అందుకు ఆయన సానుకూలంగా స్పందించారు.

# 'ఓలియ్ దరాజలీ దోస్తిలిక్' అవార్డు

మొదటిపేజీ తరువాయి..

ఈ గౌరవం దక్కింది. ఈ పురస్కారంతో, ప్రధాని మోదీ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక అంతర్జాతీయ పురస్కారాలు అందుకున్న భారత నేతగా తన రికార్డును మరింత పదిలం చేసుకున్నారు. ఇప్పటివరకు ఆయన 30కి పైగా ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ పురస్కారాలు, గౌరవ డాక్టరేట్లు అందుకున్నారు. గత జులైలోనే ఇండోనేషియా అధ్యక్షుడు ప్రబోవో సుబియాంటో ఆ దేశ అత్యున్నత పురస్కారం 'బింటాంగ్ ఆదిపుర్న'ను మోదీకి బహూకరించిన విషయం తెలిసిందే. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఉజ్బెకిస్థాన్ వెళ్లిన ప్రధాని మోదీకి తాష్కెంట్‌లో ఘన స్వాగతం లభించింది. అధ్యక్షుడు మిర్జియోయెవ్ స్వయంగా మోదీకి స్వాగతం పలికారు. అనంతరం ఇరు నేతల మధ్య ప్రతినిధుల స్థాయి చర్చలు జరిగాయి. ఈ సమావేశంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా, ప్రధాని మోదీ ఓ ప్రత్యేక యోగా సెషన్‌ను వీక్షించారు. ఉజ్బెకిస్థాన్‌కు చెందిన 52 మంది యోగా అభ్యాసకులు ఇందులో పాల్గొన్నారు. వారి ప్రదర్శనను ప్రశంసించిన మోదీ, ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్నందుకు అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు. 'ఉజ్బెకిస్థాన్ యోగాను ప్రేమిస్తోంది!' అంటూ ఈ వీడియోను తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో జరిగిన ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఆరుగురు క్రీడాకారులు కూడా ఈ ప్రదర్శనలో ఉండటం విశేషం.

మరోవైపు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన రెండు రోజుల ఉజ్బెకిస్థాన్ పర్యటనలో భాగంగా ఆదివారం తాష్కెంట్‌లో జరిగిన ప్రత్యేక యోగా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉజ్బెకిస్థాన్ యోగా ఫెడరేషన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో 52 మంది యోగా సాధకులు ప్రదర్శించిన ఆసనాలను ప్రధాని ఆసక్తిగా తిలకించారు. కార్యక్రమ ప్రాంగణంలో కలియదిరుగుతూ సాధకులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. "ఈ రోజు మీరు అద్భుతమైన యోగాను ప్రదర్శించారు. ఉజ్బెకిస్థాన్‌ను యోగాతో అనుసంధానిస్తున్న నా మిత్రుడు, దేశాధ్యక్షుడికి నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని అన్నారు. కార్యక్రమం



ముగిసిన అనంతరం సాధకులతో కలిసి ఆయన గ్రూప్ ఫోటో దిగారు. ఈ యోగా సెషన్‌కు సంబంధించిన వీడియోను కూడా ప్రధాని పంచుకున్నారు. అంతకుముందు శనివారం తాష్కెంట్‌కు చేరుకున్న ప్రధాని మోదీకి ఉజ్బెకిస్థాన్ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయేవ్ ఘన స్వాగతం పలికారు. విమానాశ్రయం నుంచి అధ్యక్ష భవనం వరకు ఇరువురు నేతలు కలిసి ప్రయాణించడం వారి మధ్య ఉన్న స్నేహపూర్వక సంబంధాలను తెలియజేసింది. అనంతరం ఇద్దరి మధ్య విందు సమావేశం జరిగింది. ఆదివారం ఇరువురు నేతలు ప్రతినిధి స్థాయి చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, విద్య, ఇంధనం వంటి కీలక రంగాలలో ద్వైపాక్షిక సహకారాన్ని బలోపేతం చేసుకోవడంపై ఈ చర్చలు జరగనున్నాయి. ప్రధానిగా మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించడం ఇది నాలుగోసారి. గతంలో 2015, 2016, 2022లో ఆయన ఇక్కడ పర్యటించారు. తాజా పర్యటన ఇరు దేశాల మధ్య సంబంధాలను మరింత పటిష్ఠం చేస్తుందని భావిస్తున్నారు. ఉజ్బెకిస్థాన్ పర్యటన ముగించుకుని, కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జపరోవ్ ఆహ్వానం మేరకు ప్రధాని మోదీ బిష్కెక్‌లో జరగనున్న 26వ షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు బయలుదేరి వెళతారు. మధ్య ఆసియాలో కీలక దేశమైన ఉజ్బెకిస్థాన్‌తో భారత్ తన వ్యూహాత్మక బంధాన్ని మరో స్థాయికి తీసుకెళ్లింది. ప్రధాని నరేంద్ర మోదీ 2 రోజుల ఉజ్బెకిస్థాన్ పర్యటనలో భాగంగా ఆ దేశ అధ్యక్షుడు షావ్కత్ మిర్జియోయెవ్‌తో ఆదివారం తాష్కెంట్‌లో ఉన్నత స్థాయి ద్వైపాక్షిక చర్చలు జరిపారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య సంబంధాల్ని 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం'గా అప్‌గ్రేడ్ చేస్తున్నట్లు ఇరువురు నేతలు సంయుక్తంగా ప్రకటించారు. ప్రస్తుతం భారత్- ఉజ్బెకిస్థాన్ మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం 1 బిలియన్ డాలర్లుగా ఉండగా, దీనిని 2030 నాటికి ఏకంగా 5 బిలియన్ డాలర్లకు పెంచాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. మైనింగ్, పర్యటకం, సంస్కృతి, విద్య, ఆయుర్వేదం తదితర కీలక రంగాల్లో సహకారాన్ని పెంపొందించుకునేందుకు ఇరు దేశాలు 11 అవగాహనా ఒప్పందాలపై సంతకాలు చేశాయి. రక్షణ రంగంలో కూడా సహకారాన్ని మరింత విస్తరించాలని నిర్ణయించారు. ముఖ్యంగా ఇక్కడ ఉజ్బెకిస్థాన్ నుంచి భారత్‌కు దీర్ఘకాలికంగా (లాంగ్ టర్మ్ సప్లై) యురేనియం సరఫరా చేసేందుకు ఒక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఇరు దేశాలు అంగీకరించాయి. డిజిటల్ చెల్లింపుల రంగంలో కూడా భారత్‌కు కీలక పురోగతి లభించింది. ఇక్కడ భారత్‌కు చెందిన ఇంటర్నేషనల్ పేమెంట్స్ లిమిటెడ్, ఉజ్బెకిస్థాన్‌కు చెందిన నేషనల్ ఇంటర్‌బ్యాంక్ ప్రాసెసింగ్ సెంటర్ జేఎస్‌సీ మధ్య వాణిజ్య ఒప్పందం కుదిరింది. దీని ద్వారా భారతీయ యూపీఐ యాప్స్‌ను ఉపయోగించే వారు ఉజ్బెకిస్థాన్‌లోని నేషనల్ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి వ్యాపార చెల్లింపులు చేసే అవకాశం ఏర్పడుతుంది.

# కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరిగేనా...?

## ఆదిలాబాద్ మున్సిపాలిటీ లో మళ్లీ టెన్షన్

## ఆదిలాబాద్ బల్దియా పై పట్టుకు కాంగ్రెస్, బిజెపిల ఆరాటం

## నేడు మున్సిపల్ కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలు

ఆదిలాబాద్ బ్యూరో,ఆగష్టు 30, (ప్రజా జ్యోతి )

ఆదిలాబాద్ మున్సి పాలి టీలో మళ్లీ టెన్షన్ నెలకొంది. ఆదిలాబాద్ బల్దియా పై ప ట్టు సాధించేందుకు ఒక వై



పు కాంగ్రెస్, మరో వైపు బిజె పి లు పట్టుబడుతున్నాయి. గత ఎన్నికల్లో చైర్మన్ పీఠం దక్కించుకునేందుకు బిజెపి కి స్పష్టమైన మెజారిటీవచ్చి నప్పటికీ బిఆర్ఎస్ పార్టీ నేత, మాజీ మంత్రి జోగు రా మన్న ఆడిన రాజకీయ నాటకంలో బిజెపి దక్కించు కో లేకపోయింది. అతి తక్కువ స్థానాలను కైవసం చేసుకు న్నప్పటికీ బిఆర్ఎస్ నేత మాజీ మంత్రి జోగు రామన్న చివరి క్షణంలో కాంగ్రెస్, ఎం ఐఎం పార్టీలకు తమ సభ్యు లను అప్పగించడం వల్ల స్వ తంత్ర అబ్యర్థుల మద్దతు తో కాంగ్రెస్ పార్టీ చైర్మన్ పీ ఠాన్ని, ఎంఐఎం పార్టీ వైస్ చైర్మెన్ పీఠాన్ని దక్కించుకు న్నాయి. ఈ లొల్లి అంతకే ముగిసినప్పటికి మళ్లీ ము నిసిపాలిటీలో లొల్లి మొద లైంది. చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక అనంతరం కోఆప్షన్ సభ్యుల ఎన్నిక జరగాల్సి ఉండగా వాయిదా వేశారు. కోఆప్షన్ సభ్యుల ఎన్నిక గ త రెండు నెలల క్రితం నిర్వ హించినప్పటికి చివరి క్షణం లో వాయిదా వేశారు. కో ఆప్షన్ సభ్యుల ఎన్నికలకు బిజెపికి స్పష్టమైన మెజారి టీ ఉండడం వల్ల ఆ పార్టీకి కో ఆప్షన్ సభ్యులను నియ మించుకనే అవకాశం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వకూడదని బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు చేతులు కలిపి పట్టుదలతో ఉన్నట్లు తెలుస్తోంది. ఐదు గురు కో ఆప్షన్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంది.

ఈ ఎన్నిక నేడు నిర్వహించను న్నారు. కాంగ్రెస్ పార్టీకి స్పష్ట మైన మెజారిటీ లేకపోవడం వల్ల బిఆర్ఎస్, ఎంఐఎం పార్టీల మద్దతుతో కాంగ్రెస్ పార్టీ కి చెందిన చైర్మన్ మరో సారి ఈ ఎన్నికలను వాయి దా వేసే అవకాశాలు ఉన్న ట్లు తెలుస్తోంది. ఇదివరకే బిజెపి నాయకులు కౌన్సిల ర్ లు జిల్లా కలెక్టర్ కు వివరి స్తూ కో ఆప్షన్ సభ్యుల ఎన్ని కలు నిర్వహించాలని కో రా రు. నేడు మున్సిపల్ కో ఆ ప్షన్ సభ్యుల ఎన్నికలకు అ ధికారులు ఏర్పాట్లు పూర్తి చేశారు. మున్సిపల్ చైర్మన్ స్థనంను మెజారిటీ ఉన్నా చి వరి క్షనంలో చేజారిపోవడం వల్ల కనీసం కో ఆప్షన్ సభ్యు లతోనైనా మునిసిపాలిటీపై తమ పట్టును నిలుపుకోవా లని బిజెపి పట్టుపడుతోంది. ఇదిలా ఉండగా ఆదిలాబా ద్ మునిసిపాలిటీ పై బిజెపి పెత్తనం ఏ మాత్రం ఉండ ని వ్వవద్దని, తమ ఆదీనం లో నే ఉండాలి అని కాంగ్రెస్ పె ద్దలు పట్టు బడుతున్నారు. అందుకు బిఆర్ఎస్, ఎంఐ ఎం నేతలు కూడా కాంగ్రెస్ కు మద్దతుగా నిలుస్తున్నట్లు తెలుస్తోంది. గతంలో ఓ మారు వాయిదా పడ్డ మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికలు మళ్లీ జరుగుతా యా లేకా గతంలో మాదిరి గానే చైర్ పర్సన్ తనకు ఉ న్న అధికారం తో వాయిదా వేస్తారా అనేది ఉత్కంటగా మారింది.

# అర్జెంటీనా షూటౌట్

మొదటిపేజీ తరువాయి..

నిమిషంలో యిబీ జాన్సన్ గోల్ చేయడంతో నెదర్లాండ్స్ ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. అయితే, ద్వితీయార్థంలో పుంజుకున్న అర్జెంటీనా 54వ నిమిషంలో లభించిన పెనాల్టీ కార్నర్‌ను సద్వినియోగం చేసుకుంది. మారియో గ్రానాటో అద్భుతమైన గోల్‌తో స్కోరును సమం చేయడంతో మ్యాచ్ షూటౌట్‌కు దారితీసింది. షూటౌట్‌లో అర్జెంటీనా క్రీడాకారిణులు పూర్తి ఆధిపత్యం ప్రదర్శించారు. ఆ జట్టు తరపున విక్టోరియా గ్రానాటో, బ్రిసా, సోఫియా కైరో గోల్స్ సాధించగా, నెదర్లాండ్స్ జట్టులో మారీన్



మాత్రమే లక్ష్యాన్ని చేర గలిగింది. దీంతో అర్జెంటీనా విజయం ఖాయమైంది. అర్జెంటీనాకు ఇది మూడో ప్రపంచకప్ టైటిల్ కావడం విశేషం. గతంలో 2002, 2010లోనూ ఫైనల్స్‌లో నెదర్లాండ్స్‌పైనే గెలిచి ట్రోఫీని కైవసం చేసుకుంది. ఇదే టోర్నీలో మూడో స్థానం కోసం జరిగిన పోరులో బెల్జియం 1-0తో ఆస్ట్రేలియాపై విజయం సాధించింది.


# కర్మభూమికే మీ విధేయత..

### అమెరికాకు విధేయంగా ఉండాలి

### జన్మభూమిని ఎన్నటికీ మరువొద్దు

### ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్

రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్, అమెరికాలో నివసిస్తున్న ప్రవాస భారతీయులకు కీలక సందేశమిచ్చారు. వారు నివసిస్తున్న, పనిచేస్తున్న దేశానికే (కర్మభూమి) సంపూర్ణ విధేయతతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. న్యూయార్క్‌లోని ప్రఖ్యాత మాడిసన్ స్క్వేర్ గార్డెన్‌లో జరిగిన 'యూనివర్సల్ వన్‌నెస్ సెలబ్రేషన్' కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ప్రవాస భారతీయులను ఉద్దేశించి భగవత్ మాట్లాడుతూ.. "మీరు అమెరికాలో ఉన్నారు. ఇక్కడే జీవిస్తున్నారు, ఇక్కడే సంపాదిస్తున్నారు. కాబట్టి మీరు అమెరికాకు నిజాయతీగా మెలగాలి" అని స్పష్టం చేశారు. అదే సమయంలో భారత్ వారి జన్మభూమి అని గుర్తుచేశారు. కర్మభూమి పట్ల తమ బాధ్యతలను నెరవేర్చిన తర్వాత, జన్మభూమి అయిన భారత్‌కు సేవ చేసేందుకు వారికి అవకాశం ఉందని, అది నిషిద్ధం కాదని వివరించారు. ఈ విధంగా ప్రవాసులు తమ విధేయత, బాధ్యతలను సమన్వయం చేసుకోవాలని సూచించారు. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతీయుల




డీఎన్ఏలోనే ఉందని భగవత్ అన్నారు. అమెరికాను ప్రస్తావించినప్పుడు 'బహుళత్వం' అనే పదం వస్తుందని, అదే భారత్ గురించి మాట్లాడితే 'భిన్నత్వంలో ఏకత్వం' అనే మాట వినిపిస్తుందని పోల్చారు. ఈ ఏకత్వం, భిన్నత్వం రెండూ భారత ప్రజల రక్తంలోనే ఉన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. భిన్నత్వం కారణంగానే ఏకత్వం మరింత శోభాయమానంగా ఉంటుందని, కాబట్టి దానిని మనం ఉత్సవంలా జరుపుకోవాలని అన్నారు. స్వామి వివేకానంద చెప్పిన మాటలను ఉటంకిస్తూ, భిన్నత్వంలో ఏకత్వం అనే సూత్రాన్ని ప్రపంచానికి చాటిచెప్పడమే భారత్ విధి అని తెలిపారు. తన ప్రసంగంలో భగవత్ పలు తాత్విక అంశాలను కూడా ప్రస్తావించారు. భౌతిక సుఖాలు తాత్కాలికమని, అవి శాశ్వతమైన సంతృప్తిని ఇవ్వలేవని అన్నారు. డోనట్స్ తినే ఉదాహరణను చెబుతూ, ఒక దశలో ఎక్కువగా తిన్న తర్వాత వాటిపై ఆసక్తి పోతుందని, కానీ మళ్లీ కొంతకాలానికి తినాలనిపిస్తుందని వివరించారు. భౌతిక ఆనందం మితిమీరినా సంతృప్తినివ్వడంలో విఫలమవుతుందని చెప్పారు. దేహాలు, వస్త్రధారణ, పూజా విధానాలు వేరైనా మానవులంతా ఒకే ఆధ్యాత్మిక సూత్రంతో ముడిపడి ఉన్నారని అన్నారు. డబ్బు సంపాదన, భౌతిక విజయాలే జీవితంలో అంతిమ లక్ష్యాలు కాదని హితవు పలికారు. "మనం ఎంత సంపాదించామన్నది ముఖ్యం కాదు, ఎంత పంచుతున్నామన్నదే ముఖ్యం" అని ఆయన అన్నారు. భారతీయ తత్వశాస్త్రంలో భౌతిక విజయాన్ని తిరస్కరించలేదని, పురుషార్థాలలో అర్థ, కామాలకు ప్రాధాన్యత ఉందని, అయితే వాటితో పాటు ఉన్నత లక్ష్యాలను కూడా సాధించాలని సూచించారు. వ్యక్తి, సమాజం, పర్యావరణం మధ్య సమతుల్యత అవసరమని, అన్నీ కలిసి అభివృద్ధి చెందినప్పుడే నిజమైన పురోగతి సాధ్యమవుతుందని వివరించారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967